



ఆగస్టు'84 4 రూ.
అత్యధికంగా కొని చదవబడుతున్న



దాహం తీర్చే
తీరైన ఆతిథ్యం
మనసైన నిమ్మలోని ఆ సువాసన
దాహం వేస్తే
నేను కోరేది లిమ్కా
లిమ్కాలోని ఐసోటానిక్ లవణాలు దాహం తీరుస్తాయి
లిమ్కా పానం భలే మజా
కారణాలెన్నో
ఉన్నాయి తెలుసా
దాహంతో
యిక-సంతోష
లిమ్కా, సూక్ష్మక్రిములేమీ లేని పానీయం. ఎంతో భద్రం
దాహంతో
యిక-ఆరోగ్యం
లిమ్కా
నిమ్మ కాయ నీరులా మజా నివ్వగల పానీయం
చల్ల-చల్లగా ఇవ్వండి
లిమ్కాలో వుంది విటమిన్ సి



మెరిసిపోయే చర్మం...
మీరెప్పుడూ కలలుగనే
కాంతివంతమైన చర్మం.. అదే
మరి రెక్సోనా మీకిచ్చే వరం.

హపుషా (దేవదారు
జాతి), లవంగ పట్ట, లవంగ,
సరళం అనే నాలుగు
సహజసిద్ధమైన నూనెల
సమ్మేళనం గల రెక్సోనా మీ
చర్మ సంరక్షణకోసం
సహజమైన సాధనం.

రెక్సోనా మీ చర్మాన్ని మృదువుగా మెరిసేలా ఉంచుః

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

LINTAS RX 84 1810 Tl



స్థాపకుడు
వి.వి.రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

ఇదీ వరస..............



ముఖచిత్రం : జయప్రద   కలర్ ఫోటో : శ్యామ్

జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్-20. ఫోన్ 61180

స్థాపకుడు
వి.వీరాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 1984 ఆగష్టు సంచిక 7

ఇంకా మీ కోసం జ్యోతి మార్కు కార్టూన్లూ, జోకులూ..........

ఈనెల నవలానుబంధంలో
ఆరెకపూడి(కోడూరి)కౌసల్యాదేవి **విముక్తి**

శంతంనేని రాధాకృష్ణమూర్తి **స్టౄగుల్**

తె. మాధురి **గుండె గది ఖాళీ**

తొలిమాట..

జూలై నెల 'జ్యోతి' సంచిక అలనాటి అందాల,
ఆనందాల జ్యోతిని గుర్తు తెచ్చింది! ఎప్పటికీ
ఈ వన్నెను తరగనీయ వద్దంటూ అసంఖ్యాకంగా
పాఠకుల నుండి మాకు ఉత్తరాలు వచ్చాయి.
సరికొత్త శీర్షికలతో, ఆకర్షణలతో 'జ్యోతి'
తన వైభవాన్ని ఇలాగే ఇకముందు కూడా
నిలుపుకుంటుందని హామీ యిస్తున్నాము.

*

శ్రీలు పొంగిన మన తెలుగు జీవగడ్డ మీద ఆ తరం
కవిత్వాన్ని వర్షించిన ఘనాఘనం శ్రీ రాయప్రోలు
సుబ్బారావు గారు వెళ్ళిపోయారు.
దేశాన్ని ప్రేమించడం తప్పుగా భావించే
ప్రతి వాడికీ 'విమల తలమిది' అని గుర్తు చేసిన
ఆంధ్ర కవితా కుమారి కొటుకలాటి
'రాయప్రోలు' కి
జ్యోతి శ్రద్ధాంజలి ఘటిస్తోంది!.

[illegible]

అసలైన తెలుపు ఏమిటో...ప్రపంచానికి చూపండి



ఉత్తమం... ఉత్తమం...
తెలుపులో సర్వోత్తమం!

డెట్ మీకు అందిస్తుంది ఎంతో ఎక్కువ. దీని క్రొత్త రేపర్ ఎంతో అందమైనది. ఆకర్షణీయమైనది. తీసి చూడండి, లోపల మరో ఆశ్చర్యం—ఉల్లాసకరమైన మనమోహక పరిమళం. అంతేకాదు, డెట్‌లో నిండి వున్నది ఎంతో ఎక్కువ తెలుపు శక్తి. మరి రండి, డెట్ ప్రపంచంలో అడుగిడండి. స్వయంగా చూడండి, అందరికీ చూపండి. డెట్ తెలుపు...అసలైన తెలుపు!

జ్యోతి సంపాదకులకు అభినందనలతో

"జ్యోతి" తాజా సంచిక (జులై) చాలా బాగుంది. ఇది శ్రీయుతులు బాపు, నండూరి రామమోహనరావుగార్ల పర్యవేక్షణ క్రింద వెలువడిన తొలినాటి సంచికలను జ్ఞప్తికి తెస్తున్నది. చాలా సంతోషం.

మధురాంతకం రాజారాం.

కృతజ్ఞతలు రాజారామ్ గారూ-మీలాంటి పెద్దవారు ఈ మాత్రం ప్రోత్సాహమిస్తే జ్యోతిని వెలిగిస్తాం, మరింత ప్రకాశవంతంగా!

"ఆ ఒక్కటీ అడక్కు" అనే కథపై పాఠకుల అభిప్రాయాలను ఆహ్వానించారు, చదువుతున్నంతసేపు మనసు కుతకుత ఉడికిపోయింది. స్త్రీలను వివస్త్రలనుచేసి నడివీధిలో నిలబెట్టినట్లుగా బాధపడ్డాం.

దయచేసి జ్యోతులు వెదజల్లే మీ పత్రికలో ఇటువంటి కథలను ప్రచురించి, చిమ్మచీకట్లు నావరింపజేయవద్దని వినయంగా ప్రార్థిస్తూ.

శశికళ, నెల్లూరు.

అభిప్రాయాల్ని రచయితకి పంపని అన్నాం శశికళగారూ-పోన్లెండి మొదటి వాక్యం ఆయనకు, రెండో వాక్యం మాకూ

థాంక్యూ ఫర్ యువర్ 'చురకలు' పోతే కథకుడు వ్రాయదల్చుకున్నది "రేప్ సైకాలజీస్" గురించి-ఈ కోణంలో ఇంకోసారి మాకోసం చదవండి.

-ఎడిటర్

"గుర్రాలకి, గాడిదలకు బహుమతులివ్వటంకన్నా......" "రాక్షసుడి" సీరియల్ చదువుతుంటే ఆనందంగా ఉంది. (ఫంక్షన్ అంటే చాలు పట్టు చీరల ప్రదర్శన అంటే దిగులేసింది) పోతే ప్రజలకు కష్టాలులేవు అని మరీ అంతగా వ్రాయకండి. మనం భారతదేశంలో పుట్టేం. అందుకే ఆలోచించం. ఎవరైనా ఆలోచించటం మొదలుపెట్టారా... ఏ మీనాక్షి—మద్రాసులాటి వాళ్ళు "ఏం నాయనా...." అని హాకీ చేస్తారు. అంచేత మనం జరిగిపోని చరిత్ర పాఠాలలోనే వుంటాం. భవిష్యత్తు వద్దు.

"ఏ దేశమేగినా ఎందుకాలిడినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని......"

ఈ భూమి భారతిలో రోడ్లున్నాయి......ఎప్పుడూ రిపేర్లలోనే...
డ్రైనేజీలున్నాయి.... కాస్త శుభ్రంగా వుండేరోడ్డుని పాడుచేస్తుంటాయి...
మంత్రులున్నారు......ఎప్పుడు, ఏ పార్టీనో, వాళ్ళకే తెలియదు...

"అంచేత...దేశమా...నీ ఇష్టం. బాగుపడితేపడు. లేకపోతే వూరుకో"

మేం మటుకు "కలసి పాడుతాం...తెలుగుపాట"

సి. హెచ్. సుజాత,
గుంటూరు

ఉత్తరాలు

ప్రియమైన జ్యోతికి,


జులై నెల సంచిక చదివాక ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది-

"తెలుగులో ఆబ్‌స్ట్రాక్ట్‌నెస్ ఉన్న రచనలు చాలా తక్కువ. రచయిత నాగరాజు లబ్ధ ప్రతిష్టుడు కాదుగాని, అతనిలో ఓ మంచి రచయితను చూసింది జ్యోతి."

ట్రాఫిక్ కథకు ముందున్న ఈ వాక్యాలుచూసి, పాఠకులచేత కథ చదివించడానికి ఇదో టెక్నిక్ అనుకున్న నాకు, కథపూర్తిగా చదివాక, జ్యోతి చెప్పినట్లు నాగరాజు గారిలో మంచి రచయిత కాదు నాకు కనిపించింది ఓ గొప్ప రచయిత! నిజం! ఓ గొప్ప రచయితను అవకాశమిచ్చి జ్యోతి తన ప్రత్యేకత నిలబెట్టుకుంది. పాఠకుల్లో కావలసింది, రచయిత నాగరాజుగారు తన కథలో ఉపయోగించిన పదం 'అవగాహన'. మనస్తత్వాలపై మంచి అవగాహనకల ఓ వ్యక్తిత్వాన్ని ఈ రచనలో చూస్తాం. అంతకంటె రచయితకూ, పాఠకుడికీ కావలసిందేముంది?

నాగరాజుగారికి అభినందనలు

ప్రసాదృపసి కందుకూరు



సస్పెన్స్ అంటే

సస్పెన్స్ థ్రిల్లర్స్ వ్రాసే రచయితని విమర్శకుడు నిలదీసి అడిగాడు- 'సస్పెన్స్ అంటే ఏమిటో-వివరించండి" అని.

రచయిత గొంతు సవరించుకుని 'అయ్యా...' అని చెప్పటం మొదలు పెట్టాడు.

26 వ పేజీ చూడండి

‘రాకేష్ శర్మకి బ్రహ్మరథం...’ పై చర్చ

“ఆరోజు భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు” అని అనేక పత్రికలు వేనోళ్ళ చాటుతున్నాయి. “నిజమే కాబోలు ఆరోజు మంచి రోజే కాబోలు”. అన్న ఆలోచనా పరిధిలోంచి బయటకురాలేని ఈ ప్రజలు మూర్ఖులా!

అంతరిక్ష యాత్ర పూర్తిచేసుకొని వచ్చిన రాకేష్ శర్మకు, వారి కుటుంబ సభ్యులను మద్రాసులో స్వాగత ద్వారాలతోనూ, హైదరాబాదులో రాజలాంఛనాలతోనూ, బొంబాయిలో సినిమా సెట్టింగులతోనూ అలంకరించి, రాష్ట్ర ప్రధాన ప్రజాసేవకుడైన ముఖ్యమంత్రి, ఉన్నతాధికారియైన గవర్నరు వారితో విందులకూ, వినోదాలకూ ప్రజా ఖర్చుతో హాజరైనప్పుడు ఏమిటి పని అని నిలదీసి అడగలేని ఈ ప్రజలు మూర్ఖులా?

కాదు! ఈ ప్రజలు మూర్ఖులుకాదు. కానీ వీరు అమాయకులు. వారిని అమాయకత్వాన్నుంచీ బయటకు లాగగల సత్తా మేధావి (?) వర్గానికే ఉంది. ఆ వర్గమే పైసాకీ, పేరుకీ అమ్ముడు బోతున్నప్పుడు ఈ సమస్యకి పరిష్కారం! అవును ఏదీ పరిష్కారం? మీరే! మీరే! మీరే! ఆలోచించండి.

అజయ్, సున్నా గ్రామం.

రాకేష్ శర్మ సాధించిన విజయం ఆ ప్రాజెక్టు మొత్తం సిబ్బంది నందరినీ సన్మానించలేము గనుక, వారందరి ప్రతినిధిగా రాకేష్‌ను సత్కరిస్తున్నాము.

మన దేశంలో అంతరిక్ష శాస్త్రరంగంలో కృషిచేసే వారందరికీ రాకేష్ శర్మకు చేసే సన్మానాలు ప్రోత్సాహాన్నిస్తాయి.

మన ప్రజలలో “జనరల్ అవేర్‌నెస్” తక్కువ. అంతరిక్ష పరిశోధనా రంగమును గూర్చి ప్రజలలో ఆ స్పృహ కల్గించడానికి ఈ సన్మానాలు ఎంతగానో తోడ్పడతాయి. ఎంతటి వాడినైనా పొగిడేవారికన్నా, తెగిడేవారే ఎక్కువ. కానీ అభ్యుదయ రచయిత వీరేస్ ఆ రెండవ తెగలోకి రావడమే విషాదకరం!

రాచపూడి మల్లికార్జునరావు, కోట, నంద్యాల.



యర్రంశెట్టి సాయికి బహిరంగ లేఖ....

సాయిగారూ-నేను చాలాకాలంగా, దాదాపు పాతికేళ్ళుగా మీ పాఠకుణ్ణి. మీ మొదటి కథ (బహుశా) "అర్ధరాత్రీ-ఆత్మహత్య" దగ్గర్నుంచీ చాలా యిష్టంగా చదువుతున్నవాణ్ణి. మీ కథల్లోని "నేల విడిచి సాము చేయని" కథనం, శైలీ, ఇంకా-జీవితంలో జరిగే సంఘటన కొసల్నొంచి నేనూ ఉన్నానంటూ పలకరించే హాస్యం...ఇవీ మీరు ఇంత కాలంగా తెలుగు సాహిత్యంలో ఇంకా నిలబడి ఉండటానికి కారణం అని గట్టిగా నమ్ముతున్నాను.

తెలుగు ప్రజల్లో వచ్చిన మార్పుల కనుగుణంగా సెవెంటీస్‌లో పరమ భయంకరమైన "ఏడుపు సెంటిమెంటు" మార్కు కథల్ని ఆనాటి (పాపులర్) రచయితల, కొందరచో రచయిత్రులతో పోటీపడినట్టుగా మీరు కూడా రాసి నాలాంటి అభిమానులకు కోపం కలిగించారు (క్షమించండి!).

గత ఐదారు సంవత్సరాలుగా మీలో కొంత మార్పు (అనొచ్చా) కనిపిస్తోంది. హ్యూమర్ ఎప్పుడూ మీ ప్లస్ పాయింటే అయినా, ఈ మధ్య మరీ హాస్య కథలే రాస్తున్నారు. ముళ్ళపూడి తరువాత ఆదివిష్ణు, తరువాత మీరు.


తెలుగు సాహిత్యంలో రచయితలందరూ వెలివేసిన ఈ హాస్యాన్ని బతికిస్తున్న మీరు అశేష ఆంధ్ర పాఠకులకు అభిమానులవటం నాకు సంతోషం!

కానీ...మీరు రాసిన "రైల్వేజంక్షన్" నవల గురించి పత్రికాధిపతులు పెట్టిన "రచయితని కనుక్కోండి" పోటీకి వచ్చిన జవాబులు చూసాక ఆశ్చర్యం వేసింది. పాఠకుల్లో ఎక్కువమంది "రైల్వేజంక్షన్" రాసింది ఘండికోట అనీ, మరికొందరు యండమూరి అనీ, ఇంకొద్దిమంది మల్లాది అనీ ఇలా రకరకాలుగా ఊహించారు. మీ నవలలో ఈ రచయితలందరూ ఉన్నారనేకదా అర్థం! ఇవ్వాల్టి పాపులర్ రచయితలందరూ మీలో ఉన్నప్పుడు వాళ్ళలా మీరూ "పాపులర్" రచయితగా ఎందుకు అవటంలేదు?

"మంచి రచయిత కూడా పాపులర్ రచయిత అవచ్చు" అనే నా ఆశని నమ్ము చేయరని ఆశిస్తూ-

మీ అభిమాని

పి. లక్ష్మయ్య, హైద్రాబాద్-20.



సూపర్ రిన్
చిమ్ముతూన్న మరింత తెల్లదనం
దీనికి సరిపడే డిటర్జంట్ బిళ్ళ మరొకటి లేదు.

సూపర్ రిన్ తెల్లదనం
మిరుమిట్లు గొలుపుతుంది:

దగ్గరగా వచ్చి చూడండిక.
ఆకర్షణీయమైన కొత్త ర్యాపర్,
మరి దాంతోబాటే తాజాదనం
చిందే సరికొత్త సువాసన!



LINTAS RIN 74 1810 TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

అభినందనలు

జ్యోతి లో ధారావాహికంగా
ప్రచురింపబడిన

డబ్బు డబ్బు

హిందీ చిత్ర నిర్మాణం ప్రారంభమయిన
సందర్భంలో
నిర్మాతలకు అభినందనలు!

లబ్ధ ప్రతిష్టులైన రచయిత(త్రు)లు,
కొత్త రచయితలు,
కార్టూనిస్టులు,
ఆర్టిస్టులు,
గేయ రచయితలు....
అందరూ కలిసి వెలిగిస్తున్న

జ్యోతి దీపావళి సంచిక

సర్వాంగ సుందరంగా
తయారవుతోంది!



నోటి దుర్వాసన పోగొట్టుకోండి...
దంత క్షయాన్ని ఎదుర్కోండి.
Colgate
DENTAL CREAM
Colgate
STOPS B
కోల్గేట్ తాలూకు నమ్మకమైన
ఫార్ములా మీ నోటి శ్వాస
శుభ్రంగా, తాజాగా వుండేలా
చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా,
దృఢంగా వుండేలా చేస్తుంది.
ఎలాగో చూడండి:
మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి.
కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది.
ఫలితం: ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుంచి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు.
గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి. నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.
దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!

పిల్లదాని వంటి తెల్లదనం పరంపరాగతమా కేవలం—చెప్పవే ఓ మనసా!

మీా కళ్ల రంగు,ముఖ ఆకారం, మీా ఎత్తు, తెల్లని శరీర ఛాయ—ఇవన్నీ సాధారణంగా వంశపారంపర్యంగా వస్తాయి. మీాకు తెల్లని వంటి ఛాయ వచ్చినా, అది అలాగే నిలిచి వుండకపోవచ్చు. దానికి కారణం, ఏళ్ల గడుస్తూన్న కొద్దీ మీారు నల్లబడుతూ ఉండటమే.



మీ చర్మం రంగును నిర్ణయించేది ఏమిటి?

మీ చర్మం లోపల మెలానిన్ అనే నల్లని రంగు పదార్థం వుంది. ఇది చర్మంలో ఎంత ఎక్కువగా వ్యాపిస్తే మనుషులు అంత నల్లగా కనబడతారు. మీ చర్మం రంగు మీద ప్రభావం చూపే బయటి కారణాలు కూడా ఉన్నాయి. ఎండలో మీరు బయటకి వెళ్లినప్పుడు సూర్యరశ్మిలోని అల్ట్రా వయొలెట్ కిరణాలు మిమ్మల్ని మరింత నల్లబరుస్తాయి.

వంటి ఛాయను పెంచడానికి సరియైన పద్ధతి ఏదైనా ఉందా?

ఉంది. మొట్టమొదటిసారిగా సాధించిన ఓ వైజ్ఞానిక విజయం ఫెయిర్ అండ్ లవ్లీ....నల్ల చర్మాన్ని తెల్లపరిచే క్రీమ్. ఇది మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టి తిరిగి ఎర్రగా రంగు తేలేలా చేస్తుంది.

ఫెయిర్ అండ్ లవ్లీ ఎలా పనిచేస్తుంది?

లోపలా, బయటా 2 విధాలుగా.

చర్మం లోపల: ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా పనిచేసి, నల్లబడుతున్న చర్మం తిరిగి రంగు తేలేలాగ చేస్తుంది.


చర్మం బయట: ఫెయిర్ అండ్ లవ్లీలో గల 'సూర్యరశ్మిని వడబోసే' ప్రత్యేక పదార్థాలు, అల్ట్రా వయొలెట్ కిరణాలు మీ చర్మాన్ని నల్లబరచకుండా అడ్డగిస్తాయి. అయినప్పటికీ, సూర్యరశ్మిలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు.

రంగు తేలడానికి కేవలం 6 వారాలు!

ఫెయిర్ అండ్ లవ్లీని ఆరు వారాలపాటు క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు రాసుకోండి. మొదట చర్మంమీద కాస్త జిమజిమలాడవచ్చు. ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేస్తున్నదనడానికి అది నిదర్శనం. ఆరు వారాల్లో ఖచ్చితమైన తేడా మీకు కన్పిస్తుంది, ఇతర్లకి కన్పిస్తుంది. క్రమం తప్పకుండా వాడుతూ ఉండండి, ఫెయిర్ అండ్ లవ్లీ శరీర ఛాయతో అలాగే వుంటారు.

ఫెయిర్ అండ్ లవ్లీ గురించి మీరు మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి:

FAIR & LOVELY ADVISER
P. O. BOX 758, BOMBAY 400 021.



ఫెయిర్ అండ్ లవ్లీ

నల్ల చర్మాన్ని ఎర్రపరిచే క్రీమ్

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిసుంది.

హిందూస్థాన్ లీవర్ వారి
విశిష్ట ఉత్పత్తి

రాక్షసుడు



యండమూరి వీరేంద్రనాథ్

జరిగిన కథ

ఆంధ్రదేశాన్ని, కాస్త కాస్త భారతదేశ రాజకీయాల్ని కంట్రోలు చేస్తున్న వారు ముగ్గురు - కృష్ణమూర్తి, లోహియా, వంక చెక్కా రామూర్తి. ఒకరంటే ఒకరికి పడదు.

అతడు : అతడు కృష్ణమూర్తి కొడుకు.

ఆంధ్రప్రదేశ్‌లో నీటి కాలుష్య నివారణ నిమిత్తం డాక్టర్ ఫాస్టస్‌ని విదేశాల్నుంచి రప్పించాడు ముఖ్యమంత్రి. ఆతడిచ్చే రిపోర్టుమీద కొన్ని కోట్ల "డి-ఆలమ్" అనే మందు అమ్మకం ఆధారపడి వుంటుంది. "డి-ఆలమ్" తయారుచేసేది లోహియా ఒక్కడే.

లోహియా, కృష్ణమూర్తి కూతురి నగ్నపు ఫోటోలు తీసి, అతడిద్వారా పని సాధించాలనుకున్నాడు,

డాక్టర్ ఫాస్టస్ హత్యచేయబడ్డాడు. -ఇక చదవండి-

ఇది జరిగిన అయిదు నిముషాలకి అతడి కారు కీచుమని శబ్దం చేసుకుంటూ పోలీసు స్టేషన్ ముందు ఆగింది. అతడు వడివడిగా లోపలికి వెళ్ళాడు. అతడి మొహం ఆవేశంతో – అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడిలా వుంది.

లోపల ఇన్‌స్పెక్టరు కూర్చొని ఏదో వ్రాసుకుంటున్నాడు. అతడి పేరు విజయ్. అతడికి పాతికేళ్ళ వయస్సు ఉంటుంది. గిరజాల జుట్టు. అందంగా పొడుగ్గా వున్నాడు. మొహంలో అమాయకత్వం ఇంకా పూర్తిగా పోలేదు. కానీ దాన్ని చూసి ఎవరూ భ్రమపడకూడదు. వచ్చిన ఆరునెలల్లోనే ఆవూరిని గడగడ లాడిస్తున్నాడు.

పక్కనే పోలీసు శివరామయ్య నమ్రతగా నిలబడి వున్నాడు. ఆ నమ్రత వెనుక చిరుమందహాసం వుంది. దాని వెనుక ఐ. జీ. ఆఫ్ పోలీస్ నుంచి క్లాస్‌వన్ వ్యభిచారి వరకూ ఎవర్ని ఎలా ఆడించాలో తెలిసిన లౌక్యం వుంది. ఎవరికేం కావాలో అది ఇవ్వగలడు. తనకేం కావాలో తీసుకోగలడు. అతడి మీద స్టేషనాది లేసి చాలామంది ఎస్సైలు నైట్‌డ్యూటీల్లో ఇంటికెళ్ళి పడుకుంటూ ఉంటారు ఒక సారి అలాగే వెళ్ళిపోతే ఒకావిడనీ భర్తనీ సెకెండ్ షో నుంచి వెళ్తూంటే పట్టుకొచ్చి భర్తను లాకప్పులో పెట్టి ఆవిడని రేప్ చేసాడు. ఆ తరువాత అది పత్రికలకెక్కి సుప్రీం కోర్టువరకూ వెళ్ళి, ఇంటి కెళ్ళిపోయిన యస్సైని దోషిగా నిర్ణయించి అతడిని ఉద్యోగంలోంచి తీసేసారు. ఇతడిని బెనిఫిట్ ఆఫ్ డవుట్ క్రింద వది లేసారు. అంతటి గత చరిత్ర వైభవం ఉన్నవాడు శివరామయ్య.

అడుగుల చప్పుడికి తలెత్తి చూసాడు ఇన్‌స్పెక్టరు అప్పటికే అతడు దగ్గిరగా వచ్చి టేబిల్‌మీద విసురుగా కాగితాల్ని పడేస్తూ "ఇతడిని అరెస్టు చేయాలి" అన్నాడు.

ఇన్‌స్పెక్టరు మొహంలో విస్మయం కనపడింది. అతడు అలా పోలీస్ స్టేషన్‌కి రావటమే ఒక వింత.

"కూర్చోండి" అన్నాడు.

"నేను కూర్చోటానికిరాలేదు ఇన్‌స్పెక్టర్!" ఇక్కడికి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఒక హత్య జరిగింది. ఒక విదేశీ ప్రొఫెసరు దారుణంగా చంపబడ్డాడు. హంతకుడు తనే ఈహత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. ఇదిగో ఆ కాగితం. వెంటనే అతడిని అరెస్టుచేసి–"

"ముందు కూర్చోండి మిస్టర్–" తాపీగా కాగితం చేతిలోకి తీసుకుంటూ అన్నాడు విజయ్ "హత్య జరిగిన సంగతి ఇంతకు ముందే తెలిసింది. అది మా జ్యూరిస్ డిక్షన్‌కాదు. ఆ ఇన్‌స్పెక్టరు ఈ పాటికే అక్కడికి వెళ్ళి ఉంటాడు."

"కానీ హంతకుడు వున్నది మీ జ్యూరిస్ డిక్షన్"

ఈ లోపులో ఇన్‌స్పెక్టర్ ఆ కాగితాన్ని చదవటం పూర్తి చేసాడు. తాపీగా

తలెత్తి "ఏం చెయ్యమంటారు?" అని అడిగాడు. ఆ ప్రశ్నకి కోపాన్ని అణచుకుంటూ, "అది కూడా నేనే చెప్పాలా" అన్నాడు వ్యంగ్యంగా

"ఎక్కడో ఏదో హత్య జరిగింది. ఈ హత్య చేసింది నేనే అని వ్రాసివున్న ఒక కాగితం తీసుకొచ్చి ఇస్తే దాని ఆధారంగా నేను ఆ పేరున్న వాడిని అరెస్టు చేయాలి అంతేనా-ఇంపాజిబుల్" కుర్చీ వెనక్కి వాలుతూ అన్నాడు ఇన్‌స్పెక్టర్. "క్షమించండి, నేనీ సాక్ష్యాన్ని స్వీకరించలేను"

"వ్వాట్" అరిచాడు అతడు! అతడి గొంతు కీచుగా ధ్వనించింది. "ఒకరిని హత్యచేసి, ఆ చేసిన వాడు దానిని స్టాంపు పేపరుమీద తనే దాన్ని చేసినట్టు వ్రాసి సంతకం పెడితే, పైగా అది చాలదన్నట్టు వేలి ముద్ర కూడావేస్తే- ఇంకా అంతకన్నా సాక్ష్యాధారాలు కావాలా"

"కావాలి" క్లుప్తంగా అన్నాడు విజయ్.

"విజయ్! దీన్నంతా ఎందుకు నువ్విలా తీసి పడేస్తున్నావో నాకుతెలుసు"

"ఎందుకు"

"పంక చెక్కా రామ్మూర్తి నీ తండ్రి కాబట్టి"

విజయ్ చటుక్కున లేచి నిలబడి "మిస్టర్!" అన్నాడు

"అవును విజయ్! నిన్ను బదిలీ చేయించటానికి లోహియా అంజడి లేవనెత్తినప్పుడు నీ తండ్రి ఎందుకు డబ్బు వెదజల్లి ఆపుచేసాడో నాకు ఇప్పుడు తెలిసింది. ఆ రౌడీలు స్ట్రయిక్ పేరున చేసిన అల్లరులని అణచటానికి నా తండ్రి ద్వారా ఎందుకు నన్ను నియమించాడో ఆక్షణం నేను వూహించలేక పోయాను! నువ్వింకా నిజాయితీ పరుడవనే భ్రమలోనే వుండిపోయాను!! నువ్వూ నీ తండ్రి తోడు దొంగల్లా..."

విజయ్ మొహం జేవురించింది. "-ఈమాటలేగానీ ఇంకెవరైనా అని వుంటే కటకటాల వెనక్కి-తోసి వుండేవాణ్ని" అన్నాడు.

"అవును! స్వయంగా చేతుల్తో చంపి, పైగా ఆ విషయాన్ని స్వదస్తూరితో వ్రాసి ఇచ్చిన వాడిని ఏమీ చేయలేవుగానీ నన్ను కటకటాల వెనక్కి తోస్తావు" హేళనగా అన్నాడు అతడు "నీతండ్రి నీకు చేసిన సహాయానికి కృతజ్ఞతగా నువ్వు ఈ పని చేసి ఉండవచ్చు! నీ తండ్రికి వ్యతిరేకంగా లోహియా అంతటివాడే నిన్ను బదిలీ చేయించలేకపోయాడు. కానీ నేను లోహియా కన్నా పెద్ద పాములాంటివాడిని. నిన్ను బదిలీకాదు. సస్పెండ్ చేయిస్తాను. సరిగ్గా రెండు రోజుల్లో.... చూస్తూ వుండు" అన్నాడు.

విజయ్ మొహంలో మార్పు కనపడింది. అతడి దగ్గిరగా వచ్చి రాజీ చేసుకుంటున్నట్టు "నువ్వు నన్ను సరిగ్గా అర్థం చేసుకోవటంలేదు. అతడు నా తండ్రిగాని ఎవరుగానీ-ఇక్కడ సమస్య అదికాదు. ఏమాత్రం తెలివైన లాయరైనా ఈ కేసుని క్షణాలమీద లేవగొట్టేస్తాడు" అన్నాడు.

"నువ్వే నన్ను సరిగా అర్థం చేసు కోవటంలేదు. ఇంత తెలిగ్గా లేవగొట్టబడే ఈ న్యాయస్థానం మీదే నాకు నమ్మకం లేదు. అందుకని నేనే ఈచట్టాన్ని నా చేతుల్లోకి తీసుకోవాలను కుంటున్నాను" అని తాపీగా నవ్వుతూ మాట్లాడుతూ ఫోన్ దగ్గరకి లాక్కొని డయల్ చేసాడు. అవతలి వైపు నుంచి కంఠధ్వని వినిపించగానే "హలో సింహం" అన్నాడు,

"నేనే" అటు నుంచి వినిపించింది.

"నేనే మాట్లాడుతున్నా. రేపు ఉదయం వంకచెక్క రామూర్తిని చంపెయ్యి! నీతో బాటు రాబోయే వాళ్ళను కూడా తీసుకెళ్ళు ఈరాత్రికి జరిగిపోవాలి" అంటూ ఫోన్ పెట్టేసాడు. అంతకన్నా పెద్ద సూచన అతడెప్పుడూ తన అనుచరులకు ఇవ్వడు

అప్పటి వరకూ అదేదో మామూలు విషయంలా యథాలాపంగా వింటున్న ఇన్స్పెక్టరు "మైగాడ్" అంటూ చప్పున వంగి ఫోన్ లాక్కునే లోపలే ఇదంతా జరిగిపోయింది.

"ఎంత ధైర్యం నీకు! మా ఫోన్ నుంచి మా ముందే మర్డర్ చేయమని చెప్తావా!"

"అరెస్టు చెయ్యి ఇన్స్పెక్టర్! కానీ ఏమాత్రం తెలివైన లాయరైనా ఈ కేసుని క్షణాలమీద లేవగొట్టేస్తాడు! నేను ఫోను చేసినట్టు నీ న్యాయస్థానానికి కావల్సిన సాక్ష్యాధారాలు ఏవీలేవుగా"

విజయ్ కానిస్టేబుల్ వంక తిరిగి, "వెంటనే వెళ్ళి ఆ సింహాన్ని వాడి అసిస్టెంట్ నీ పట్టుకురా అర్జంట్" అని అరచాడు. అప్పటి వరకూ స్తబ్దంగావున్న ఆ పోలీస్ స్టేషన్ క్షణాల్లో చైతన్యవంతమైంది. మరో నిముషంలో వ్యాను బయల్దేరిన శబ్దం వినిపించింది అప్పటికిగానీ విజయ్ కుదుటపడలేదు! తరువాత తన కుర్చీలో కూర్చుంటూ "క్షమించు ఈ రాత్రికి నీ సహచరులిద్దరూ నాకు అతిథులుగా వుంటారు" అన్నాడు

"ఇలా హత్య చేయమని నేను చెప్పిన వాళ్ళందరినీ నువ్వు తీసుకొచ్చి లాకప్లో తోసేస్తూ వుంటావా ఏమిటి?"

"అంటే..." అర్థం కానట్టు అడిగాడు

"ఒకవేళ నేనిదే ఫోన్ నుంచి వంకచెక్క రామూర్తికి ఫోన్ చేసి నీ శత్రువైన లోహియాని రాత్రికి హత్యచెయ్యి, అంటే నీ తండ్రిని కూడా ఇలాగే అరెస్ట్ చేసి తీసుకొచ్చి రాత్రికి వుంచుకుంటారా అని! అహ- ఊరికే అడుగుతున్నామ సుమా!"

విజయ్ మాట్లాడలేదు!

అతడు లేచాడు!

"నీ చట్టాన్ని- నీ న్యాయాన్ని చూసి నీకు సిగ్గువేయటంలేదూ? నీకు తెలుసు

నీ తండ్రే ఈ హత్య చేసాడని! అయినా అతడిని అరెస్ట్ చేయవు! కానీ నా నుంచి ఎవరో ఫోన్ కాల్ అందుకున్న నేరానికి వాళ్ళని అరెస్ట్ చేస్తావు..."

"శాంతి భద్రతల దృష్ట్యా నేను ఇలా చేయ..."

"శాంతి-భద్రత! ఏది శాంతి! లక్షలమంది ప్రజల ఆరోగ్యంకోసం ఒక డాక్టరు మన దేశానికి వస్తే తనకి జరిగే చిన్న నష్టం జరక్కుండా ఉండటంకోసం ఒకరు హత్య చేస్తే-అది హోటల్ రూమ్‌లో శాంతంగా జరిగింది కాబట్టి అది శాంతి! నిన్ను బదిలీ చేయించటంకోసం ప్రతిపక్షం రౌడీల్ని ఏర్పరుస్తే వాళ్ళని అణిచివేయటం-అది భద్రత. గో టూ హెల్ విత్ యువర్ శాంతి అండ్ భద్రత" అంటూ అక్కనుంచి లేచాడు.

అతడు బయటకు వస్తూంటే వాన్‌నుంచి సింహమూ రాథోడ్ దిగుతూ కనిపించారు. అరక్షణంపాటు వాళ్ళ కళ్ళు మాట్లాడుకున్నాయి.

అతడు కారు దగ్గరికి వెళ్ళాడు.

మరుక్షణం కారు కదిలిపోయింది.

ఇంటికి వెళ్ళగానే అతడు ఫోన్ చేశాడు.

"ఎవరదీ?" అట్నుంచి వినిపించింది.

"నువ్వెవరు?"

"రామ్మూర్తి!"

"నువ్వు స్టాంపు పేపర్‌మీద వ్రాసిచ్చిన కొటేషన్‌కి కృతజ్ఞతలు. నిజంగా చదరంగంలో చచ్చేది పావులే. మన మధ్య ఆటలో ఇప్పుడు దెబ్బ తినబోయే పావు నీ కొడుకు. రెండు రోజుల్లో అతడి ఉద్యోగం పోతుంది. నీ చేతనైతే రక్షించుకో" అని ఫోన్ పెట్టేశాడు.

o o o o o

ఆ రాత్రి ఎనిమిదింటికి వాణి క్యారియర్ పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళింది.

"ఏమిటిది?" అని అడిగాడు విజయ్.

"మా వాళ్ళు లోపలున్నారు. భోజనం తీసుకొచ్చాను" అంది ఇంగ్లీషులో.

"వాళ్ళ సంగతి మేం చూసుకుంటాం. వెనక్కి తీసుకెళ్ళండి" అన్నాడు ఇన్‌స్పెక్టరు. ఆమె కొంచెంసేపు వాదించింది. లాభంలేకపోయింది.

ఆమె వెనుదిరిగింది.

ఇది జరిగిన అయిదు నిముషాలకి అతడి దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది. "ఏమిటి మా వాళ్ళకి క్యారియర్ తెస్తే కూడా ఒప్పుకోలేదట" అని అడిగాడు అమాయకంగా.

"మా లాకప్పులో ఉన్న వాళ్ళకి తిండి కావాలని మాకు తెలుసు. మీరు గుర్తు చెయ్యక్కరలేదు" అన్నాడు కటువుగా ఇట్నుంచి.

"లాకప్పులో పెట్టిన ఇరవైనాలుగ్గంటల్లోగా మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరచాలన్న సంగతి కూడా తెలుసుకుంటాను మీకు-మరి ఏఛార్జిమీద హాజరుపరుస్తారు?"

"అది మీకనవసరం."

అట్నుంచి అర్థింపు-అది నటనో నిజమో తెలీదు కానీ-వినపడింది. "పాపం మా వాణికి సింహం అంటే అమితమైన ఇష్టంలా వుంది. చేతులతో తినిపించదులెండి. క్యారియర్ అందజేయండి ఆమె తరఫున!"

"ఇలాటివి నేను చాలా చూసాను! అన్నం మెతుకులమీద సందేశం వ్రాసి అందించగల సమర్థుడివి నువ్వు .నిన్ను నమ్మను."

"రేప్పొద్దున్న ఎలాగూ మా వాళ్ళని వదిలేస్తారు మీరు. ఈ ఒక్క రాత్రికి క్యారియర్ తెస్తే ఏంపోయిందట?"

"నీ పట్టుదల చూస్తూంటే అనుమానం మరింత బలపడుతూంది. సారీ" అంటూ ఫోన్ పెట్టేయ్యబోయాడు.

"ఒక్కమాట!"

"ఏమిటి!"

"మనిద్దరం ఎప్పటినుంచీ ఏకవచనంలో సంబోధించుకునేటంత స్నేహితుల మయ్యాము?" వెటకారం ధ్వనించింది అతడి కంఠంలో.

జవాబు చెప్పకుండా విజయ్ ఫోన్ పెట్టేశాడు.

ఆ తరువాత పదినిముషాలకి ఆ వీధిచివర చిన్న గొడవ జరిగింది. ఆ ప్రాంతంలో హిందూ ముస్లిమ్ గొడవలెక్కువ కాబట్టి విజయ్ స్వయంగా వెళ్ళాడు. దానికోసమే చూస్తున్న వాణి, అతడలా బయటకు వెళ్ళగానే క్యారియర్‌తో తిరిగి ప్రవేశించింది. ఈసారి కానిస్టేబుల్ ఉన్నాడు. ఆమె ఒక్క చిరునవ్వు అలాటి వాళ్ళని వేయిమందిని గెలువగలదు. కానీ శివరామయ్య కాస్త తెలివిగా ప్రవర్తించాడు. "పరోటామధ్య కత్తిపెట్టి పంపిన వాళ్ళని నా సర్వీసులోనే చాలామందిని ఎరుగుదును" అంటూ అన్నం అంతా కెలికి చూశాడు. ఏమీ దొరకలేదు.

"ఏముంటుంది. తెలకపిండి కూరా, శనగపిండి, చారూ" అంది. ఆ క్షణం ఆమెని చూసినవారు ఇంగ్లీషులో కూడా ఆమె అంత నేటివ్‌గానూ మాట్లాడగలదని అనుకోరు. అచ్చు సింహానికి వుంపుడు గత్తెలాగా నే వుంది.

శివరామయ్యలాటివాడిని పావుగంటసేపు మానేజి చెయ్యటం వాణికి వెన్నతో పెట్టిన విద్య.

లాకప్‌లో వాళ్ళిద్దరు భోజనం చేశాక క్యారియర్ తీసుకుని వాణి వెళ్ళి పోయింది.

ఈ లోపులో గొడవ సర్దుకుని విజయ్ తిరిగివచ్చాడు. చాలా అలసటగా వుంది డ్యూటీ పూర్తి చేసుకుని వెళ్ళిపోబోతుండగా రిలీవర్ ఆరోజు రావటంలేదని తెలిసింది. ఉసూరుమంటూ కూర్చున్నాడు.

డ్యూటీ పూర్తి అవగానే శివరామయ్య శల్యూట్ చేసి వెళ్ళిపోయాడు. విజయ్ కుర్చీలో వెనక్కి వాలి కళ్ళుమూసుకున్నాడు. పోలీస్ స్టేషన్ అంతా నిశ్శబ్దంగా వుంది. రాత్రి పదయింది. కుర్చీలోనే విజయ్‌కి నిద్రపట్టింది.

రాత్రి ఒంటిగంట అవుతుండగా నిశ్శబ్దాన్ని చీల్చుస్తూ భయంకరమైన పేలుడు శబ్దం వినిపించింది. పోలీస్ స్టేషన్ గోడలు కదిలిపోయాయి. విజయ్ అదిరిపడి లేచేలోపులోనే బయటరోడ్డుమీద కారు బయలుదేరిన శబ్దం వినిపించింది. లాకప్ గోడకు రాజమార్గంలా చేసిన రంధ్రంలోంచి ఇద్దరూ బయటకు వెళ్ళిపోయారు.

— ఆ తరువాత సంఘటలన్నీ రెండ్రోజుల్లో జరిగిపోయాయి, ఏ ఛార్జితో వాళ్ళని లాకప్‌లో పెట్టారో విజయ్ చెప్పలేకపోయాడు. శివరామయ్య తనకేమీ తెలీదన్నాడు. ప్రొద్దున్నుంచీ విజయే డ్యూటీలో ఉన్నాడు. లోపల ఖైదీలు తుపాకీ మందు సంపాదించగలగటం దారుణమైన నేరం. పత్రికలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌ని అసమర్థతని తిడుతూ వ్రాసినయి. అమాయకుల్ని లాకప్‌లో పెట్టినందుకు మరికొన్ని పత్రికలు సంజాయిషీ అడిగినయ్.

సరిగ్గా రెండోరోజు సాయంత్రం నాలుగింటికి విజయ్‌ని సస్పెండ్‌చేస్తూ ఆర్డర్లు వచ్చినయ్.

(అతడేమీ మాట్లాడలేదు. ఆర్డరు సంతకంచేసి తీసుకుని బయటకునడిచాడు. భోజనం క్యారియర్‌లో తెలకపిండికూర-శనగపిండి మిశ్రమమే తుపాకీ మందు అని అతడికి తెలీదు. అసలు క్యారియర్ సంగతే అతడికి తెలియదు. అతడికి తెలీని విషయం ఇంకొకటి ఉంది. ఆ రోజు తనని రిలీవ్ చేయటానికి రాని ఇన్‌స్పెక్టర్ బలవంతంగా ఆపుచేయబడ్డాడని.)

పోలీస్‌స్టేషన్ ముందు కారు దగ్గిర అతడు నిలబడి వున్నాడు. లోపల్నుంచి మెట్లు దిగిన ఇన్‌స్పెక్టర్ దగ్గిరకు రాగానే "విజయ్" అన్నాడు. "చూసేవా! సాధించాను!"

విజయ్ ఆగాడు. అతడి మొహంలోకి మొదటిసారి సూటిగా చూసాడు. "నిజమే. నువ్వు గొప్పవాడివి. రెండు రోజుల్లో ఒక ప్రభుత్వోద్యోగిని ఉద్యోగంలోంచి తీసేయించగల గొప్పవాడివి. అయినా ఇవనేమిటి—ఇంత గొప్ప పనులు చాలా అవలీలగా చేయగలవు నువ్వు! నువ్వు తల్చుకుంటే రాత్రికి రాత్రి ప్రభుత్వ యంత్రాంగాన్నే మార్చెయ్యగలవు!! అయినా నువ్వు చేయలేని పని ఒకటుంది. నీకు తెలుసా అదేమిటో?...హాయిగా నవ్వటం! అదే నువ్వు చేయలేనిది....అనుక్షణం టెన్షన్‌తో ఎవరు నీమీద దెబ్బ తీస్తారా అన్న భయంతో, ఎవరిని ఎలా దెబ్బ తీయాలా అన్న ఆలోచనలతో బాధపడతావు. అందుకే నువ్వు నవ్వలేవు. నా ఉద్యోగం తీసేయించావు, కానీ ఏదీ? నా మొహంలోంచి చిరునవ్వు చెరిగిపోయేలా చెయ్యి చూద్దాం! అది నీకు సాధ్యం కాదు-ఎందుకంటే నా మనసుకి నేను జవాబుదారీ కాబట్టి. నీ మనసుకు నువ్వు జవాబు చెప్పుకోలేవు కాబట్టి... గుడ్‌బై" వెళ్ళిపోయాడు.

అతడి మొహం పాలిపోయింది.

కానీ క్షణంలోనే తేరుకున్నాడు. ఇలాటి వాటికి అతడు అతీతుడు.

కారు డ్రైవ్ చేసుకుంటూ ఇంటివైపు బయల్దేరాడు. కానీ మనసంతా ఏదో ఇరుకైన భావన.

కారు పోర్టికోలో ఆపు చేస్తూంటే 'హాయ్!' అన్న పిలుపు వినిపించింది. ఒక పద్దెనిమిదేళ్ళ అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.

ఆ అమ్మాయి జీన్ పాంట్ వేసుకుంది. పైన వేసుకున్న బనియన్ వంటికి అతుక్కుపోయినట్టు వుంది. ఆ బనియన్‌కి రొమ్ముల మీద "హిట్ మి హియర్" అని వ్రాసి వుంది. ఆ అమ్మాయి పేరు లావణ్య.

పరుగెత్తుకుంటూ కారు దగ్గరకి వచ్చి అతడి బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకుంటూ "అబ్బా-ఈ రోజు నాకెంత ఆనందంగా వుందో చెప్పలేను" అంది.

"నీకు ఆనందంగా వుండటం నాకు సంతోషమేగానీ దాన్ని నువ్వీవిధంగా ప్రదర్శించటమే బావోలేదు. ఇంతకీ విషయం ఏమిటి?" అదే పెన్సివ్‌మూడ్‌లో అన్నాడు. మా నాన్నకి నువ్వు గొప్పసాయం చేసావుట. మహాఆనందపడిపోతున్నాడు."

"ఏం సాయం?"

"మా అన్నయ్య ఉద్యోగం పోబోతోందటగా. అందుకూ ఆనందం."

అతడికి షాక్ తగిలినట్టయింది. "అందుకు ఆనందం ఏమిటి?"

"మా అన్నయ్యకి ఏవో సిద్ధాంతాల పిచ్చి వుందిలే. నాన్నతో దెబ్బలాడి సంవత్సరం నుంచీ విడిగా వుంటున్నాడు ఈ దెబ్బతో కడుపుమాడి ఇంటికి తిరిగివస్తాడని సంబరపడిపోతున్నాడు" భూమి గిర్రున తిరిగిపోతున్నట్టు అనిపించింది.

ఆమె వివరంగా చెప్పుకు పోతూంది అతడు అన్యమనస్కంగా వింటున్నాడు సగం అర్థమవుతోంది. సగం అవటంలేదు!

తను రాత్రి ఫోన్ చేసినప్పుడు రామ్మూర్తి ఎందుకు మౌనంగా వింటూ వుండిపోయాడో ఇప్పుడు అర్థమైంది. బహుశా తనలో తానే నవ్వుకుంటూ వుండి వుంటాడు. అది కూడా కాదు అతడు ఆలోచిస్తున్నది!

పోలీస్‌స్టేషన్ మెట్లు దిగుతూ విజయ్ అన్న మాటలు...

...నా మనసుకు నేను జవాబుదారి కాబట్టి, నీ మనసుకి నువ్వు జవాబు చెప్పుకోలేవు కాబట్టి...


కోటీశ్వరుడైన తండ్రి పంథా నచ్చక అతడితో దెబ్బలాడి-ఒక చిన్నగదిలో ఉంటూ-తన జీతంతో నిజాయితీగా బతికే ఒక ఇనస్పెక్టర్ బ్రతుకుతెరువుని

కేవలం తమ తమ వ్యక్తిగత కక్షలతో నిర్దాక్షిణ్యంగా తెగగొట్టారు.

విజయ్ తన తండ్రితో కలిసి ఉండటంలేదని తెలుసు. కానీ అది చాలా మామూలు విషయం అనుకున్నాడు. ఉద్యోగం ఒక హాబీగా చేస్తున్నాడని అనుకున్నాడు. కానీ తను నమ్మిన సిద్ధాంతం కోసం తన తండ్రి ఒక బట్లర్ కిచ్చేపాటి జీతంతో బ్రతుకుతున్నాడని తెలుసుకోలేకపోయాడు. ఈ చదరంగపు మొదటి ఎత్తులోనే ఓడిపోయాడు. ఇప్పుడేం చేయాలి? ఎలా గెలవాలి?

గెలవటంసరే. విజయ్‌ని ఏం చేయాలి? ఎలా ఈ తప్పు సరిదిద్దాలి?

చటుక్కున అతడికి ఒక ఆలోచన స్ఫురించింది. (సశేషం)



"ఎంతసార్లు చెప్పాను. గొడ్డుకారం వెయ్యొద్దని, అసలు గుంటూరు పిల్లను చేసుకోవటం నాది బుద్ధి తక్కువ" అష్టోత్తరం ప్రారంభమైంది. స్వరం వేస్తోంది అతగాడికి. నరాల్లో వణుకు మొదలైంది అనితకు. "ఆఁ ఇంకేంవుంది! పులుసేమైనా తగలెట్టేవా?" అధికారపు దబాయింపు.

"ఉండండి" ఒదుగుతూ, ఒణుకుతూ వడ్డించింది అనిత... తర్వాత కథాకళికెదురు చూస్తూ

"నువ్వసలు ఆడదానివేనా! పులుసులో ఇంత ఉప్పు తగలెడతారా యెవరైనా! ఛీ ఈ కొంపలో భోంచేసి వెళ్ళాలనుకోవడం నాది బుద్ధి తక్కువ!... కాపరానికి వచ్చి నాలుగేళ్ళయినా మొగుడు వెధవకు తృప్తిగా భోజనం చేసి పెడదామని వుండదు. ఛీఛీ నవల్లు చదవమంటే ఎక్కడలేని యింటరెస్టు. అది నా ఖర్మ. పక్కింటి కాంతంగారి చేతివంట చూడు యెంత బావుంటుందో! ఆరోజు... సత్యనారాయణ వ్రతం నాడు.. ఆహా!" అప్పటి భోజనం గుర్తుకొచ్చి లొట్టలేస్తున్నాడు. అనిత బుర్రలో ఫ్లాష్ వెలిగిందొక్కసారి

"ఏమండీ!" నెమ్మదిగా అనిత పడగ్గది వద్దకు వచ్చింది

"చెప్పేడు! అవతల ఆఫీసుకు చావాలి" బట్టలేసుకుంటూ చూశాడు ఆసక్తిగా.

"అన్నం వండేసరికి.... మరి... మరి... కాంతం వదినగారు నేను స్నానం అదీ పూర్తి చేసుకుని వచ్చేసరికి కూరా, పులుసు... రెడీ చేసేశారు" అదీ సంగతి అన్నట్లు చావు కబురు చల్లగా అందించింది. అతని మొహం మాడిన పెసరట్టయింది, అనిత ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వంటింట్లోకి నడిచింది●

14-7-84 విడుదల

ఆరెకపూడి [కోడూరి] కౌసల్యాదేవి

నివేదిత

డైరెక్టు నవల — వెల 20-00

వాసిరెడ్డి సీతాదేవి

ప్రణయ వీచికలు

జ్యోతి మాసపత్రిక సీరియల్ — వెల 16-00

లల్లాదేవి

భార్గవ నాగు

డైరెక్టు నవల — వెల 20-00

కె. రామలక్ష్మి

సుడిగాలి

డైరెక్టు నవల — వెల 16-00

గిరిజశ్రీ భగవాన్

ప్రేమ ప్రళయం

డైరెక్టు నవల — వెల 16-00


రొమాంటీజింగ్...



ఓ అమాయక రావ్‌కి పెళ్ళయింది. పెళ్ళయిన వెంటనే ఆఫీస్ పనిమీద టూర్ వెళ్ళాల్సి వచ్చింది. వారంరోజులు టూర్లో విరహవేదన అనుభవించాక తిరిగి ఇంటికి వెళ్ళేముందు భార్యకు ట్రంక్‌కాల్ చేసి మాట్లాడాడు.

"హల్లో డియర్! అర్ధరాత్రికల్లా ఇంటికి చేరుకుంటాను. నాకోసం మేలుకుని వుండవద్దు. నైట్‌గౌన్ వేసుకుని తలుపు గడియ వేయకుండా పడుకో నేను లోపలికొచ్చి ముద్దుపెట్టుకుని అప్పుడు నిద్రలేపుతాను" అన్నాడు ఉత్సాహంగా.

"సరే!" అందామె! అని ఓ క్షణమాగాక "ఎవరు మాట్లాడుతున్నారు?" అంది అనుమానంగా.




"ఏంగురూజీ! మీకు స్కూటర్ యాక్సిడెంట్ అయిందని విన్నాను."

"అవునోయ్. చాలా పెద్ద ప్రమాదమేలే! అయితేనేం, పరిహారంగా నాకు పదిహేనువేలు, మా ఆవిడకు అయిదువేలు వచ్చాయ్."

"అంటే మీ ఆవిడకూడా దెబ్బలు తగిలాయా?"

"నిజం చెప్పాలంటే తగల్లేదనుకో. కానీ ఆ సమయంలో నా బుర్ర ఎంతో అద్భుతంగా పనిచేయటం మూలాన ఆమెకూడా దెబ్బ తగిలేట్లు చేయగలిగాను."



డాక్టరుగారు సతీఅనసూయను పరీక్షించారు.

"చూడండి సతీఅనసూయగారూ! ఈ శుభవార్త వెంటనే మీ శ్రీవారికి ఫోన్‌చేసి చెప్పేయండి" అన్నారు చిరునవ్వుతో.

"కానీ నాకింకా వివాహం కాలేదు డాక్టర్‌గారూ" అంది సతీ అనసూయ.

"అయితే మరిప్పుడు మీ పాపాయికి తండ్రెవరు?" ఆశ్చర్యంగా అడిగాడు డాక్టరుగారు.

"ఇంటి దగ్గర మిగతా ఇద్దరు పిల్లల్ని కనిపెట్టుకుని ఉన్నాడు"

"బావుంది! మీకు ముగ్గురు పిల్లలు-అయినా ఇంకా పెళ్ళిచేసుకోలేదా?"

"ఎలా చేసుకోమంటారు! మా ఇద్దరి మనస్తత్వాలకు సరిపడదు" చిరాగ్గా అందామె.

సస్పెన్స్ అంటే —క్షమించండి చోటు లేదు 48వ పేజీ చూడండి......

ఏ చిన్ని గున్నమావి చిగురు పూత పూసినా
ఏ చిలుక అలుకమాని కులికి పలుకు పలికినా
లలితమైన నీ హాసమే నాదు గుండెలో
రాగవీణ మ్రోగించును రాలు కరుగగా_

—కె. వరలక్ష్మి





జీవితం వెక్కిరిస్తే

"అమ్మ మనిషి కాదు!"... ఈ మాట అన్నది ఎవరో కాదు యూనివర్సిటీ డిగ్రీ తెచ్చుకున్న ఆమె మూడవ కొడుకు! ఆ మాట ఆమె హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది... అదే కొడుకు నాలుగు రోజుల క్రితం వాడి బాణాల్లా గురి చూసి వేసిన గుళ్ళలా, గుండెల్లో పేల్చిన మాటల మంటలు ఇంకా చల్లారనే లేదు...తాను రాసిన ఉత్తరం తప్పా? "అందులో తప్పేమున్నది" అని ప్రశ్నించుకుంటున్నది తనను తాను అనసూయ.

ఏమని రాసింది ఉత్తరం? "పరీక్షలయి ఆ కాలేజినుంచి తనకు రావల్సిన కాయితాలన్నీ వచ్చేశాక కూడా ఆ ఊరులో వాడు ఉండాల్సిన పనేమిటి? వాడి స్నేహాలెటువంటివి? నువ్వేమన్నా పట్టించుకుంటున్నావా? వెంటనే పంపించెయ్" అని వాడి అన్నకు రాసింది ఉత్తరం.

తుఫానులా వచ్చాడు. రాళ్ళ వర్షం కురిపించేడు! అప్పుడు ఆ మాటలు విన్న తన మానసిక స్థితి వర్ణనాతీతం...

తను ఒక్కటే జవాబిచ్చింది. "చెడుసహవాసాలవలన నీ జీవితం పతనమవుతుందేమో అని తల్లిగా భయపడి అలా రాశాను" అని—

ఆ పాతిక దాటిన యువకుడు ఇంకా చాలా అన్నాడు, ప్రశ్నలువేశాడు. "పోనీ చిన్నవాడు అనుభవం తక్కువ-అనేశాడు" అని ఎంత సరిపెట్టుకుందామన్నా మనస్సు లొంగలేదు. ఆ రాత్రంతా నిద్రపట్టక బి.పి. పెరిగిపోయింది.

ఆమె భర్త భుజంగరావు కొడుకు అనే మాటలన్నీ వింటూ చుట్ట పొగ గాలిలోకి గుప్పు గుప్పున వదులుతూ ఆనందిస్తున్నాడు.

అతను "తల్లిని అలా అనకూడదు" అని కొడుకుని మందలించనందుకు ఏడుకు మోత్తన మొచ్చింది అనసూయకు.

"వాడు అన్నిమాటలంటూంటే ఊరుకుంటారేం?" రుద్ధ స్వరంతో ప్రశ్నించింది.

"వాడు ఇంత ఎదిగాడని నేననుకోలేదు. కరక్టే" అన్నాడతను.

అనసూయ అమాయకురాలు. దారుణంగా మోసపోతూ అతని మాటలు, చేతలు నమ్ముతుంది. అతను వయసులో పిల్లల్ని, వాళ్ళ భవిష్యత్‌నీ, భార్యనీ, రెండేళ్ళకోసారి చొప్పున పదికాన్పులయిన ఆమె ఆరోగ్యాన్ని అస్సలు పట్టించుకోడు! అయిదారు వందలు ఇంట ఖర్చులకు అనసూయ చేతిలోపడేసి, అతను పుష్కలంగా సంపాయించే డబ్బుతో జీవిత సుఖాలనుభవించేవాడు.

అతని కోర్కె తీర్చలేని అనసూయ అశక్తతని అర్థం చేసుకోలేని కామాంధతతో-కన్నీరు కార్చే ఆమెను అనుభవించేవాడు...

ఆ గృహస్థ జీవిత వాస్తవికతను భరించలేని అనసూయ ప్రతికా పఠనం వైపు దృష్టి మళ్ళించింది. వాస్తవ జీవితంలోంచి ఊహా లోకంలోకి పారిపోయేది. అతని ప్రవర్తనను ఏమిటిదని ప్రశ్నించే హక్కులేని అనసూయ జీవితం అతని ఉక్కుచేతుల్లో పువ్వులా నలిగిపోయింది. నాలుగురోజులు ఆదరించి, ఆహ్వానించే దిక్కులేని ఆమె అతని పంచను కుక్కలా పడివుండేది. అతనికి ఆమెపై ప్రేమ, అనురాగం లాటివేవీ లేవు. బలమున్నవాడు కనుక! బాధ్యత అన్నట్టు భార్యకూ, పిల్లలకూ నాలుగు మెతుకులు పారేసేవాడు. ఆమెను ఈగలా, దోమలా చూసేవాడు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వచ్చినప్పుడల్లా తాను లేని పిల్లల భవిష్యత్తు భయంకరంగా ఊహించి ఆ ఆలోచనకు ఆనకట్ట వేసేది.

బాల్యంలో ఆమె ముద్దూ ముచ్చట ఎరుగదు. వయసు వచ్చాక ఆకుచుట్టి అవతల పారేసినట్టు పెళ్ళిచేసిచేతులు దులుపుకున్నారు అమ్మ, అన్నా. అనసూయ తండ్రి చిన్న వయసులోనే పోయాడు. ఆమె చదువు హైస్కూలు దాకా నడవలేదు.

భర్త—అతనితోటి ఆమె జీవితం-అతను

తన కోసం అందమైన చీరలు తేవటం, తినుబండారాలు తెచ్చి తినిపించటం, అచ్చట ముచ్చటలు...ఆమె కన్న కన్నె కలలు కల్లలయ్యాయి! ఎండమావు లయ్యాయి! హేళన చేశాయి.

అతనితోటి ఆమె ఎక్కువ జీవితం ఛీత్కారాలతో, అవమానాలతో చిత్ర హింసలతో సాగిపోయింది.

పత్రికా పాఠకురాలు అనసూయ నిర్వి రామ కృపితో "రచయిత్రి" అయింది. అప్పటికి వుద్యోగరీత్యా, పిల్లల చదువుల దృష్ట్యా సంసారం మరో ఊళ్ళో వదిలి రెక్కలు దులుపుకుని స్వేచ్ఛా విహంగ మయ్యాడు, ఆమె కూడా రిలీఫ్ ఫీల య్యింది అతని వేధింపు, బాధింపు తగ్గినందుకు....

రచనా వ్యాసంగంలోనే ఆమె ఎక్కువ కాలం గడపసాగింది. డబ్బులు రావటం మొదలు పెట్టాయి. ఆ డబ్బు పిల్లల కోసం ఖర్చు చేయటంలో ఆనందించ సాగింది. రెండు, మూడు కథలు సినిమాలయ్యాయి చిన్న పెంకుటిల్లు కట్టించింది.

తన పిల్లలంతా గ్రాడ్యుయేట్లు అవ్వాలనే ఆమె తన సంసారం ఖర్చులకు చాలీ చాలని డబ్బు భర్త పంపేది పొదుపుగా వాడుతూ చదువులకి, పిల్లల అవసరాలు చూస్తూ, రచనలు చేసి డబ్బు సంపా యిస్తూ, అనసూయ చేసేది ఒక యజ్ఞం; అతను పిల్లల్ని కాలేజీ చదువులు చది వించలేనని ఖచ్చితంగా చెప్పేశాడు. అంతేకాదు "పి.డబ్ల్యు. భార్యతో సంప్ర దించి, క్లాస్ ఫోర్ ఉద్యోగంలో చేర్చు" అని సలహా ఇచ్చాడు.

ఇంటర్ మీడియట్ చదివిన ఇద్దరు పిల్లల్ని డిగ్రీ కోర్సులో చేర్చాలి-ఎలా? సీటుకి డబ్బు ఎలా సంపాయించాలి? ఆలోచనలో అనసూయ వేగిపోయింది. ఆమె బాల్య మిత్రుడు ఒకడు కాలేజీ కమిటీ మెంబ రుగా ఉంటున్నాడు మరొక ఊర్లో. అతను గుర్తు వచ్చాడు-అతని ద్వారా పిల్లలకు సీట్లు వచ్చాయి. పిల్లలిద్దరు డిగ్రీ కోర్సులో చేరారు. ఆనందించింది అనసూయ. ఎంత కష్టపడయినా అత నితో ఘర్షణ పడయినా సరే పిల్లల్ని గ్రాడ్యుఏట్లను చెయ్యాలి. అది ఆమె ధ్యేయం,

ఆమె భర్త గడుసువాడు. రిటైరయి వచ్చి, ఎదిగివచ్చిన పిల్లల్ని మచ్చిక చేసుకుంటున్నాడు. బాల్యంలో వారి భవిష్యత్తు తీర్చిదిద్దటంలో నిర్లక్ష్యం చేసినా, పట్టించుకోకపోయినా, వారి

అతను: ఒకవేళ నేను నిన్ను కౌగలించుకున్నాననుకో.


ఆమె : నేను ఎదురు తిరిగి పోట్లాడతాను

అతను: ఒకవేళ నేను బలవంతంగా ముద్దు పెట్టుకుంటాననుకో.

ఆమె : నేను ఇంకా గట్టిగా పోట్లాడి విడిపించుకోడానికి ప్రయ త్నిస్తాను

అతను: నేను ఇంకా బలవంతంగా నిన్ను ఎత్తుకెళ్ళి.....

ఆమె : అబ్బబ్బబ్బ! నేనెంతసేపు అలా పోట్లాడగలను?



దృష్టిలో తాను మంచివాడుగా, తల్లి బుర్రలేని గయ్యాళిగా పరిణామం రావటానికి ప్రయత్నిస్తున్నాడు.

o o o

"అమ్మ మనిషి కాదు" అన్న ఈ కొడుకు మీద ఎన్ని ఆశలు పెంచుకుంది?! చిన్నపిల్లవాడిగా ఉండేప్పుడు ఐ ఏ ఎస్ ఆఫీసరని ముద్దులాడేది. సన్నగా, తెల్లగా, మెలికలా, తెలివిగా ఉండే ఆ కుర్రాడు చాలా బుద్ధిమంతుడని నమ్మింది. వాడు బి.యి చదవాలనే ఆశతో ఇంటరు శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాసయ్యాడు.

ఎమర్జన్సీలో వాడి నాన్న రిటైరయి ఇంటికి వచ్చాడు అతనికి నెలకు రాబోయేది రెండువందల చిల్లర పెన్షన్. ఓ అర్ధరాత్రి మెలకువ వచ్చిన అనసూయ యాంత్రికంగా పెరటి వరండా వైపు చూసింది...

పాతబడిన తడికలతో ఇంటిపై కప్పు వైపు చూస్తూ ఏదో తీవ్రంగా ఆలోచిస్తూన్న ఈ మూడవ కొడుకు!

ఆమె ఖంగారు పడింది. "ఏం బాబూ, ఇంకా నిద్రపోలేదా?" అడిగింది వాడి తలని నిమురుతూ-

"అమ్మా! నాచదువు ఆగిపోయినట్టేనా?" వాడి ప్రశ్న.

"ఎందుకాగిపోతుంది? బియి. సీటుకి అప్లికేషన్లు పెట్టు-నాన్న రిటైరయారు కాని అమ్మ రిటైరవలేదుకదా. ఈ ఇల్లు ఎదరజాగా అన్నీ నీకు హామీ ఇస్తాను" అని అభయమిచ్చింది.

ఆ అబ్బాయి అలా బి.యి. సీటుకోసం అప్లికేషన్లు పెట్టాడు-కాని సీటురాలేదు. చదువు ఆగడానికి వీల్లేదంది అనసూయ. ఏదన్నా ఉద్యోగంలో చేరిస్తే సరిఅన్నాడామె భర్త-పై వాళ్ళిద్దరికి ఉద్యోగాలు

వచ్చేసినట్టు.

బికాం లో చేరాడు ఆ అబ్బాయి. విశాఖ పట్నంలో డిగ్రీ కోర్సు చదివించటం ఆ పరిస్థితుల్లో అంత తేలికయిన పని కాదు. అనసూయకు పెన్షనిచ్చేసి చెయ్యి దులుపుకుని అన్ని బాధ్యతలు దులుపు కుంటూన్న భర్త "ఈ డబ్బు ఎలా సరిపోతుందండి!" అని ఆమె ప్రశ్నిస్తే చిరాకుపడిపోయి "నన్నెలా సంపాయించ మన్నావు? కావాలంటే ఇంట్లోంచి పోతాను" అని జవాబిచ్చేవాడు

అబ్బాయి చదువు ఆగకూడదు. సంసారం నడపాలి. చాకిరీ చెయ్యాలి కాయితాలు రాయాలి. కాసులు సంపాదించాలి అందులో ఓ అదృష్టం-అప్పు కావాలంటే ఇచ్చే పబ్లిషరు ఒకాయన ఆమెకు అండగా నిలిచాడు. ఆ కుర్రాడి బికాం మధ్యలో ఆగిపోవాల్సిందే! ఇంటి పరిస్థితులు అర్థం చేసుకున్న ఆ అబ్బాయి రెండవ సంవత్సరం ఎవరి సలహా తీసుకోకుండానే "షాలిమార్స్"లో మూడోందల రూపాయల జీతానికి ఉద్యోగంలోచేరాడు ఆటు-నైట్ కాలేజీ లో చదువు, ఇటు పగలు ఉద్యోగం-నలిగిపోయి, మూడవ సంవత్సరం చదువో, ఉద్యోగమో, ఏది మానెయ్యాలో నిర్ణయించుకోలేని ఆ అబ్బాయి తలితండ్రుల్ని అడిగాడు సలహా "ఏది చెయ్యమన్నారు?" అని

"చదువే" అంది.

"ఉద్యోగం చెయ్యాలి" అన్నాడు టక్కున తండ్రి.

ద్వారం దగ్గర నిల్చున్న కొడుకువైపు చూసింది అనసూయ. తెల్లని రంగులో వుండే అతను ఇంకా తెల్లబడి ఎండిన గుండె ఎముకలు కన్పిస్తూ, నీటిపొర కప్పిన కనులతో తమవైపు ఆత్రంగా చూస్తున్న అతన్ని చూసిన అనసూయ హృదయం కరిగి నీరయింది....

"వీడు సంపాయిస్తే తండ్రీ, అన్నలూ తింటారా! వీడు చదువు మాని ఉద్యోగం చెయ్యాలా?" వుగ్రురాలయి పోయింది అనసూయ. ఆవేశంతో హద్దులు దాటి భర్తను తూలనాడింది.

వుద్యోగం మాని చదువులో ప్రవేశించాడతను. తండ్రికి వుద్యోగం వచ్చింది. మళ్ళీ మంచిరోజులు వచ్చాయి. బేంక్ టెస్టులు రాస్తూ వుద్యోగ ప్రయత్నాలు చేస్తూ వస్తూన్న అతన్ని ప్రోత్సహించి ఎం.కాంలో చేర్చింది. అతను చదివాడు, ప్యాసయ్యాడు. సీటు ప్రయత్నం అనసూయదే!

తన కొడుకు పోస్టుగ్రాడ్యుయేట్ అని

ఓటి.వి ప్రొడ్యూసరు ఓ శతాధిక వృద్ధుడిని ఇంటర్వ్యూ చేస్తున్నాడు మామూలుగానే కొన్ని తెలివితక్కువ ప్రశ్నలడిగాక "మిమ్మల్ని మళ్ళీ మొదట్నుంచీ వందేళ్ళ జీవితం గడపమని దేవుడు పర్మిషనిచ్చాడనుకోండి, మరిప్పుడు చేసిన తప్పులే అప్పుడూ చేస్తారా?" అనడిగాడతను.

వృద్ధుడు ఓ క్షణం ఆలోచించి "చేస్తానుగానీ ఈసారి ఇంకా బాగా త్వరగా మొదలుపెట్టేస్తాను—" అన్నాడు ఆశగా.

సంతోషిస్తూంది. అతను పెద్ద ఆఫీసరయి తనను నెత్తిన పెట్టుకుంటాడని మురిసిపోతూంది - అతనికి తనయందు గౌరవాభిమానాలున్నాయని భ్రమిస్తూంది, ఆ భ్రమలు ఇవ్వాళ తొలగిపోయాయి. ఇంకా ఈ కొడుకు తన నే విధంగా నొప్పించనున్నాడో భవిష్యత్తులో...!

ం ం ం

ఇహ రెండవ కొడుకు అతని కోసం శ్రమపడింది అనసూయ. అతను బి.ఎస్.సి., బి.ఇ.డి. టీచరు అవటానికి మూల కారణం ఆమే! అతను సహృదయుడే. అడపాదడపా తలిదండ్రులకు బట్టలు కొనేవాడు. పెళ్ళి అయితే కొనగలనో లేదో అని తల్లికి పట్టుచీర కొన్నాడు, తర్వాత అతనికి పెళ్ళి అయ్యింది. భార్యతో కాపురం పెట్టాడు.

సెలవులకు తలిదండ్రులను చూడటానికి వచ్చాడు. కొడుకు వెళ్ళేప్పుడు అతను కొన్న పట్టుచీరె నలిగితే "బాబూ. డ్రయ్‌వాషింగ్ చేయించరా." అని టౌనులో ఉన్న అతని కిచ్చింది.

"సరే" అని తీసుకు వెళ్ళాడు. మళ్ళీ వచ్చినప్పుడు చీర ఇస్తూ ఆ అబ్బాయి అన్నాడు.

"అమ్మా ఈ చీరకు ఎంతయిందనుకున్నావ్?" అని తల్లివైపు చూస్తూ.

చీర ఖరీదా? ఉతికినందుకయిన డబ్బా? ఏమిటి చెబుతాడు?-అనుకుంటూ అతని చేతిలోని చీర తీసుకుని "ఎంతయిందీ" అడిగింది.


"నాలుగు, మూడు అనుకున్నావేమిటి? ఎనిమిది వందలరూపాయలు." నాక్కి-పలికాడామాట.

అత నే ఉద్దేశ్యంతో చెప్పాడోకాని అలా అన్నందుకు ఆమె మనసు నొచ్చుకుంది. ఇహ ఆ పట్టుచీర కట్టుకోకూడదనుకుంది.



"స్వతంత్ర భావాలుగల సదాశివరావ్ ఒకరికింద ఉద్యోగం చేయటం ఇష్టంలేక తనే సొంతంగా ఓ చిన్న పరిశ్రమను ప్రారంభించాడు. కొన్నాళ్ళ తర్వాత అతని ఫ్రెండ్ కనిపించి "ఏం గురూ! ఇప్పుడు హాయిగా ఉన్నావనుకుంటాను నీమీద అధికారం చెలాయించేవాళ్ళే లేరుకదా" అన్నాడు.

"ఆ నా మొఖంతే! ఆఫీసుకెళ్ళగానే ఆ రోజు నేనేం పనులు చేయాలో నా సెక్రటరీ చెప్తాడు. ఎకౌంట్స్ ఎలా రాయాలో ఆడిటర్లు శాసిస్తారు. నా బాలెన్స్ ఎంతుండాలీ, ఎంత బిజినెస్ చేయాలీ అనేది మా బాంక్‌వాళ్ళు నిర్దేశిస్తారు. వర్కర్స్‌తో పనెంత చేయాలీ-ఎవర్ని ఉద్యోగంలోకి తీసుకోవాలీ, ఎవర్ని రిటైర్ చేయాలీ-ఎవరికెంత జీతం ఇవ్వాల్సిందీ-మా ఫాక్టరీ యూనియన్ లీడర్లు నిర్ణయిస్తారు. ఇంటిదగ్గర నేనేం చేయాలీ ఎలా ఉండాలీ అనేది మా ఆవిడ నిర్ణయిస్తుంది. ఇంక స్వాతంత్ర్యం ఏమిటి" వాపోయాడు సదాశివరావు.



చీర వుతికించిన డబ్బు తనకు లెక్క-చెబుతాడా?! ఓసారి చదివి, ఖాళీగా ఉన్న రోజుల్లో వాడి ఉద్యోగం కోసం ఎనిమిది వందలు లంచం పెట్టి మోసపోయిందే; ఆ ప్రసక్తి తెచ్చి భర్త ఇప్పటికీ దెప్పుతూంటాడే.

"ఎందుకిలా మారిపోతారు ఈ పిల్లలు." అనుకుంటూ "ఇచ్చేస్తాలే'' అంది వుదాసీనంగా.

"అహ. ఇవ్వమని కాదు...చెప్పాను వూరికనే-''సర్దుకున్నాడతను.

ఆ చీర పెద్ద కూతురి కిచ్చేసింది అనసూయ.

○ ○ ○

పెద్ద కొడుకు మూడు పదులు దాటిన వాడు. "నువ్వు సర్వనాశనమైపోతావ్" అన్నాడు. వాడు ఏదో అబద్ధంమీద అబద్ధం ఆడేస్తూంటే సహించలేని అనసూయ "అబద్ధాలాడితే సర్వ నాశనమైపోతావ్రా'' అనకపోలేదు.

ఆమెకూ ఐదుపదులు దాటాయి. బి.పి. షుగరు కంప్లైయింట్ ఈమధ్యనే వచ్చిన పెరాల్సిస్‌తో ఆమెశారీరకంగా, మానసికంగా స్వస్థతకోల్పోయింది. స్వార్థపరులయిపోతూన్న పిల్లలు, తాగుబోతయి వేధించే భర్త...

పయిన నమస్కారాలు-ఇంట్లో ఛీత్కారాలు.

ఏమిటీ జీవితం? పెద్దకొడుకు తిరగబడటం, కసురుకోవటం కొత్తేమీ కాదుగాని ఇవ్వాళ ఎంతమాట విసిరాడు.

అతన్నెలా పెంచింది! బల్ల ఉబ్బస రోగం-వారానికి నాలుగురోజులు నిద్ర ఉండేదికాదు. తెల్లవార్లూ బుజాన వేసుకు తిరిగిన రోజులెన్నో! వాడికి మందు కొనటానికి చిరాకుపడే భర్త! మందు పట్టకపోతే వాడేమయిపోతాడోనని ఆమెదిగులు, అతను ఆఫీసుకు భోజనంచేసి వెళ్ళాక వాణ్ని ఎత్తుకుని విశాఖ మెయిన్‌రోడ్డు మీద నుంచి డాక్టరు దగ్గరకు వెళ్ళే తన

నోసారి మందలించింది "తల దువ్వుకోకుండా, చీర మార్చుకోకుండా, జిడ్డు ముఖంతో పిల్లాణ్నెత్తుకు డాక్టరు దగ్గరకు వెళతావేమిటి? లేబరు స్త్రీలా కనిపిస్తావు తెలుసా రోడ్డుమీద పోయేవాళ్ళకు" అని పొరుగింటి సీత.

అనసూయ "పదకొండయితే డాక్టరు వెళ్ళిపోతారుసీతా" అంది. ఐదేళ్ళ వయసు వచ్చినా లేచి నడవలేని ఆ కొడుకుని, అతనితో అవస్థపడే తల్లినిచూసి ఇరుగు పొరుగులు జాలిపడేవారు.

తను బాధ్యతగా పెంచిందాపిల్లల్ని? పిల్లల కోసం త్యాగం చేసిందా? ఏమో - తన జీవితమంతా చవిటినేల. మొక్కలు, పూలు, పళ్ళుపరిమళాలులేవు. కొంతకాలం భర్త తెచ్చేజీతం చాలదని చిన్న చిన్న కోరికలుకూడా చంపుకుంది. అతను తన ఆదాయమెంతో సర్వీసు చేసినంత కాలం ఎప్పుడూ చెప్పలేదు. ఆమెకు గులాబ్‌జాం అంటే చాలా ఇష్టం అప్పటి రోజుల్లో దాని ధర చాలా తక్కువే. జీడిపప్పు మిఠాయి, గులాబ్‌జాంలాంటి తినుబండారాలు రోడ్డు మీంచి నడుస్తూన్నప్పుడు అద్దాల బీరువాల దుకాణాల వైపు చూసేది. తినాలనే కోరిక రేగేది. ముఖం తిప్పుకునేది. ఈనాడు డబ్బున్నా ఆమె షుగరు పేషంట్.

చీరల విషయంలో కూడా అంతే. పది పదిహేనురూపాయల చీరకన్నా ఎక్కువ ఖరీదు చీర కొనటానికి ఆమెకు డబ్బు బెంగ. అప్పుతీర్చలేమని బట్టలు, కిరాణా అన్నీ దుకాణాలే...

ఓసారి బట్టలషాపువాడు పెద్దపెద్దపూలతో అందంగా ఉన్న చీరలు మడతలు విప్పి ఎవరో ఒంటి నిండా నగలతో దర్జాగా ఉన్న ఆమెకు చూపిస్తున్నాడు.

అడిగింది అనసూయ "చీర ఖరీదెంతండీ" అని.

అతను ముఖం చిరాగ్గా పెట్టి "మీరా చీర కొనలేరమ్మా" అన్నాడు అనసూయ ముచ్చటగాపట్టిచూస్తున్న చీరను లాక్కున్నట్టు తీసుకుంటూ—

బట్టల కొట్టుకు డబ్బు లివ్వమంటే భర్త బూతులు తిట్టేవాడు.

"ఇదా జీవితమంటే!?కాదు కాదు-అదృష్టవంతులుంటారు. తియ్యని జీవిత మనుభవిస్తారు."అనుకుంది అనసూయ "అమ్మ మనిషి కాదూ" అని. ?!



తెలుగు సినిమా ఫీల్డునేలుతున్న ఇద్దరు ముసలి హీరోలు ఓ సెట్ మీద కలుసుకున్నారు.

"ఇప్పుడు మనిద్దరితోను నటిస్తోన్న ఆ కొత్తపిల్ల హీరోయిన్‌కి మంచి టాలెంట్ ఉన్న మాట నిజమేగాని-పాపం-ఏది చెడో, ఏది మంచో తెలుసుకోలేకపోతోంది" అన్నాడు ఓ హీరో.

"అవునవును మనం ఆమెకు ఆ రెండూ నేర్పించటం మంచిదని నేననుకుంటున్నాను" అన్నాడు రెండో హీరో.

"సరే. అయితే నువ్వు మంచేమిటో నేర్పించు. చాలు" అన్నాడు మొదటి హీరో



హాస్యామురాలజీ 19

చిత్రహింస

యర్రంశెట్టి సాయి

టి. వి. లో మా డ్రామా టెలికాస్ట్ అయిన నెలరోజులవరకూ మా కాలనీవాళ్ళు ఆ షాక్‌నుంచీ కోలుకోలేదు. ఆ నెలరోజుల్లోనూ మా కాలనీలో చాలామంది తమ టి. వి సెట్లను అతి చౌక ధరకు కాంగ్రెస్ (ఐ) పార్టీ వాళ్ళకు అమ్మేశారు. వాళ్ళకు టి. వి. అంటే చాలా ఇష్టంట (మా రంగారెడ్డి చెప్పాడు.)

ఎందుకంటే అందులో రోజూ బోలెడు సార్లు ఇందిరాగాంధినీ, జైల్‌సింగ్‌నీ చూడవచ్చుట!

మరికొంతమంది కాలనీవాళ్లు టి వి ఉన్న గదిలోకి వెళ్ళడం మానేశారు. అంతే కాదు. ఇంటికి బంధువుగానీ ఇతర పరిచయస్తులుగానీ రాగానే "మీరీ ఇంటిలో ఎక్కడయినా తిరగండిగానీ ఉత్తరం వేపున్న గదిలోకి మాత్రం వెళ్ళకండి, అందులో టి.వి. ఉంది!" అంటూ హెచ్చరికలు చేసేవారు.

ఇంకొంతమంది తెలివిగలవాళ్లు టి. వి. ఉన్న గదిలోనే తమవిలువయిన బంగారు ఆభరణాలు, డబ్బు దాచుకునేవారు. ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్ వాళ్లుకూడా టి. వి. ఉన్న గదుల్లో రైడింగ్ జరపరట! ఎంతయినా మనిషన్నాక ప్రాణభీతి ఉంటుంది కదా మరి!

యాదగిరి మళ్ళీ ఇంకో టి. వి. డ్రామా వేద్దామని ప్రయత్నాలు చేశాడు గానీ మా కాలనీవాళ్లు ససేమిరా వప్పుకోలేదు,

"స్టేజి డ్రామాలూ వేయక, టి వీ. డ్రామాలూ వేయక మేమేం చెయ్యాలి మరి? మా టాలెంట్ అంతా ఇంకెక్కడ చూపించాలి?" అంటూ విరుచుకుపడ్డాడు రామనాథం.

"అదేమిటి? మీకు టాలెంట్ ఎక్కడుందసలు?" ఆశ్చర్యంగా అడిగాడు రంగారెడ్డి

దాంతో రామనాథం కొంచెం తగ్గాడు. తగ్గి ఏం చెప్పాలో తెలీక యాదగిరి వంక చూశాడు.

"టాలెంట్, యాక్టింగ్ లేదనే గదవయ్యా -టి.వీ.లో ఏస్తామనేడిది! అక్కడ డ్రామా లేస్తూ- వేస్తూ ఉంటే కొన్ని సంవత్సరాల్లో మంచిగ నేర్చుకోవచ్చు! కొత్త కొత్తోళ్ళందరూ, డాన్సులూ, పాటలూ, రచనలూ అన్నీ అక్కడే గదవయ్యా-నేర్చుకునేడిది?" అన్నాడు యాదగిరి.

"ఈ గొడవంతా ఎందుకూ మీటింగ్





ఏర్పాటు చేయండి. అందులో మనాళ్ళ అభిప్రాయం తెల్సుకుని వాళ్లేం చేయమంటే అది చేద్దాం!" అన్నాడు రామనాథం.

ఈ సూచన శాయిరామ్‌కి నచ్చింది. వెంటనే మర్నాటికే మీటింగ్ ఏర్పాట్లు చేసేశాడు.

కల్చరల్ శెక్రటరీ పార్వతీదేవి మళ్ళీ ఆనందంగా మైక్ దగ్గరకొచ్చేసింది.

"సోదర . దరీమణులకు నమస్కారం. మనం ఎప్పుడూ డ్రామాలే వెయ్యాలి అన్న రూలేం లేదు. అదీగాక వేయటానికి పీల్లేదని కొంతమంది నిన్నరాత్రి కత్తులతో మన కాలనీ నటీనటులను బెదిరించినట్లు కూడా నాకు తెలిసింది. ఈ సారి మనం లలిత సంగీత పోటీలు నిర్వహిస్తే బావుంటుందని నా సూచన! నేను కాలేజీలో చదివేటప్పుడు కాలేజ్ కల్చరల్ శెక్రట్రీ హోదాలో ఇలాగే లలిత సంగీత పోటీలు నిర్వహించి ప్రసిద్ధ చలనచిత్ర గాయని లీలగారిని ఆహ్వానించి..."

జనంలో కలకలం బయలుదేరింద.

"ఈ విషయం చెప్పారు. ఇక ఆపేయండి" అన్నాడు ఆచారి విసుగ్గా.

"చెప్పానా ఎప్పుడు?"

"తారీఖు రాసుకోలేదు. నా డయిరీ వెతికి సాయంత్రం డేట్ చెప్తాను-"

ఆమె ఇంక లాభం లేదని ఊరుకుంది:

"మరి ఇప్పుడు కూడా అలాంటి లలిత సంగీత పోటీలు..."

ఆవిడ మాట పూర్తి కాకుండానే ప్రభావతమ్మగారు ఉత్సాహంగాలేచినిలబడింది

"అవునూ! సంగీతం ఎంత గొప్పదసలు, ఈపాడు కాలనీలో సంగీతం విలువే ఎవరికీ తెలీదు! మా అమ్మాయి సంగీత

సాధన చేస్తోంటే చుట్టు పక్కల వాళ్ళందరూ కలసి నానా గొడవ చేసి దాని నోరు మూయించేసేరు — పామరి జనం ఎక్కడో" వెనుక నుంచీ మళ్ళీ కేకలు వినిపించినయ్!

"వద్దు! సంగీతం పోటీలు జరగడానికి వీల్లేదు!" అంటూ వెనుకనుంచి అరిచారు కొంతమంది.

"ఎందుకని?" అడిగాడు రంగారెడ్డి మైక్ ముందుకొచ్చి.

"ఎందుకేమిటయ్యా! మాకిక సుఖంగా నిద్రపోయే అదృష్టం కూడా ఉండక్కర్లేదా?"

"ఇదుగో రంగారెడ్డీ! నేను దేవునిమీద ప్రమాణం చేసి చెప్తున్నాను. సంగీతం పోటీలు పెట్టారంటే మర్డర్లు జరిగిపోతాయ్ మన కాలనీలో! ఆ! తరువాత మీ ఇష్టం!" అన్నారు శంకరశాస్త్రిగారు. ఆయనకు సంగీతం అంటే ఎలర్జీ. ఆ కారణంగానే సంగీతం పిచ్చి ఉన్న మొదటి భార్యకు రెండుసార్లు విడాకులివ్వబోయారు. చివరకు కాలనీవాళ్ళంతా ఇద్దరికీ సర్ది చెప్పి ఆమె వాయించే వీణను జుమేరాత్‌బజార్లో అమ్మించేశారు. ఈ గొడవంతా చూసి కాలనీ కమిటీ ప్రెసిడెంట్ జనార్దన్ మైక్ ముందుకొచ్చాడు.

"సోదర సోదరీమణులారా! నాలాగా అందం, పర్సనాలిటీ, ఎట్రాక్షనూ, గ్లామరూ, యాక్టింగ్ టాలెంట్ ఉన్న యువతీ యువకులు మన కాలనీలో తమ తమ సామర్థ్యాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదు. అందుకే మన కాలనీ తరఫున మనమే ఓ సినిమా తీస్తే మన ప్రతిభ దేశమంతా గుర్తించే అవకాశం లభిస్తుందని నేను అదివరకోసారి మనవి చేశాను."

"ఇప్పుడా గొడవెందుకయ్యా!" విసుక్కున్నాడు శాయిరా.


"అదివరకు సినిమా తీయడానికి డబ్బెక్కడుందని మీరందరూ నా మాట కొట్టిపారేశారు. అందుకని ఇప్పుడు దానికో ఉపాయం కనిపెట్టాను" అతనా మాట చెప్పగానే యూదగిరి ఇంకా మరికొంత మంది ఆడా మగా తప్పట్లు కొట్టారు. "వన్స్ మోర్!" అనికూడా అరచారు ఇంకొంత మంది కుర్రకారు.

"ఉపాయం మరేమీ లేదు. గుజరాత్‌లో పాల కోపరేటివ్ సొసైటీలోని మెంబర్లందరూ తలోకొంతా వేసుకుని సినిమా తీయించారని తెలిసింది. కనుక మన కాలనీలో కూడా తలోకొంత మొత్తం వేసుకుంటే సినిమా తీయడం చాలా తేలికని మన కాలనీ నివాసి, ప్రముఖ



"ఏమోయ్ నీ ఉద్దేశ్యం ఏమిటి? మా అమ్మాయితో పెళ్ళి చేసుకుందామని తిరుగుతున్నావా? చేసుకోకుండా ఎగ్గొట్టచ్చని తిరుగుతున్నావా?" అనుమానంగా అడిగాడు అమ్మాయి తండ్రి.

యువకుడు ఓ క్షణం ఆలోచించి "అంటే....అలా....ఛాయిస్ ఉందంటే...మరి....ఆలోచించుకుని...చెప్తాను" అన్నాడు ఆశ్చర్యంగా.



చలనచిత్ర దర్శకుడూ అయిన బోస్ బాబుగారు ఇంతకుముందే కాలనీబయట ఫుట్‌పాత్‌మీద కనబడి చెప్పారు! బోస్ బాబుగారు మన కాలనీలోనే అడివరకు సినిమా తీసినంత పన్జేసిన విషయం మీకందరకూ తెలిసే ఉంటుంది—"

మరోసారి హర్షధ్వానాలు వినిపించినయి. ఆ హడావివుడికి బోస్‌బాబు మైక్‌ముందు కొచ్చి ఉత్సాహంగా స్పీచ్ మొదలు పెట్టాడు.

"మనం సినిమా తీయటం చాలా తేలికయిన పద్ధతని నేను మనవిచేస్తున్నాను. ఎనిమిది లక్షలయే సినిమా మనం తీస్తే రెండు లక్షల్లో తీసేయవచ్చు! ఎందుకంటే సినిమాకు కథా మాటలు మన కాలనీ వాళ్ళే రాస్తారు. డైరక్షన్ నేనే చేస్తాను-నటీనటులు సరేసరి! మనకాలనీ వాళ్ళే! మ్యూజిక్ అప్పలాచారి అద్భుతంగా ఇవ్వగలడు. అతను- రేడియోలో టి.వీలో ప్రోగ్రాం లిస్తూండవచ్చు గానీ అంత మాత్రాన టాలెంట్ లేదనుకో కూడదు మనం! ఇక ప్లేబాక్ గాయకులు సరేసరి! ప్రతి ఇంటికీ ఓ మహమ్మదు రఫీకానీ, ఓ కిశోర్ కుమార్‌కానీ ఓ జేసుదాసుకానీ, ఓ బాలసుబ్రమణ్యం కానీ కనబడుతూనే ఉంటారు-మరిఫోటోగ్రఫీకి కృష్ణమూర్తి ఉండనే ఉన్నాడు. ఎలా వుంది నా స్కీము?"

అందరూ "బాగుంది" అంటూ అరిచారు. ఈ కార్యక్రమం అంతా నిర్వహించే బాధ్యత మామూలుగా శాయిరామ్ మీదే పడింది.

"నావల్ల కాదు! ఇంకెవరినయినా పెట్టుకోండి బాబోయ్!" అన్నాడు శాయిరాం దణ్ణం పెడుతూ.

కానీ ఎవ్వరూ వప్పుకోలేదు. శాయిరామే కాలనీ వాళ్ళు నిర్మించబోయే చలనచిత్రానికి సర్వాధికారి అని నిర్ణయించారు.

వారం రోజుల్లో శాయిరాం సినిమా వ్యవహారాలు చూడ్డానికని ఓ హైపవర్ కమిటీని నియమించాడు. అందులో పార్వతీ, రాజేశ్వరీ, శాయిరాం, నేనూ, జనార్దన్ సభ్యులం!

అందరం లెఖ్ఖలుకట్టి ఒక్కొక్క ఇంటికి అయిదు వందల రూపాయలు చొప్పున మూడు లక్షల రూపాయలు పోగుచేశారు. కాలనీ వాళ్ళెవరయినా సరే సినిమా కోసం కథలను తయారుచేసి మాకు ఇవ్వాలసిందిగా శాయిరాం విజ్ఞప్తి చేశాడు.

అక్కడినుంచి ప్రారంభమయింది మా దురవస్థ.

రాజేశ్వరి పొద్దున్నే లేచి సినిమా కోసమని ప్రత్యేకంగా రాసిన ఓ సస్పెన్స్ థ్రిల్లర్ పుస్తకం తీసుకొచ్చింది. నేను సహాయం కోసం జనార్దన్ ని తీసుకొచ్చాను-ఎందుకైనా మంచిదని.

"పుస్తకం ఇచ్చి వెళ్ళండి! తర్వాత చదువుతాము!" అన్నాడు జనార్దన్.

"చదవండి! వండర్ ఫుల్ గా ఉంటుంది. హీరో అమెరికానుంచి కథ మొదట్లోనే ప్లేన్ దిగుతాడన్నమాట! దిగగానే కత్తి 'స్లాష్' మంటూ చెవి పక్కనుంచీ దూసుకుపోయి విమానానికి గుచ్చుకుపోతుంది..."

"చూడండి రాజేశ్వరిగారూ! ఓపెనింగ్ చాలా ఒండర్ ఫుల్ గా వుంది. మిగతాది మేము తప్పకుండా చదువుతాము. కనుక మీరిక కథ చెప్పటం ఆపుతే——"

"సరే! చదివాక-ఎక్కడయినా మీకు అర్థం కాకబోతే నాకుకబురు చేయండి"

"అలాగేనండీ!" వినయంగా అన్నాడు జనార్దన్.

"పేరుకి డిటెక్టివ్ క్రైమ్ స్టోరీయేగానండి ఇందులో స్త్రీ సమస్యలు చాలా డీల్ చేశాను హీరోయిన్ సంజాతాదేవి ఉందనుకోండి! పాపం ఆవిడ ఎం. ఏ. సైకాలజీ అయినా ఆమెకు వుద్యోగం దొరకదు. కట్నం ఇవ్వలేదు కనుక పెళ్ళి కాదు. ఓ రోజు ఆమె బస్టాండ్ లో నిలబడి వుండే 'స్లాష్' అంటూ కత్తి భుజంమీదనుంచీ దూసుకుపోతుంది - అక్కడున్న వారందరూ కెవ్వున కేకవేసి పరుగెడతారు. కానీ సంజాతాదేవి పరుగెత్తదు. "స్లాష్" అంటూ ఇంకో కత్తి-ఆమె హాండ్ బాగ్ అడ్డం పెట్టేసరికి దానికి గుచ్చుకుపోతుంది. ఆతరువాత స్లాష్-స్లాష్ స్లాష్-స్లాష్"

"ఆగండాగండాగండాగండి!" ఖంగారుగా అరచాడు జనార్దన్.

"ఏమిటి అలా అరచారు?"

"కథ మేము చదువుతామని చెప్పాం గదండీ!''

''సరే!"—వెళ్ళిపోయిందామె.


మరి కాసేపటి తర్వాత మామూలుగా చంద్రకాంత్ ఛటోపాధ్యాయ తన స్క్రిప్ట్ ఫైల్ తీసుకొచ్చాడు.

"మీ అదృష్టం-మన కాలనీవాళ్ళ అదృష్టం!" అన్నాడు కూర్చుని ఫైల్లోని కాగితాలు తీస్తూ

"ఏమిటా అదృష్టం!"

"బ్రహ్మాండమైన సినిమా స్టోరీ తట్టింది రాత్రి! రాసి పారేశాను. ఇదే స్క్రిప్ట్ డైరక్టర్ విశ్వనాథ్ కిస్తే కళ్ళ కద్దుకుని తీసుకుంటారు-"

నేనూ జనార్దన్ మొఖమొఖాలు చూచు



కున్నాం! ఆ ప్రమాద పరిస్థితి నుంచి ఎలా తప్పించుకోవాలా అని ఓ క్షణం ఆలోచించి నేను జనార్దన్‌కి సైగచేశాను. మరుక్షణంలో ఇద్దరూ మెరుపుదాడిచేసి ఆ స్క్రిప్ట్‌ని అతని చేతిలోంచి లాగేసుకున్నాం.

"మేము చదువుతాము లెండి! ఇంక మీరెళ్ళిపోండి" అన్నాడు జనార్దన్ తేలిగా గాలి పీల్చుకుంటూ.

"అబ్బె! మీరు లాక్కున్న స్క్రిప్ట్! రాత్రి నేను అనుకున్నది కాదు. అదింకా రాయలేదు. ఇదివేరే స్క్రిప్ట్! ఇందులో కథేమిటంటే శోభన్‌బాబూ, కృష్ణా ఇద్దరూ రైల్లో పాటపాడుకుంటూ సీతాపురం వెళ్తుంటారు. మధ్యలో అండే పాట ఆఖరి చరణంలో అన్నమాట. దోపిడి దొంగలు"

"ఇది చెప్పవద్దు! ఎలాగూ మేము చదువుతాం కదా..." అన్నానేను అడ్డుపడి.

"నేను అదే అంటున్నాను, ఇదెలాగూ చదువుతారుగదా రాత్రి! ఐతేనేననుకున్నది వినండి! కావుందనుకుంటే సాయింత్రానికి రాసి తెచ్చేస్తాను. లేపోతే డైరెక్టర్ విశ్వనాధ్‌గారికి పర్సనల్‌గా తీసుకెళ్ళి ఇచ్చేస్తాను.-సినిమా పేరేంటంటే "వంటలాభరణం!"


మేము ఉలిక్కిపడ్డాం.

"వంటలాభరణమా?" ఆశ్చర్యంగా అడిగాడు జనార్దన్.


"అవును! చాలా వెరైయిటీ సబ్జెక్టులెండి! ఇంతవరకూ ఫిలింలాండ్‌లో ఎవరూ "టచ్" చేయలేదిది! కథేమిటంటే అనగనగా వంటలశాస్త్రి అనీ చాలా ఫేమస్ వంటగాడన్నమాట! ఓఊళ్ళో ఉంటాడు. ప్రాచీన భారతదేశ వంటకాలు అద్భుతంగా వండటం ఆయన ప్రత్యేకత! ఆయన తండ్రి, తాత అందరూ కూడా ఈ కళలో ఆరితేరినవారనే ప్రసిద్ధి ఉంది.

అంచేత తన జీవితం కూడా ప్రాచీన

భారత వంటకాలకే అంకితం చేసేస్తూం టాడు పెద్ద ఎత్తున!
ఆయన వంటకాలు-ముఖ్యంగాకాకరకాయ వేపుడు-ఓ పెళ్లిలో తిన్న మహానర్తకి మహేశ్వరి ఆ అద్భుతమైన రుచి భరించలేక ఆయన ప్రేమలో పడిపోతుంది. ఆయన కాకరకాయ వేపుతున్నప్పటి ఫోటో రహస్యంగా తీసి తన పడగ్గదిలో పెట్టుకుని పూజలు చేస్తూంటుంది. అంతే కాదు! ఆయనెవరింట్లో, పెళ్ళికి వంటలు చేస్తున్నా తను ఆహ్వానం లేకపోయినా ఆ ఇంటికి వెళ్లి పంక్తిలో కూర్చుని భోజనం చేసేయటం అలవాటయిపోయింది.
ఓ పెళ్లిలో వంటలశాస్త్రిగారు కాకరకాయ వేపుడు చేస్తూ, తన్మయత్వంతో కళ్లు మూసుకుని "కాకరా! లేత శరీరా" అని పాడుతూంటే మహేశ్వరి చాటునుంచీ ఆ కూరనే చూస్తూ, నోట్లో లాలాజలం ప్రవహిస్తుండగా స్పృహ తప్పుతుంది కళ్లు తెరచి చూసేసరికి ఆ పెళ్లి ఇంటి జమీందారు పడగ్గదిలో ఉంటుంది!
"ఏదీ కారక కూర?" అంటుందామె ఖంగారుగా.
"నన్ను క్షమించు! ఆ రుచి భరించలేక అంతా తినేశాను" అంటాడతను బ్రేవ్‌మని తేన్చుతూ!
ఆమెకు కోపం ఆగదు.
"ఛీ నీచుడా! నా శీలం పోయినా భరించేదాన్ని! కాని కాకరకాయ వేపుడు అంతా తినేస్తావా?" అంటూ అతనిని రేప్‌చేసి గాజుముక్కలతో మర్డరు చేసేస్తుంది. ఆ రక్తపు చేతులతోనే వంటలశాస్త్రి ఇంటికి పరుగుతో వెళ్ళి అతని కాళ్ళమీద పడిపోయి ఏడ్చేస్తుంది
"స్వామీ నా శరీరం, మనసూ-అంతా కాకర వేపుడుతో నిండిపోయివుంది!" అంటుంది. వంటలశాస్త్రి తను ఇంట్లో తయారు చేసుకున్న "కాకరకూర" పార్శిల్ తీసి ఆమె కిచ్చి దీవించిపంపాడు
ఇదిలా ఉండగా హఠాత్తుగా భారతదేశ ప్రాచీన వంటకాలకు గిరాకీపడిపోతుంది. ఎక్కడ చూసినా పాశ్చాత్యవంటకాలూ, చైనీస్ వంటకాలకూ డిమాండ్ పెరిగిపోతుంది. ప్రతి సందులోనూ ఓ చైనీస్ హోటల్ వెలుస్తుంది. ప్రజలంతా ఆ హోటళ్ళ ముందు 'క్యూ'లు కట్టి భోజనాలు చేస్తూ టారు.
వంటలశాస్త్రి విచారంగా కూరగాయల మార్కెట్ అంతా కలియ తిరుగుతూ లేత లేత కూరగాయలన్నీ చేత్తో తడుముతూ, స్పర్శిస్తూ, తన్మయత్వంతో "దొరకునా ఇటువంటి కాకర" అని పాడుతూంటాడు.
ఆయన దగ్గర ప్రాచీన భారత పాకశాస్త్రంలో తర్ఫీదుపొందుతున్న ఆయన కూతురు ఇంట్లోనే రకరకాల వంటకాలు చేస్తూ, ఉప్పు, కారాలు సరిపోయినాయో లేదోనని పక్కింటి భీమారావ్‌కి రుచి



"నేనీ మధ్య కథలూ, నవలలూ రాస్తున్నాను తెలుసా?" అడిగాడు సాంబశివరావు.
"నిజంగానా. ఏమయినా అమ్మావా మరి?"
"ఓ. నా వాచీ అమ్మేశాను-"



చూపిస్తూ టుంది. అతను ఆకూరల రుచికి ఆమె ప్రేమలో పడిపోతాడు.

ఇద్దరూ "సామజ కూర కమ్మనా!" అని రోజూ డ్యూయేట్ పాడుతూంటారు. ఆపాట ఆఖరయే సమయంలో వంటల శాస్త్రి ఇంటికొస్తాడు. స్టౌమీద కూర కావలసిన దానికంటె ఎక్కువగా వేగుతూండటం చూసి కోపంతో" చాలదా?'' అని అరుస్తాడు. పాట ఠక్కున ఆగిపోతుంది. ఆమె స్టౌ దగ్గరకు పరుగెడుతుంది.

అతను భీమారావ్‌ని పిలిచి''ఎవర్నువ్వు'' అనడుగుతాడు.

"నాపేరు భీమారావండీ!" భయంగా చెప్పాడతను.

"నీకే కూరలంటే ఇష్టం?"

''మీ అమ్మాయి వండిన కూరలేమయినా తెగ ఇష్టమండీ! పాతికేళ్ళు వాటినలా ఫ్రిజ్‌లో దాచుకుని రోజూ కొంచెం కొంచెం తింటూ జీవితం గడిపేయాలని నా కోరికండీ! కానీ ఫ్రిజ్‌కొనే ఆర్థిక స్తోమతు లేదుకదండీ! అందుకని అమ్మాయిని పెళ్ళిచేసుకోవాలని...కోరికన్నమాటండీ!"

వంటలశాస్త్రి శాంతించాడు.

"అయితే ఒకవేళ నీకు చైనీస్ నూడిల్స్ అంటే ఇష్టం లేదుకదా!"

"అబ్బే-అదంటే అసలు పడదండీ!"

"హాం బెర్గర్స్, హాట్ డాగ్స్-కోల్డ్ డాగ్స్ - చైనీస్ డ్రాగన్ ఫ్రై, చైనీస్ ఫ్రైడ్ రైస్-ఇంకా ఇతర పాశ్చాత్య, చైనీస్‌వంటకాల మాటేమిటి? తింటావా"

"వాటిపేరు తల్చుకుంటేనే వాంతులవుతాయండీ!"

వంటలశాస్త్రికి సంతృప్తి కలిగింది. ఇద్దరికీ పెళ్ళిచేసేశాడు అక్కడికక్కడే.

ఆ తరువాత ఆయన డిమాండ్ మరీ పడిపోయింది. పూట గడవటం కూడా కష్టమయిపోతుంది. ఆయన ఇంటి కెదురుగ్గా ఉన్న ఇంట్లో స్టూడెంట్స్ కొందరు పాశ్చాత్యదేశాల వంటకాలు చేయించుకుని కిటికీలోనుంచి శాస్త్రిగారికి చూపిస్తూ మహారంజుగా తినటం చూచి శాస్త్రిగారికి వళ్లు మండిపోయింది. చరచరా ఆ స్టూడెంట్స్ గదిలో కెళ్లి "అజ్ఞానులారా! మన ప్రాచీన వంటకాల లోని రుచి తెలీక అర్థమైన పాశ్చాత్య గడ్డినీ మెచ్చుకుంటున్నారా? వాళ్ళు లక్ష రకాల మషాలాలు, ఎసెన్స్‌లు, చెత్త చెదారం వేస్తేగాని వాటికీ రుచి రామరా! కానీ అవేమీ లేకుండా నేను మన సంప్రదాయం ప్రకారం మిక్స్డ్ వెజిటబుల్ కర్రీ చేస్తాను. వాటి బాబులాగా ఉంటాయ్! చూడండి" అంటూ అప్పటి కప్పుడే ఆ గదిలో ఉన్న కూరగాయలతో మిక్స్డ్ విజిటబుల్ కర్రీ చేసేస్తాడు. దాని వాసనకే సగం మందికి మతిపోతుంది. మిగతా సగం మందికి రుచి చూశాక మతిపోతుంది. అందరూ కలిసి ఆయన కాళ్ళమీద పడిపోతారు.

శాస్త్రి ఆనందంగా వారిని దీవించి ఇంటి కొచ్చేస్తాడు. రోజురోజుకీ ప్రాచీనభారత పాకశాస్త్రం అంతరించి పోతూండటం చూచి దిగులుతో.

"ఓంకాయ- బీరకాయ-అప్పడాల పప్పు లుసులే—
వంటలాభరణమూ!
వంటలాభరణమూ" అని పాడుకో సాగాడు.

పాట అయేసరికి ఓ వ్యక్తి కారు దిగి ఇంట్లో కొస్తాడు.

"నా పేరు రాంకిషన్ రాథోడ్ అంటారండీ! మా కొత్త నైన్‌స్టార్ హోటల్లో మీరు కాటరింగ్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తారేమోనన ఆశతో వచ్చాను. మీ జీతం స్కేల్ 50000 10,0000, 500000000.
అదిగాక కారూ, కుక్క పిల్లా ఎ.సి. ఇల్లూ ఉచితం"

వంటలశాస్త్రి నవ్వుతాడు.


"చైనీస్ వంటకాలూ, పాశ్చాత్య వంటకాలూ, మరియు ఇతర విదేశీ వంటకాలూ నేను వండను రాంకిషన్ రాథోడ్ ఆ వండే నాకు ఇష్టం లేదు..."

"అబ్బే! మా యజమానికి కావలసినవి అవి కావండీ! ప్రాచీన యుగంనాటి భారత పాకకళ! మా హోటల్ పేరే మిటో మీకు తెలీదనుకుంటాను."

"ఏమిటి?"

"పేదరాశి పెద్దమ్మ! మీరు తప్పక అంగీకరిస్తారనే నమ్మకంతోనే మా యజమాని ఈ హోటల్ ప్రారంభించారు. మన భారత ప్రాచీన వంటకాల ఔన్నత్యాన్ని ప్రపంచమంతా తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈహోటల్ తెరచారు."

వంటలశాస్త్రి ఆనందంతో రాంకిషన్



"మీ శ్రీవారు నిద్రలో గురక పెడతారా?"
"ఏమోనే! పెళ్ళయి వారమేగా అయింది.. అప్పుడే ఎలా తెలుస్తుంది?"

రాథోడ్‌ని పట్టుకుని బావురుమనిఏడ్చాడు "మళ్ళీ మనదేశంలో బీరగాయలూ వెలమదొరలనాటి దోసకాయ పచ్చడీ, రెడ్డిరాజుల కాలంనాటి ముల్లంగి పెరుగు పచ్చడీ: కాకతీయ ప్రభువుల కాలంనాటి గుమ్మడి పప్పులుసూ, శ్రీకృష్ణదేవ రాయల కాలంనాటి బీరకాయా శెనగ పప్పుకూరా, రాజరాజనరేంద్రుని ఆస్థాన గుత్తివంకాయకూరా, ఇవన్నీ ప్రజలు వండుకునే రోజొస్తుందంటారా బాబూ?" అనడిగారు దగ్గుతూ!

"తప్పకుండా వస్తుందండీ! మీరుదగ్గ కండి!" అన్నాడు రాథోడ్.

అప్పటికప్పుడే ఎ.సి. కార్లో అందరూ ఢిల్లీ చేరుకున్నారు

ఆ నైన్‌స్టార్ హోటల్‌ని చూస్తూనే వంటలశాస్త్రి పొంగిపోయాడు. ప్రారంభోత్సవం రోజున తన ఆధ్వర్యంలో. నూటనాలుగు రకాల ప్రాచీన భారత వంటకాలు చేయించాడు. కాకరకాయ వేపుడు మాత్రం తనే స్వయంగా అతిథులందరి ముందూ తయారుచేయసాగాడు. మధ్యమధ్యలో దేశంలోని ప్రముఖులందరూ, (మంత్రులూ, గవర్నర్లూ, ప్రెసిడెంటూ, ప్రధానమంత్రీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ-) ఆ వంటకాల రుచిచూస్తూ "ఓ.... సూపర్బ్ టెక్నిక్స్‌యార్." అని శాస్త్రి భుజంతట్టసాగారు. కొంతమంది ఆ అమోఘమైన రుచికి కదిలిపోయి-ఆనందం భరించలేక మందుకొట్టేసి వంటల శాస్త్రిని కౌగలించుకుని బావురుమని ఏడ్చేశారు.

"మీరు లేకపోతే మా అందరికీ మన వంకాల విలువతెలిసేదేకాదు" అన్నారు.

"ఇంతకూ ఈ ప్రాచీన వంటకాలమీద ఇంత అభిమానం చూపుతోన్న ఈనైన్ స్టార్ హోటల్ ప్రొప్రయిటర్ ఎవరు బాబూ?" అనడిగారు వంటలశాస్త్రి గారు కాకరకాయ వేపుతూనే. అంతలోనే హఠాతుగా ఆయనకు గుండెనొప్పి వచ్చేసింది. బాధతో విల విల లాడుతూనే కూర పూర్తి చేయటానికి ప్రయత్నించసాగారు.

"ఇదుగో బాబూ! వీరే ఈ హోటల్ యజమానురాలుగారు" అంటూ దూరంగా వస్తోన్న మహేశ్వరిని చూపించాడు రాంకిషన్ రాథోడ్.

ఆమెను చూసేసరికి అప్రయత్నంగా ఆయన నోటివెంబడి "ఓంకాయ – బీర కాయ అప్పడాల పప్పులుసులే.
వంటలాభరణమూ–"
అన్న పాట వెలువడింది.

అందరూ వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో నిశ్శబ్దంగా వినసాగారు పాట. మహేశ్వరి నెమ్మదిగా నడుస్తూ ఆయన దగ్గర కొస్తోంది. హఠాత్తుగా ఆమె కూడా ఏదో జబ్బు ముంచు కొచ్చేసి కిందపడిపోయింది. కానీ చనిపోకుండా అలాగే శరీరాన్ని నేల మీద ఈడుస్తూ శాస్త్రివేపు పాకసాగింది. వంటలశాస్త్రికి గుండెనొప్పి కూడా ఎక్కువయిపోయిందిగానీ కాకరకాయ కూర వేపడం ఆగలేదు.

"బాబూ అంబులెన్స్ వచ్చింది! డాక్టర్ దగ్గరకెళాం పదండి" అన్న రాంకిషన్ రాథోడ్‌ని తన చేతిలోని "అపకా" తో నెత్తిమీద కొట్టాడు.

"తుచ్ఛుడా! మాకు కాకరకాయ వేపుడు కంటె ప్రాణాలు ఎక్కువ కావురా! ఇది పూర్తయేవరకూ నాకే వైద్య సహాయం అక్కరలేదు!" అన్నాడు కోపంగా.

ఓ పక్క ఎక్కువయిపోతున్న గుండె నొప్పి-

మరోపక్క నెమ్మదిగా పాములా పాకి బాధతో గిలగిల కొట్టుకుంటూ కాకర కూర రుచి చూడడానికి వస్తున్న మహేశ్వరీ-

చివరకు కూరకు తుది మెరుగులు దిద్దకుండానే వంటలశాస్త్రి కింద పడిపోయాడు.

"మహేశ్వరీ! నీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలీటంలేదు. మన ప్రాచీన వంటకాల కోసం, ముఖ్యంగా ఈ కాకరకాయ వేపుడు-ప్రాశస్త్యం కోసమే నవ్వీనైన్ స్టార్ హోటల్ కట్టించావని నాకు తెలీదు. నా కోరిక తీరింది మహేశ్వరీ! నా కిప్పుడు ఎంతో ఆనందంగా ఉంది! అయితే ఈ కాకరకాయ వేపుడుకి తుది మెరుగులు దిద్దలేకపోయానన్నదే బాధగా ఉంది..." అంటూండగానే హల్లో ఓ మూలనుంచీ ఓ పెద్ద అపక పట్టుకుని ఓ ఎనిమిదేళ్ళ కుర్రాడు గట్టిగా "ఓంకాయ-బీరకాయ—అప్పడాల పప్పు ఖుసులే! వంటలాభరణమూ-"

అని పాడుతూ వేదికమీద కొచ్చేశాడు.

"వీడెవరనుకుంటున్నారు? నా కొడుకే నండీ! ఈ ప్రాచీనకళ మీతోనే అంతరించి పోగూడదని మీకు తెలీకుండా, కనబడకుండా, పనిచేస్తూ మీరు చేసే వంటకాల పద్ధతులన్నీ వీడు నేర్చుకున్నాడు. కనుక మీరిక చచ్చిపోండి! కాకరకాయ తుది మెరుగుల సంగతి వీడు చూచుకుంటాడు-" అంది మహేశ్వరి. వంటలశాస్త్రి ఆ కుర్రాడి తల ప్రేమగా నిమిరి వాడి చెవిలో వంటల రహస్యం ఉపదేసించి చచ్చిపోతాడు. అయన కాళ్ళదగ్గరే మహేశ్వరికూడా ప్రాణాలు విడుస్తుంది. ఆ కుర్రాడు కాకరకాయ వేపుతూంటాడు.

ఇక్కడ "ఈ పాకకళకు అంతంలేదు" అన్న అక్షరాలు తెరమీద నెమ్మదిగా వస్తాయన్నమాట!"

"ఎలావుందిసార్ కథ?"

"చాలా బావుంది. కదుటోయ్ జనార్దన్" అని పక్కకు తిరిగిచూస్తే అక్కడ జనార్దన్ కనిపించలేదు.

"అరె! జనార్దన్ గారెప్పుడెళ్ళిపోయారో తెలీదే! ఆయనింటికి వెళ్ళి ఆయవ ఇక్కడ విన్నది కాక మిగతాకథచెప్పి-సాయింత్రానికి రాసుకొస్తాను-" అన్నాడు చంద్ర కాంత్ ఛటోపాధ్యాయ్.

నేను అయోమయంగా తలూపాను.

హఠాత్తుగా బయటినుంచి కేకలు వినిపించసాగినయ్. ఉలిక్కిపడి లేచి బయటికొచ్చాను. దూరంగా కొంత మంది కుర్రాళ్ళు ఏవో నినాదాలుచేస్తూ వస్తున్నారు. నా గుండెలు వేగంగా కొట్టుకున్నాయ్.

"కొంపదీసి బైఎలక్షన్ కాదుగదా?"

(సశేషం)

సస్పెన్స్

అంతే —సారీ ఇక్కడ కూడా చోటు లేదు 16వ పేజీ చూడండి.

జలుబు లక్షణాలలో మిమ్మల్ని చికాకు పెడుతూన్నది ఏది?




జలుబూ, రొంపావల్ల వచ్చే అస్వస్థతలన్నిటి కోసం తీసుకోండి

డబుల్ పవర్
విక్స్ ఏక్షన్-500

జలుబు పట్టిందంటే ఒకటి కాదు పది చికాకులు, మీరిక నీరస పడిపోతారు. డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 ఒక్క మాత్రలో, ప్రభావంగల, జలుబునుండి ఉపశమనం యిచ్చే పదార్థాలన్నీ కలిసి వున్నాయి. మీకు పట్టిన జలుబునుండి ఉపశమనం యిస్తూనే, మీరిక మునపటిలాగే చురుకుగా వుండగలుగుతారు. డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 లోగల అద్వితీయమైన 4-రకాల చర్య. రొంపా, జలుబూ, దాని లక్షణాలన్నిటినుండీ సత్వరంగా, ప్రభావపూరితమైన ఉపశమనాన్నిస్తుంది.

1. జలుబువల్ల వచ్చే తలనొప్పి, వంటినొప్పి నుండి ఉపశమనం.
2. ముక్కు దిబ్బడ వెయ్యడంనుండి ఉపశమనం.
3. గొంతు గరగర లాడటం, గొంతు నొప్పినుండి ఉపశమనం.
4. జలుబువల్ల వచ్చే జ్వరమూ మరియు ఫ్లూని అదుపులో పెడుతుంది.




డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 జలుబునుంచి ఉపశమనం యిస్తూనే మిమ్మల్ని చురుకుగా ఉంచుతుంది.

RHL-42 TEL

పెమ్మరాజు సంధ్యారాణి

కన్యా - కల - కౌగిలి



కాలాన్ని దూరాన్ని మింగుతూ ముందుకు దూసుకుపోతోంది రైలు. దాంట్లో ప్రయాణం చేస్తున్న ప్రవీణ్ మనసు అంతకు కొన్ని రెట్ల వేగంతో గతంలోకి దూసుకుపోయి విహరించ సాగింది.

సరిగ్గా ఆరు నెలల క్రితం ఇదే రైలులో ప్రయాణంచేసి అన్నయ్యా వాళ్ళింటికి తిలారు వెళ్ళాడు ఆవూరు వెళ్ళడం అదే మొదటిసారి అన్నయ్య స్టేషన్ మాస్టర్ కావడంతో బండి దిగేసరికి ప్లాట్ ఫారమ్ మీదే ఎదురొచ్చాడు.

తను డ్యూటీలో ఉండడంతో ఓ పోర్ట ర్నిచ్చి ఇంటికి పంపాడు. నిరుద్యోగ పర్వంతో బరువుగా వెళ్ళదీస్తున్న రోజు లవి! కేవలం మెంటల్ రిలీఫ్ కోసమే అక్కడికి వెళ్ళాడు తను.

వదినకి తనంటే ఎంతో అభిమానం. హఠాత్తుగా దిగిన తనని చూడగానే నానా హడావిడీ చేసింది. ఏవేవోచేసి సుష్టుగా భోజనం పెట్టింది. బాగా తినడంవల్ల, ప్రయాణ బడలికవల్ల భోంచేయగానే మంచి నిద్ర పట్టింది

"అక్కయ్యా...అక్కయ్యా...." అరుపులతో మళ్ళీ హటాత్తుగా మెళుకువవచ్చింది లోపలికి చెంగున లేడిలా దూసుకొస్తున్న లేడీకాస్తా తన్ను చూడగానే తక్కున ఆగిపోయింది. ఆమెని చూడగానే తన బద్ధకం పూర్తిగా వదిలిపోయింది. చటుక్కునలేచి కూర్చున్నాడు.

"వదిన వంటింట్లో వున్నట్లుంది లోపలికి వెళ్ళండ"ని వెనక్కి తిరిగి వెళ్ళిపోబోతున్న ఆ మెరుపు తీగని వుద్దేశించి అన్నాడు తను.

"మళ్ళీవస్తాలెండి...."మెరుపులాగ మెరిసి నట్లే మెరిసి మాయమైపోయింది.

"లేచావా...నీకోసమేచూస్తున్నాను..." రెండు ప్లేట్లలో కారబ్బూంది, లడ్డు పెట్టుకుని వదిన వచ్చింది.

"అబ్బ....టిఫినా...." నసిగాడు తను.

"నువ్వెంతసేపు పడుకున్నాననుకుంటు న్నావ్! రెండు గంటలు దాటింది. తిన్న అన్నం అరిగిపోయే వుంటుంది. మొహం కడుక్కురా. టిఫిన్ చేద్దువుగాని" పక్కనే టీపాయ్‌ని మధ్యలోకి లాగి టిఫిన్ ప్లేట్లని దానిమీద పెట్టింది వదిన.

"ఇంతకు ముందే ఎవరో అమ్మాయి వచ్చింది వదినా-'అక్కా' అనుకుంటూ. నన్ను చూడగానే జడుసుకుని పారి పోయింది...." చిన్నగా నవ్వాడు తను

"ఓహో కన్య వచ్చిందా? మరేం ఫర్లేదు గానీ నువ్వుముందు మొహం కడుక్కొని రా"

మొదటి చూపులోనే అంతగా తనని ఆ కట్టుకున్న ఆపిల్ల వివరాల్ని సేకరించడ మెలా అని ఆలోచించుకుంటూనే మొహం కడుక్కొ వచ్చాడు. టిఫిన్ తింటూ నెమ్మదిగా వదిన దగ్గర విషయాన్ని కదిలించాడు.

"పక్కింటి వాళ్ళ అమ్మాయిలే. టెన్త్ పోవడంతో చదువాపేసింది. అప్పు డప్పుడూ పుస్తకాలకోసం కబుర్లకోసం వచ్చిపోతుంటుంది. వాగుడుకాయ"వదిన అంది.

"మరి నేను లోపలికి వెళ్ళమని చెబు తున్నా ఆలా పారిపోయిందే!" అమాయ కంగా అడిగాడతను.

"ఎంత వాగుడుకాయ అయితే మాత్రం పరాయి మగాణ్ణిచూస్తే సిగ్గు పడదా ఏమిటి?" ఫక్కున నవ్వింది వదిన.

తను ఆమెకి పరాయి మగాడా! భరించ లేకపోయిడామాటని. సాధ్యమైనంత త్వరలోనే ఆమెకిదగ్గర కావాలని అప్పుడే నిర్ణయించుకున్నాడు తను.

అందుకే కాసేపుండి మళ్ళీవచి న ఆమెతో వదినతోపాటు తనూ కబుర్లలోకి దిగాడు. అరగంటలో ఎంతో చనువుగా మాట్లాడ డం మొదలు పెట్టింది ఆమె.

నవ్వుతుంటే అమె అందం మరింత విజృంభించేది. అలా చూస్తున్నప్పుడల్లా ఆ అందాన్నంతటినీ సొంతం చేసుకోవా లనే తపన తనలో పెరిగిపోతుండేది.

ఆరోజు తనకి బాగాగుర్తు. ఇప్పుడేకాదు. ఎప్పుడూ మరచిపోలేడు

అన్నయ్య డ్యూటీలో వుంటే కలుసు కుందామని స్టేషన్‌కి బయల్దేరాడు తను. గేటు దగ్గర ఎదురొచ్చింది కన్య!

ఆమెని పలకరిస్తూ పక్కనున్న గులాబీ పువ్వుని కోసాడు తను.

"అరె... పువ్వుని కొసేసారా? తనకి పువ్వులంటే ఎంత ఇష్టమయినా గులాబీ పూలని చెట్లనుంచీ కొయ్యదు అక్కయ్య. మన తలలోకన్నా ఆచెట్లకుండేనే అవి అందంగా ఉంటాయి అంటుంది" అంది చిన్నగా నవ్వుతూ కన్య.

నవ్వితే అమె బుగ్గలు సొట్టలుపడతాయి. కళ్ళు చిన్నవై కన్పిస్తాయి. ముక్కుపుటాలు కదులతూమురిపిస్తుంది. విజృంభించిన ఆ అందాన్నిచూస్తూ భరించలేక పోయాడు తను. చేతిలో వున్నా గులాబీ పువ్వు నలిగిపోయింది

"అదేమిటి ఆ పువ్వుని అలా నలిపిపారేస్తున్నారు!" మరింత చిలిపిగా మళ్ళీ నవ్వింది.

లాభంలేదు. తను మరికొంతసేపు అక్కడ నిలబడితే ఆమెనేం చేస్తాడో తనకే తెలీదు. చేతిలో నలిగిపోయిన పువ్వుని కింద పారేసి "మళ్ళీ వస్తా అన్నయ్య దగ్గరికి వెళ్ళి" అని ముందుకు సాగిపోయాడు తను.

వెళ్ళాడన్న మాటేగాని అన్నయ్య దగ్గర కూర్చోలేకపోయాడు. కాసేపు కూర్చు న్నాననిపించి తిరిగి ఇంటికి బయల్దేరాడు.

మళ్ళీ సరిగ్గా గేటుదగ్గరే కన్య ఎదురొచ్చింది. పలకరింపుగా చిన్న నవ్వునవ్వి వాళ్ళింటివేపు కదిలింది.


వెనకనుంచీ కనిపిస్తున్న ఆమె జడలో వున్న గులాబీని చూసి వులిక్కిపడ్డాడు తను. ఇందాక తను నలిపి కింద పారేసిన పువ్వు అది

తను నలిపి కింద పారేసిన పువ్వుని కన్య భద్రంగా తన తల్లో పెట్టుకుంది. అంటే ఆమె తనని ప్రేమిస్తోందన్న మాట! వుబ్బి తబ్బిబ్బయిపోయాడు తను

ఏదో ఒక పనిమీద కన్య వదిన దగ్గరకి రోజుకి అయిదారు సార్లయినా వచ్చేది. వచ్చినప్పుడల్లా వదినతో కన్నా తన తోనే ఎక్కువగా మాట్లాడేది. నాలుగు రోజుల్లో తామిద్దరి మధ్యా ఎంతో అను బంధం పెనవేసుకుపోయింది.

"బాబూ! కొద్దిగా పక్కకి జరుగుతావా" ఎవరో అడగటంతో ఆలోచనల్లోంచి బయటపడి విసుగ్గా అటు చూసాడు ప్రవీణ్.

కొద్దిగా పక్కకి జరుగుతే కూర్చుంటా నన్నట్లు ఓ పాసింజరు నిలబడున్నాడు. ప్రవీణ్‌కి చిరాకేసింది. అయిష్టంగానే కొద్దిగా పక్కకి జరిగి అతను కూర్చో డానికి చోటిచ్చాడు.



అతనివంక చూస్తే ఎక్కడ కబుర్లు మొదలుపెడతాడోననే భయంతో కళ్ళు మూసుకుని మళ్ళీ గతంలోకి జారిపోయాడు.

ఆరోజు తను మార్నింగ్ షో సినిమాకి వెళ్ళి వచ్చాడు. జోరున వాన కురుస్తోంది, ఇంటికి తాళం వేసుంది.

అన్నయ్య డ్యూటీకి వెళ్ళుంటాడు. 'వదిన ఎక్కడికి వెళ్ళిందబ్బా!?' ఆలోచిస్తూ వాకిట్లో నిలబడ్డాడు తను వర్షంలో తడుస్తూనే.

"ఏమండీ..." కేక వినిపించి కన్య వాళ్ళింటివేపు చూసాడు.

వాళ్ళ గుమ్మంలో నిలబడి రమ్మన్నట్లు చేతితోనే సైగ చేసింది కన్య.

గబగబా అటు వెళ్ళాడు తను.

"రండి.... తమ్ముడికి బావుండకపోతే అమ్మ, అక్కయ్య కలిసి హాస్పిటల్ కి వెళ్ళారు. మీరు వస్తే ఇమ్మని తాళంచెవి ఇచ్చారు" తాళం చెవిని అందిస్తూ చెప్పింది కన్య.

వర్షంలో పూర్తిగా తడిసిపోయాడు తను. తన చేతికి ఆమె చెయ్యి తగలగానే నరాలు జివ్వున లాగాయి.


"అరె వణికిపోతున్నారు... తుడుచుకోడానికి తుండు ఇస్తాను ఆగండి" నవ్విందామె.

నవ్వుతుంటే ఆమె అందం మళ్ళీ విజృంభించింది. తనలో వేడి ఒక్కసారి వెల్లువలా ప్రవహించినట్లనిపించింది. అలాగే ఆమె చేతిని పట్టుకుని సుతిమెత్తగా నొక్కాడు.

సిగ్గుతో నవ్విందామె. గర్వంతో తన ఛాతి పొంగిపోయింది.

"అమ్మా వాళ్ళు ఇప్పుడే వెళ్ళారు. వాళ్ళు రావడానికి టైము పట్టొచ్చు." మునిపంట కింది పెదవిని నొక్కుతూ క్రీగంట తనని చూస్తూ అంది.

తనకి పూర్తిగా పరిస్థితి అర్థమైపోయింది! ఆమె అంటే తనెంత ఇష్టపడుతున్నాడో తనంటే ఆమె అంతే ఇష్టపడుతోంది. ఇప్పుడు తనేమి చేసినా ఆమె అభ్యంతర



ఓ క్రిస్టోఫర్‌గారు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న వాళ్ళబ్బాయికి బైబుల్ పంపించాలని పోస్టాఫీస్ కెళ్ళారు.
పోస్టల్ గుమాస్తా ఆ పార్శిల్ చూచి "ఇందులో విరిగిపోగల వస్తువులేమయినా ఉన్నాయా?" అనడిగాడు అనుమానంగా.
"ఆ టెన్ కమాండ్‌మెంట్స్ మాత్రమే కొంచెం డౌట్‌స్సర్!" అన్నారు క్రిస్టోఫర్‌గారు

పెట్టడం. చొరవ తీసుకోవడమే చాలు!
బయట వర్షం, ఎదురుగా ఇష్టపడ్డ పడుచు కన్య!
రెండడుగులు ముందుకు వేసాడు తను. ఆమె ఒక్క అడుగు కూడా వెనక్కి వెయ్యలేదు.
ఇద్దరిమధ్యా దూరం లేదు
"అటు చూడండి..." తలుపు వేపు చూపిస్తూ నవ్విందామె.
తలుపు వేసేయమంటోంది! గ్రీన్ సిగ్నల్!
చటుక్కున వెనక్కి తిరిగాడు తను. అక్కడనించీ చూస్తుంటే అన్నయ్య వాళ్ళ ఇల్లు స్పష్టంగా కనిపిస్తోంది.
ఆ ఇంటిని చూడగానే వదిన గుర్తొచ్చింది అన్నయ్య కంటిముందు మెదిలాడు
ఆ రోజు ఉదయమే తనకి వుద్యోగం వచ్చినట్లు నాన్నగారిచ్చిన టెలిగ్రామ్ అందింది. ఇవాళో, రేపో తను వెళ్ళిపోతాడు. వెళ్ళిపోయిన తర్వాత ఈ విషయం పొరబాటున బయటికి పొక్కితే? అభిమానంగా చూసే అన్నయ్య వదినల మొహం తను చూడగలడా మళ్ళీ? అందరూ వాళ్ళని నానా మాటలు అంటారు.
ఊహూఁ...తనవల్ల వాళ్ళకావరిస్థితిరాకూడదు. చటుక్కున వెనక్కి తిరిగాడు తను.
ఎదురుగా కన్య!
ఆమె కళ్ళలో కోరిక!
ఒక్క క్షణం తనలోనూ మార్పు వచ్చింది. అయినా బలవంతాన తమాయించుకున్నాడు.
ఈ ఒక్క క్షణం తాను తొందరపడ్డారంటే మరెన్నో క్షణాలు బాధపడాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో కూడా అవకాశం జారవిడిచిన తన మంచితనాన్ని కన్య జీవితాంతం గుర్తుంచుకుంటుంది.
అంతే! అక్కణ్నించి గబగబా ఇవతలికి వచ్చేసాడు. ఆరోజల్లా కన్య కనిపించలేదు. మర్నాడు వూరెళ్ళేప్పుడు కూడా ఆమె కోసం వెదికాడు తను. కనిపించలేదు. తనకి చెప్పమని వదినకి చెప్పివచ్చేసాడు.
ఇన్నిరోజులనుంచీ శారీరకంగా తను కన్యకి దూరంగా వున్నాడుగానీ మానసికంగా ఆమె కెప్పుడూ దూరం కాలేదు. అందుకే వుద్యోగం పర్మనెంట్ అయినట్లు ఆర్డరు రాగానే పెళ్ళి ప్రసక్తి తీసుకురావాలని నిశ్చయించుకున్నాడు. పెద్దలద్వారా ఆ విషయాల్ని కదిలించే ముందు మరోసారి కన్యని కలిసి ఆమెతో మాట్లాడాలనిపించింది. అందుకే బలవంతాన రెండ్రోజులు శలవుతీసుకుని బయల్దేరాడు.
గట్టికుదుపుతో రైలాగింది.
తిలారు!

బ్రీఫ్ కేసందుకుని కిందకు దిగాడు ప్రవీణ్. అన్నయ్య ప్లాట్‌ఫారమ్ మీద కనిపిస్తాడని చూసాడు. డ్యూటీలో లేనట్లున్నాడు. ఇంటివేపు బయల్దేరాడు.

హఠాత్తుగా దిగిన అతన్ని చూస్తూనే ముందు వాళ్ళిద్దరూ ఆశ్చర్యపడ్డా తర్వాత ఆనందపడ్డారు. కుశలప్రశ్నలయ్యాయి. ప్రవీణ్ కళ్లు మాత్రం కన్య అటువస్తుందేమోనని ఆత్రంగా వెదకసాగాయి. వచ్చి గంటదాటినా ఆమె జాడలేదు

ఇక వుండబట్టలేక "వదినా! కన్య కనిపించడంలేదే! వూళ్లో లేదా!" అడిగాడు.

"ఇంకెక్కడి కన్య అయ్యా...ఆపిల్లకి చదువు అబ్బనప్పుడు పెళ్ళి చెయ్యాల్సింది. ఆర్థిక పరిస్థితుల కారణంతో తల్లిదండ్రులు అశ్రద్ధ చేశారు... మొగాణ్ని చూస్తే చాలు ఆ పిల్ల పరిస్థితి ఆ పిల్లకే అర్థంగాదు. క్రిందటిసారి నువ్వొచ్చినప్పుడు కూడా చూసావా- నిముషనిముషానికి ఏదో పనిమీదవచ్చేది. నాకోసం కాదు. నీకోసం- ఆ విషయం అటు పక్కింటికి చుట్టపుచూపుగా చూడ వచ్చినకుర్రాడితో లేచి పోయిన తర్వాత గాని నా కర్థంకాలేదు..."

ప్రవీణ్ షాక్ తిన్నాడు ఆమె మాటలు అతనికి వినిపించడంలేదు. ఎందుకిలా జరిగింది? తనూహించింది ఏమిటి? జరిగింది ఏమిటి? చొరవ తీసుకోకుండా ఉండడాన్ని తక్కువ తనంకింద జమ కట్టిందా? అతని బుర్ర గిర్రనతిరిగింది. పక్కనేఉన్న కుర్చీలో కూలబడ్డాడు.

"ఈ చెత్త గోలంతా వాడికెందుకు, ముందు కాఫీ పట్టుకురా" భర్త ఆజ్ఞతో కన్య గురించి చెప్పడం ఆపి లోపలికి వెళ్ళిందామె- మరిది పరిస్థితి గ్రహించలేక

ఊపు

జి.నరసింహామూర్తి



టైపిస్టు కనకారావు ఏ క్షణాన జన్మించాడో గాని ఎప్పుడూ ఆ టైపు మిషన్ మీద పడి బాదుకోవడమే!

ఒక్కొక్కరి వృత్తి ధర్మం అలాంటిది మరి! ఎన్ని కోట్ల పేపర్లు టైపు చేశాడో యింత వరకూ యే కాలుక్యులేటరూ ప్రయత్నించ లేదు లెక్క కట్టడానికి. కిటకిటా, దబదబా బాదుతూనే ఉంటాడు! ఆయనగారిదో బాదుడు బతుకంటే సరిగా సరిపోతుంది.

క్లర్క్స్ ఫైళ్ళన్నీ అతని టేబుల్ మీద గుట్టలుగా పడేసినా వాటిని అలాగే పెం చేస్తాడుగాని తాకడు. అమాంతంగా ఏమొస్తుందో టకటకా క్లియర్ చేసి పారేస్తాడు ఎలక్ట్రానిక్ మిషన్‌లా.

టైప్ చెయ్యాల్సిన కాగితాలు కొండలుగ పెరిగిపోయినపుడు "ఏమయ్యా ఇలా రాసులుగా పోసి ఉంచుతావు మునిసిపాలిటీ చెత్త కుప్పల్లా-ఇవన్నీ ఎప్పుడు టైపు చేస్తావు?" అనడుగుతాడు హెడ్ క్లర్క్.

చార్జ్‌షీట్ ఇస్తానంటాడు వెంటనే అవ్వకపోతే.

అయినా సుఖంలేదు. అవలాగే ఉంటాయి అదనీ, ఇదనీ చిర్రుబుర్రులాడుతాడు హెడ్‌క్లర్క్.

ఏం చేసుకున్నా నాకు భయంలేదనట్టు మొండికేస్తాడు టైపిస్టు.

డిసిప్లెయిన్ యాక్షన్ ప్రారంభిస్తే పెద్ద తలనొప్పి వ్యవహారమని హెడ్ క్లర్క్ చూసీ చూడనట్టు ఊరుకుంటాడు.

కనకారావుకి అమాంతంగా యేమవుతుందో ఏంటో రాత్రి రెండు గంటలయినా టైపు మిషన్ దగ్గర్నుంచి లేవకుండా లేట్ అవర్స్ అయినా కేర్ చెయ్యక, అన్నపానాదులు మానేసి, అదే లోకం బాది బాది గుట్టలన్నీ క్లియర్ చేసేసి, తన టేబిల్ క్లియర్ చేసేసి వెళ్ళిపోతాడు. అదీ అతని తంతు.

ఆ టైపు చేసినవన్నీ చూసి హెడ్ క్లర్క్ మాయాబజార్ సినిమా గుర్తు చేసుకుని హాయిగా ఊపిరి పీల్చుకుంటాడు.

అదీ వ్యవహారం ఆఫీసులో.

మనిషన్న తర్వాత ప్రతివాడికీ ఏదో అర్జంటు ఉంటుంది.

కనకారావుకి అర్జంటు వ్యవహారమొకటి తగిలింది. అది కూడా భూమి పంపకాల గొడవాయె. స్వంత ఊర్లెళ్లి అదేదో సెటిల్ చేసుకోకపోతే వాటాలతతంగంలో ఇబ్బందులొస్తాయి. అతనికి సెలవు కావాలి. సెలవంటే కావాలిగాని అంత సులువుగా ఇచ్చేసే పెద్ద మనుషులెవరు? ప్రాపకం కావాలి. ఇన్‌ఫ్లుయన్స్ చేయాలి. కనకారావు హెడ్‌క్లర్క్ ప్రాపకంకోసం నాలుగు రోజులుగా సెలవు దరఖాస్తు పట్టుకు తిరిగాడు.

"ఆర్. యం. ఇనస్పెక్షన్ ఉండేలా

ఉంది. కుదర్దు" అంటూ టక్కున కట్ చేసి కనకారావు సెలవు దరఖాస్తు వేపు కన్నెత్తి చూడలేదు. అది రాక్‌లో తెల్ల మొహం వేసుకుచూస్తోంది.

కనకారావు హెడ్‌క్లర్క్‌ని బతిమాలాడు. కుటుంబ గొడవలన్నీ చెప్పుకొన్నాడు. రెండ్రోజులు సెలవుదొరక్కపోతే రెండు లక్షల ఆస్తికి తనవాళ్ళు ఎసరు పెట్టేస్తున్నారని సవినయంగా మనవి చేసుకున్నాడు.

హెడ్ క్లర్క్ హృదయం కరిగలేదు. అతడు సెలవు ధరఖాస్తుమీద రికమెండెడ్ అని రాయకపోతే ఆఫీసర్ పచ్చయింకు పెన్ను "యస్" గీయగలబలం పుంజుకోదు. అదిలేకపోతే తనకి గ్రాంట్ చేయాలని ఉన్నా దుస్సాధ్యం. ఎందుకంటే ఆఫీసు సూపర్‌వైజు చేస్తుంది నువ్వా నేనా అంటూ తనపర్సు చూపెడతాడు సర్వీసులో చాలా ఢక్కా ముక్కీలు తిన్న హెడ్‌క్లర్కు.

లీవ్‌లెటర్ సబ్మిట్ చేసి మూడ్రోజులైపోయింది.

దానికి అక్కడనుంచీ కదిలే ఖర్మలేదు. రిక్వెస్టు చేశాడు కనకారావు.

"ఐ డోంట్ కేర్. యూనియన్ లీడర్స్‌ని తీసుకొచ్చినా నా అభిప్రాయం మారదు, నీకు లీవు రికమెండ్ చేసేదిలేదు" కచ్చితంగా, ముక్కుసూటిగా, పెడసరిగా చెప్పేశాడు హెడ్‌క్లర్కు.

వెధవ ఉద్యోగం పోయినా ఫర్వాలేదు.



ఆబ్సెంట్ అయిపోతే?
అబ్బో యిప్పటికే రెండుసార్లు సస్పెండయ్యాడు పైగా చాలా చిల్లరుద్యోగాలు చేసింతర్వాత రికమెండేషన్‌మీద లంచంమీద కొట్టుకొచ్చిన ఉద్యోగం.

టైప్‌రైటర్‌లో కార్బన్ కాగితంలా నలిగిపోతోంది కనకారావు మనసు.

మంగళవారం పదిహేడో తారీకు.

కనకారావు పద్ధెనిమిదికల్లా ఊరు చేరుకోవాలి.

ఆవేళ హెడ్‌క్లర్కు బ్రాండ్ న్యూడ్రెస్ వేసుకొచ్చాడు. చాలా ట్రిమ్‌గా తయారయ్యాడు. అతనివయస్సు పది సంవత్సరాలు తగ్గినట్టుంది.చుట్టో, బీడీయోఉండే అతని నోట్లో ఆవేళ కాస్ట్లీ సిగరెట్ చాలా కాస్ట్లీగా కాలిపోతోంది.

సీటులో కూర్చొని సిగరెట్ రింగ్ వదిలేడు

పెండింగు కాగితాల్లోంచి కనకారావు లీవ్‌లెటర్ చిర్రన లాగాడు.

వెనకా ముందూ, పైనా కిందా చూడకుండా 'లీవ్ రకమెండెడ్' అని రాసేసి కనకారావుని పిలిచేడు.

తన రూంలో దిగులుగా కూలబడిన కనకారావుకి భయంగానే ఉంది పిలిచి ఏం చివాట్లు పెడతాడోనని.

నెమ్మదిగా వెళ్ళేడు.

"ఎందుకయ్యా నీ లీవ్ లెటర్ ఇలా పెండింగ్‌లో పడుంది. ఇలాటి పెండింగులంటే నాకసహ్యం" అన్నాడు అంతవరకూ దాని సంగతేమీ తనకు తెలియనట్టు.

"మీరేకదండీ పెండింగ్‌లో పడేసింది" భయంగా సమాధానమిచ్చేడు. ఎక్కడ పిచ్చికుక్కల్లా మీద కురుకుతాడోనని.

"దట్సాల్‌రైట్-నేను రికమెండ్ చేస్తున్నా-నేను ఆఫీసరుతో చెబుతాను. ఏదో అర్జంటు పనన్నావు కదూ! వెంటనే ప్రయాణం అయి వెళ్ళిపో క్విక్-అవసరమైతే ఎక్స్‌టెన్షన్ కావాలంటే రాయి. డోంట్‌వర్రీ-నేనీ ఆఫీసుకి సూపర్‌వైజర్ని-ఓకే"


కనకారావు చేతులెత్తి నమస్కరించలేదు గాని అంతపనీమనసులోచేసి,"థాంక్స్" చెప్పేసి సెక్షన్‌నుంచి వెళ్ళిపోయేడు.

అంతా ఆశ్చర్యపోయారు.

ఆఫీసుకి టైం ప్రకారం రావలసి వచ్చే ఆఫీసరు ఆవేళ గంట ఆలస్యంగా వచ్చారు.

ఆయన బహు నెమ్మదస్తుడు. చీమ తన కాళ్ళకింద ఎక్కడపడి చస్తుందోనన్న భయం. భూతదయ అమితం. అందుకే ఆఫీసరంటే అంతగా భయం ఉండదు ఎవ్వరికీను.


అంత శాంత స్వభావుడూ సడన్ బ్రేక్



గవర్నమెంట్ హాస్పిటల్లో ఓ డి.యం.వో గారు ఓ డాక్టరు తయారుచేసిన మరణ ధృవ పత్రం చూశారు.

అందులో "మరణమునకు కారణము" అని ఉన్నచోట ఆడాక్టరు సంతకం కనిపించింది. ఆయన వెంటనే ఆ డాక్టరుకి తిప్పి పంపిస్తూ ఓ నోట్ రాశారు.

"కారణం మీరే అయుండవచ్చుగానీ వైద్యశాస్త్రానికి సంబంధించిన కారణం కూడా ఏదయినా రాస్తే బావుంటుంది!"



వేసేసి స్కూటర్ దిగేశాడు బాంకులో చొరబడడానికొచ్చిన బందిపోటులా.

ముఖం కరకర లాడుతోంది. ఫాన్ ఆన్ చేయడం ఆలస్యమయినందుకు ఆఫీస్ బోయ్‌మీద కస్సుమన్నాడు.

అర్థాంతరంగా ఉప్పెన వచ్చినట్టుంది ఆఫీసుకి.

ఓ క్లర్కు అర్జెంటు ఫైలు లోపలకు తీసుకెళ్తే—"ఇందులో అర్జెంటేంటయ్యా, ఇదోరోజు ఆలస్యమయితే గవర్నమెంటు ఆగిపోదు—తీ స్కెళ్ళు" అన్నాడు కటువుగా.

అర్జెంటు కాకపోయినా అర్జెంట్‌గా ట్రీట్ చేసే ఆఫీసరు అలా అర్జెంటు వ్యవహారం సహితం గడ్డిపరకలా తోసిపుచ్చడం అబ్బో అనిపించింది అందరికీ.

అటెండెన్సు రిజిష్టరు ఆఖరికెప్పుడోపట్టుకెళ్తే ఏమీ చూసీ చెయ్యకుండా తన సిగ్నేచరు పారేసే ఆఫీసరు అటెండెన్సు రిజిష్టరు పట్రమ్మన్నాడు.

టైపిస్టు పేరు ముందు "ఎల్" అంటే లీవ్ మార్కు!

ఆఫీసరు అప్పారావుగారికి కంపరమెత్తిపోయింది.

బెల్ నొక్కాడు

అది సైరన్‌లా మోగింది.

పొద్దునే తిట్ల ఫలహారం కడుపునిండా ఆరగించిన ఆఫీస్ బోయ్ గజగజ లాడుతూ లోనికెళ్ళాడు.

"హెడ్‌క్లర్కుని పిలు" అప్పారావుగారి కంఠం ఖంగుమంది.


ఆఫీస్ బోయ్ ఎగిరి గంతేసి బయట పడ్డాడు.

హెడ్‌క్లర్కుని పిలుచుకెళ్ళాడు.

హెచ్.సీ మామూలు కంటే మహాగ్రేస్‌ఫుల్‌గా లోనికెళ్ళాడు. అయన అటువంటి ఆఫీసర్లనెందరినో చూసిచూసి లెక్కపెట్టడానికి వీఇలేకుండా బట్టతలవాడైపోయాడు.

"వాటీజ్ దిస్ నాన్సెన్స్" -బాంబులా పేలాడు ఆఫీసరు.

హెడ్ క్లర్కు కి తలవాచిపోయేలా



క్షీరసాగర్ తన మధుమతితో బీచిలో కూర్చుని కబుర్లు చెప్తున్నాడు
"అవునూ! ముద్దు పెట్టుకోవడం అనారోగ్యం అంటారు నిజమేనా" అడిగాడతను
"ఏమో నాకు తెలీదు మరి! నేనెప్పుడూ......"
"ముద్దు పెట్టుకోలేదు కదూ?"
"కాదు! నేనెప్పుడూ అనారోగ్యానికి గురికాలేదు!"

ఇంగ్లీషులో ప్రారంభించేరు.

"నా పర్మిషన్ లేకుండా నీఅంతట నీవు లీవ్ రికమెండ్ చేస్తావటయ్యా? ఎక్కడా టైపిస్టు?"

"వెళ్ళిపోయాడండీ. యీపాటికి రైలెక్కేసి ఉంటాడు" కొద్దిగా కంగారు ప్రారంభమయింది.

"రైలెక్కేశాడో, రైలే అతనిమీద ఎక్కేసిందో తక్షణం వెనక్కి లాక్కురావాలి ఓ.కే. యూ కెన్ గో" గ్యాస్ సిలెండరు మల్లే పేలి వెలిగిపోతున్నాడు ఆఫీసర్. ఇతగాడికీవేళ యేం ముంచుకొచ్చిందని అనుకుంటూ ఎందుకయినా మంచిది తన పొజిషన్ చూపించుకోవాలని "నేను ఆఫీస్ హెడ్‌క్లర్క్‌ని" అన్నాడు కొంచెం ధైర్యంచేసి.

"నేను ఈ ఆఫీసుకి ఆఫీసర్ని - నాతో ఎక్కువ మాటాడితే మెమో ఇవ్వాల్సి వస్తుంది-అంతేకాదు శ్రీకాకుళం ఏరియాలో హెడ్ క్లర్క్ వేకెన్సీ ఒకటి ఇంకా అలాగే ఉండిపోయినట్టు తెలిసింది జాగ్రత్త."

పిల్లాజెల్లాగల హెడ్‌క్లర్క్ చల్లబడిపోయి తన సీటులోకొచ్చి చతికిలబడ్డాడు.

బట్టతల మీదున్న నాలుగు వెంట్రుకలూ సర్దుకున్నాడు. కాస్సేపు తల రెండు చేతులమధ్యా పట్టుకుని అలా కూర్చుండి పోయాడు తీవ్రంగా ఆలోచిస్తూ-

ఎందుకిలా జరిగింది ఈ వెధవ టైపిస్టు విషయంలో?!

కుప్పలుగా టైపు చెయ్యాల్సినవి పెరిగిపోయినా పట్టించుకోనిరకం. అనుకున్నాడంటే అంతే వేగంతో అర్ధరాత్రయినా అలాగే టైపు చేస్తూ క్లియర్ చేసేస్తాడు. మూడ్రోజులు ముప్పతిప్పలు పెట్టి,అసలు గ్రాంట్ చేయనని మొరాయించిన తాను ఆఘమేఘాలమీద అర్జంటుగా గ్రాంట్ చేసేసి తన రిస్క్ మీద సెక్షన్ నుంచి నుంచి ఎలా పంపేయడం జరిగింది?!.

ఇక ఫైనల్ పాయింట్-

సాధుమూర్తి, శాంతిస్వభావుడు, డిగ్నిటీ రీజనింగ్‌తో వ్యవహరించే తెలివైన ఆఫీసర్ ముక్కూ మొఖమూ చూడకుండా కస్సున తన మీద తనో మిలటరీ డిక్టేటర్లా ప్రవర్తించడమేమిటి?


సైకాలజీలో మనిషికి కలిగే ఇమోషన్, మూడ్, ఇన్‌స్టింక్ట్, సెన్సేషన్, స్టిములేషన్ల సమ్మేళనం ఏమవుతుంది కడకి-

ఈ మూడింటికీ సరైన ఇంగ్లీషు పదం దొరకలేదు అతనికి. కాని ఈ జెనిటిక్ ఫోర్సుకి అసలైన తెలుగుపదం?

ఆలోచించాడు మూడోనేత్రం విప్పి,

అతనికి ఠక్కున తట్టింది.

"ఊపు" *



TARA - CBNPW - 1310 | 83 - TEL

విజ్ఞాన జ్యోతి

జీవితంలో గెలుపు విశిష్టమైన హ్యూమన్ రైట్


మన చుట్టూ ఉన్న జీవజంతువులు తమ బ్రతుకును సమర్థవంతంగా వెళ్ళబుచ్చేందుకు సృష్టిలో చాలా ఆశ్చర్యకరమైన, అదృశ్యావహమైన ఏర్పాట్లున్నాయి.

ఉదాహరణకి, ఎండాకాలంలో పుట్టిన ఓ ఉడుత పిల్లకు ముందు ముందు వర్షాకాలం రాగలదనీ అప్పుడు ఆహారం వెదుక్కుంటూ పోవడం సాధ్యపడదనీ తెలియడానికి ఏ అవకాశమూ లేదు. కాని వేసవిలో అది ఆహారాన్ని సేకరించి దాచేసుకుంటూ ఉంటుంది.

ప్లోవర్ పక్షులేవి అలాస్కాలో బయల్దేరితే అక్కడికి నాలుగువేల కిలోమీటర్ల దూరానవున్న హావాయ్ దీవులు చేరేదాకా ఎక్కడా ఆగవట.

ఒకానొక నదిలోపుట్టగానే ప్రవాహ వేగానికి నదికి దిగువగా కొన్ని వందలమైళ్ళు కొట్టుకపోయిన యీల్ జాతి చేపపిల్లలు కొంత దేహదార్ఢ్యత ఏర్పడగానే ఏటికి ఎదురీదుకుంటూ వచ్చి తల్లి స్థాపరం చేరుకోగలవట.

ఇలా జీవ జంతువుల్లో కేవలం సమర్థవంతంగా జీవయాత్ర సాగించడానికి మటుకు ఉపకరించే ఈ సహజ జ్ఞానం మనుష్య జాతిలో యింకా చాలా తక్కువ దశలో తన కలలను నెరవేర్చుకోగల్గడానికి పనికి వచ్చేరీతిలో ఏర్పడి వుంది. కంప్యూటర్ వలె పనిచేసే



మనిషి మెదడూ నాడీమండలమూ సృష్టిలో ఏ ఇతర ప్రాణికీ లేని శక్తి యుక్తుల్ని అతడి ఆధీనంలోకి తెచ్చాయి. పనిచేసే విధానంలో మన మెదడుకూ కంప్యూటర్‌కూ తేడా ఏమీలేదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

మనిషికిది అదృష్టమో దురదృష్టమోగాని మెదడు ఒక ఆటోమెటిక్ టేప్‌రికార్డువలె మనకు కలిగే అనుభవాల్లో ఒక్కదాన్ని కూడా వదలకుండా రికార్డుచేసుకుంటుంది. ఇందువల్ల అది ఒక అనంతమైన జ్ఞాపకాల భాండాగారంగా తయారై ఉంటుంది.

మనస్సు తాలూకూ ఒక ప్రజ్ఞ - దీన్ని మనం శోధక ప్రజ్ఞ అనవచ్చు. బ్రతికినంతకాలమూ ఈ జ్ఞాపకాలను వాడుకుంటుంది.

టెన్నిస్ ఆటలో నైపుణ్యం లభించిన తర్వాత ఏ కోణంలో ఎత డిగ్రీలో ఆటగాడు తన ఒంటినీ,చేతినీ, మణికట్టునీ పంచితే, ఎంత శక్తిని వినియోగిస్తే, బంతిని ఆకట్టుకుని అవతలి కోర్టుకు నెట్టవచ్చునో అట్టి నైపుణ్యం అతనిలోని ఆటోమేటిక్ మెకానిజం అయిన మెదడూ నాడీమండలాల్లో నిక్షిప్తంఅయి-కంప్యూట్‌అయి-ఉంటుంది. బంతిని అవతలికోర్టుకు నెట్టెయ్యడం అన్న స్పష్టమైన గమ్యం ఒకటి మనస్సు ఏర్పరిస్తే

ఈ ఆటోమేటిక్ యంత్రాంగం దాన్ని సాధిస్తుంది.

మనం మరీ మరీ గుర్తుంచుకోవాల్సిందేమంటే గమ్యాన్ని చేజిక్కించుకోదలచిన ఫలితాన్ని-ప్రోగ్రాం చెయ్యమంటే అటు కంప్యూటర్‌గాని ఇటు మన మెదడుగాని సాధించగలిగిందేమీ ఉండదు. కనుకనే గమ్యం ఏర్పరచుకోవడం అన్నది ముఖ్యాతి ముఖ్యం.

ఈ మనోదృష్టి లేక మనఃకల్పనను గురించి యింకో కోణంనుంచి చెబితే మరింత స్పష్టంగా ఉంటుంది. మన టెన్నిస్ ఆటగాడు ఏదో ఒకసారి "వస్తున్న బంతిని నేను ఎత్తలేను, నా ఒళ్ళు ఇటువంటి పంపు తిరగదు, ఈ మెలిక తిప్పడం నా చేతికి వాటంకాదు" వంటి పని చేటు-నెగటివ్-భావన తన మనఃకల్పనకు లోనైతే ఆ పర్యాయం అతడు బంతిని ఎత్తనే లేడు.

ఇంకొక్క విశేషం ఏమంటే కంప్యూటర్‌లో తప్పు చేసినప్పుడు స్వయంగా సరిదిద్దుకునే పద్ధతి-నెగటివ్ ఫీడ్‌బ్యాక్-అంటే దారి తప్పినప్పుడు సరిదిద్దుకుని సాగిపోయే పద్ధతి ఉన్నట్లే మనలోని యంత్రాంగానికి కూడా సరిగ్గా అదే విధమైన ఏర్పాట్లున్నాయి. ఉదాహరణకి సైకిల్ నేర్చుకోవడం తీసుకుందాం. మనకు బ్యాలెన్స్ ఏర్పడేదాకా మెదడులో ఉన్న బ్యాలెన్సు స్పృహ మన పోకడల్ని కరెక్టు చేస్తూ ఉంటుంది. పందసార్లు తప్పు బ్యాలెన్సులోపడ్డా ఎప్పుడు సరియైన బ్యాలెన్సు సాధిస్తామో దాన్ని

మట్టుకు పట్టుకొని మనలోని ఆటోమెటిక్ యంత్రాంగం అప్రయోజనకమైన రెస్పాన్సెస్‌ని దులిపేసుకుంటుంది. మనిషి అదృష్టం ఏమిటంటే ఒకసారి అర్థవంతమైన కౌశలం-స్కిల్-ఏర్పడితే మెదడు దాన్ని మాత్రమే ఉంచుకొని ముందు ముందు అనుభవాల్లో తప్పు బ్యాలెన్సు వదిలేసి సరియైన కౌశలాన్నే వాడుకుంటుంది.

సరైన గమ్యాన్ని నిర్దేశించుకోకుంటే మనిషిని ఏ శక్తీ గెలిపించలేదు.


"కెమిస్ట్రీలో ఫార్ములాలు నాకు గుర్తుండి చావవు" అన్న మనఃకల్పన ఆ ఫార్ములాల తాలూకు జ్ఞాపకాల దుంపల్ని సైతం మెదడులోంచి తెంపివేస్తుంది.

"ఆ పకీరుస్వామి ఒట్టిపోజేగానితఃః పాతిక వేల పాలసీ తీసుకుంటాడా, ఏడుస్తాడా" అన్న మనఃకల్పనతో బయల్దేరిన ఇన్స్యూరెన్సు ఏజెంటు పాలసీ తీసుకోబోని పకీరుస్వామితో ఎట్లా మాట్లాడాలో అట్లాగే మాట్లాడి వీడొట్టి బోజుగాడేనని తేల్చుకోవచ్చేమోగాని ప్రపోజల్ మీద సంతకం మాత్రం పెట్టించుకోలేడు చూడండి.

"త్వరగా ప్రిపేరవుతానుగాని పరీక్షహాల్లో అట్టర్‌గా కన్‌ఫ్యూజ్ అవుతాను" అని చెప్పేవాడు నిజమే చెబుతున్నాడని నమ్మండి. వాడి మనఃకల్పనసుబట్టి వాడి ఇష్టదైవమైన కన్‌ఫ్యూజన్ తగినచోటే దర్శనమిచ్చి తీరుతుంది.

మనలోని కంప్యూటర్‌కు ఏమి ఫీడ్ చేస్తున్నామో దానికి తగ్గ ఫలితాల్నే అది ఇస్తుందని నిస్సందేహంగా నమ్మండి. ఇందులోనిముఖ్యాంశాలను ఇలా చెప్పుకోవచ్చు.

మనిషిలోనిమెకానిజం తొందరగా ఫలితాలను సాధించాలని ఆందోళనపడ్డంవల్ల




దాని సామర్థ్యం తగ్గిపోతుంది. దాని మానాన దాన్ని వదిలేస్తే ఫలితాలు బాగుంటాయి.

ఫలితాలు చేజిక్కినాయన్న ఋజువుకోసం కాచుకూర్చోకుండా, కోరిన ఫలితాలను సాధించినట్లే భావించి, విశ్వసించి ప్రవర్తించాలి. ఒకరు శాంతంగా ఉండాలన్న గమ్యం పెట్టుకుంటే, తమలో ఇప్పటికే శాంత స్వభావం ఏర్పడి ఉన్నట్లు విశ్వసించాలి. అంతేగాని, ముందు ముందు ఏదో ఒకనాడు శాంతం ఏర్పడితే ఆ రోజునుంచీ శాంతంగా, నెమ్మదిగా కోప రహితంగా ఉండగలనని అనుకోవడం మన స్తత్వరీత్యా ఘోరమైన పొరపాటు. ఇది ఆత్మద్రోహమే. అలా అనుకునే వాడికి శాంతం గూడా దిక్ చక్రంపలెనే సమీపించే కొద్దీ దూర దూరంగా జరిగి పోతూ ఉంటుంది.

జన్మతః పక్షులకూ, జంతువులకూ మత్యాలకూ వున్న సహజ జ్ఞానాన్నీ దాని తాలూకూ నైపుణ్యాలనూ అవి దుర్వినియోగం చేసుకోవడం ఎంత అరుదో, మెదడు గలిగినవాడినని మురిసి పోయే మానవుడు తనలోని విజయసాధక యంత్రాంగం వంటి మెదడునూ నాడీ మండలాన్నీ సద్వినియోగం చేసుకోవడం అంత అరుదే ఇది ఇలా ఉండవలసిన అవసరంఏమీలేదు....ఒక్కక్షణం! మీరూ ఆలోచించండి! ●

సెంటిమెంటు రొమాన్సు వగైరా కథలే కాకుండా కాసింత విజ్ఞానాన్ని కూడా పంచాలనే ఉద్దేశంతో ఈ విజ్ఞాన జ్యోతి శీర్షిక ప్రారంభిస్తున్నాం. పాఠకులకి ఉపయోగపడే ఏ రచనకైనా ఇందులో స్థానం లభిస్తుంది. వెంటనే పంపండి.

—ఎడిటర్



రైల్వే జంక్షన్

సిగ్నల్ దాటిన కథ:

చంద్రకళకు రెండు రోజుల్లో అమెరికా డాక్టర్ జస్వంత్‌తో వివాహం జరుగబోతోంది...।ఆమె అర్జంటుగా ఢిల్లీకి వెళ్ళాలి.

విజయవాడ డివిజనల్ మేనేజర్ రావ్ చాలాకాలం చంద్రకళను చూసి వివాహం చేసుకోవాలనుకున్నాడు. ముఖ్యంగా తల్లిలేని తన కూతురు సుస్మితకోసం!!!

సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ మహీధర్ రైల్వే స్టేషన్లో తులసిని కలుసుకుంటాడు. తన భార్య ఎలాగూ పుట్టింటికి వెళ్ళింది. ఆమెను తన క్వార్టర్స్‌కి తీసుకెళ్ళి తను చాలా ధైర్యవంతుడినని ఋజువు చేయాలనుకున్నాడు.

అందరికోరికలకీ అడ్డుగా సైక్లోన్!!! ఎటు చూసినా వర్షం-వర్షం-వర్షం.

స్టేషన్ సూపరింటెండెంట్ రంగనాయకులుకు మతిమరపు అన్న సంగతికూడా గుర్తులేనంత మతిమరపు.

సైక్లోన్‌లో మహీధర్ కోరినట్లు స్టేషన్‌కొచ్చాడుగానీ, ఎందుకొచ్చాడో మర్చిపోయాడు.

జనరల్ మేనేజర్ పాయ్ డిసిప్లిన్ విషయంలో రాక్షసుడు, సైక్లోన్ సమయంలో ప్రయాణీకుల సౌకర్యాలు సరిగ్గా చూడలేకపోయినట్లయితే కఠిన మైన చర్య తీసుకుంటానని డి.ఆర్.ఎమ్. రావ్‌ని హెచ్చరించాడు.

హార్ట్ పేషంట్ సుహాసినిని ఎక్స్‌కర్షన్‌కి తీసుకెడుతుంది టీచర్ స్వప్న.

విపరీతమైన సైక్లోన్ వాతావరణంలో రైళ్ళ రాకపోకల గురించి ప్రయాణీకుల ప్రశ్నలకి సతమతమవుతున్నారు స్టేషన్లో - రంగనాయకులు, రావ్, మహీధర్, రాధాకృష్ణులు.

ఈ సమయంలోనే తులసిని చేరవలసిన మహీధర్ ప్రయత్నాన్ని హోరుగాలి నిలిపివేసింది.

ఇక చదవండి

"సీనియర్ డి. సి. యస్. ఆన్ ఫోన్ సర్!" అన్నాడు రంగనాయకులు రావ్‌కి ఫోన్ అందిస్తూ.

"హలో!" అన్నాడు రావ్.

"గుడ్‌మార్నింగ్‌సార్! రాజగోపాలన్!"

"రాజగోపాలన్! వెంటనే మీరు స్టేషన్‌కి రావాలి!"

"ఇప్పుడాసార్?" ఆశ్చర్యంగా అడిగాడు రాజగోపాలన్.

"యస్! రైట్-నౌ!"

యర్రంశెట్టి శాయి



ఓ ప్రఖ్యాత గాయకునికి గౌరవసూచకంగా ఓ కాంస్య విగ్రహం చేయించి నిలబెట్టాలని బందరు పౌరులు ఉత్సాహపడ్డారు -ఈ లోగా ఈ విషయం ఆ గాయకుని చెవికెక్కి ఆ కమిటీ మెంబర్ ఇంటికి ఫోన్ చేశాడు.

"హలో! ఆ విగ్రహం యారు చేయడానికి ఎంత ఖర్చవుతుంది?"

"షుమారు పాతికవేల రూపాయలు!"

"బాగుంది! నాకు అయిదువేలిస్తే నేనే వెళ్లి అక్కడ నుంచుంటాగా!"

"కానీ... సైక్లోన్ సివియర్‌గా ఉందికదా సార్! ఎలా రావటం?"

రావ్‌కి చిరాకేసుకొచ్చింది.

"దటీజ్ యువర్ లుక్ అవుట్!" అన్నాడు కటువుగా.

"అయాం ఆల్వేస్ ఎట్ యువర్ సర్వీస్ సర్! బట్-ఇంత సైక్లోన్‌లో"

"మిస్టర్ రాజగోపాలన్!" మాట మధ్యలో జొరబడి అన్నాడు రావ్.

"యస్సార్!"

"నౌ ది టైం ఈజ్ 'టూ'వోక్లాక్! మీరు రెండున్నరకల్లా ఇక్కడ ఉంటున్నారు. దీజార్ మై ఇన్‌స్ట్రక్షన్స్!" అనేసి ఠక్కున ఫోన్ పెట్టేశాడు.

"రంగనాయకులూ?" పిలిచాడు రావ్.

"యస్సార్!"

"మహీధర్ ఏరీ!"

"ఏ ఎస్సెం ఆఫీస్‌కి వెళ్ళినట్టున్నారుసార్! అదుగో! వచ్చేసారు..." అన్నాడు అప్పుడే లోపలికొస్తున్న మహీధర్‌ని చూచి.

రావ్ మహీధర్‌ని చూచి ఆశ్చర్యపోయాడు.

"వాట్ హాపెన్డ్? ఏమిటలా తడిసిపోయారు!"

మహీధర్ చిన్నగా నవ్వాడు. తులసికోసం ఇంటికెళ్ళాలని-ఓవర్ బ్రిడ్జి మీదకు వెళ్ళటం, అక్కడ ఎగిరిపోతాడేమో అనేంత వేగంతో వీస్తోన్న సైక్లోన్ గాలికి భయపడి వెనక్కి రావటం-దారిలో ఏ రేకు వచ్చి కొడుతుందో, ఏ సినిమా బోర్డులు, ఏ ఇళ్ళ కప్పులు ఎగిరివచ్చి మీద పడతాయోనని భయపడటం - ఇవన్నీ ఎలా చెప్పటం?

"ప్లాట్‌ఫారంమీద వర్షం విసిరికొట్టేసరికి..." అన్నాడు అబద్ధం చెప్తూ.

"ఇప్పుడు మీరోపని చేయాలి..." అన్నాడు రావ్.

"చెప్పండి!"

"నెంబర్ సిక్స్ ప్లాట్‌ఫారం వెంటనే ఖాళీ చేయాలి. వరుసగా మన స్టేషన్

కొచ్చే ట్రైన్స్ అన్నిటినీ ఆ ప్లాట్‌ఫారంమీదే రిసీవ్ చేసుకుని, ఆతరువాత వెంటనే వాటిని ఇంకో ప్లాట్‌ఫారం మీదెక్కడయినా "డాక్" చేయాలి! అయ్‌వాంట్ నెంబర్ సిక్స్ ప్లాట్‌ఫారం వేకెంట్ ఆల్వేస్! ఇదెలా సాధ్యమో నాకు తెలీదుగానీ- యూ హావ్ టు ప్లాన్ ఇట్ దట్‌వే!"

"అయ్ కెన్ డూ ఇట్ సర్!" అన్నాడు మహీధర్ నమ్మకంతో,

ఫోన్ తన దగ్గరకు లాక్కుని "ఏ ఎస్సెమ్" వెంకటేశ్వర్రావ్‌కి రింగ్ చేశాడు.

"వెంకటేశ్వర్రావ్!"

"యస్సార్!"

"ఇంకేమయినా ట్రైన్స్ సిగ్నల్స్ దగ్గర కొచ్చాయా?"

"యస్సార్! సెవెన్ అప్ గోదావరీ సిగ్నల్ దగ్గరకొచ్చి చాలా సేపయిందని ఇన్‌ఫర్మేషన్ వచ్చింది! ఎడ్మిట్ చేయటానికి ప్లాట్‌ఫారం లేదు—"

మహీధర్ కొద్ది క్షణాలు చకచక ఆలోచించాడు.

"ఆల్‌రైట్! ముందు తిరుమల ఎక్స్‌ప్రెస్ రేక్, పాసింజెర్ రేక్ సైడింగ్ లోకి డాక్ చేయండి! ఆ తరువాత నెంబర్ ఫైవ్, సిక్స్‌మీదున్న ట్రైన్స్‌ని ఆప్లాట్‌ఫారాలమీదకు "డాక్" చేయండి. అప్పుడు ఫైవ్‌మీద గోదావరి ఎడ్మిట్‌చేసి, సిక్స్ మీద ఇంకో ట్రైయిన్ ఎడ్మిట్ చేయడానికి ఖాళీగా ఉంచండి. డూ యూ ఫాలో?"

"యస్సార్!"

"ఇదంతా అయాక నన్ను కంటాక్ట్ చేయాలి!"

"ఓ.కే. సార్! ఇంకో చిన్న విషయం సార్!"

"ఏమిటది?"

"రూట్ రిలే కాబిన్ ఏ ఎస్సెం విశ్వనాధానికి రిసీవర్ రాలేదండీ! ఇప్పటి కిప్పుడు రిలీఫ్ ఎరేంజ్ చేయకపోతే తను డ్యూటీ చేయనంటున్నాడు!"

మహీధర్‌కి కోపం ముంచుకొచ్చింది.

"ఓ పక్క ఈ సైక్లోన్‌లో నానా బాధా చస్తోంటే-మధ్యలో ఈ గొడవ లేమిటి?"

"ఆల్‌రైట్! నేను మాట్లాడతానతన్తో!" అంటూ రంగనాయకులకు ఫోన్ ఇచ్చాడు మహీధర్.


"రూట్‌రిలే కాబిన్ కనెక్షన్ ఇవ్వండి!"

రంగనాయకులు కొద్దిక్షణాలు ప్రయత్నించి ఫోన్ మహీధర్ కిచ్చాడు.

"హలో!" అన్నాడు మహీధర్.

"గుడ్‌మార్నింగ్‌సార్" అన్నాడు విశ్వనాథం.

"గుడ్‌మార్నింగ్ విశ్వనాథ్!" ఎక్కడలేని ఆప్యాయతలా తెచ్చుకుని పలుకరించాడు మహీధర్! క్లాస్-త్రీ, క్లాస్-ఫోర్, ఉద్యోగులతో ఎలా మాట్లాడాలీ ఎలా ప్రవర్తించాలీ అనేది స్టాఫ్ కాలేజీలో ఓ ముఖ్యమయిన సబ్జెక్ట్ ఆఫీసర్స్‌కి!



"రిజర్వ్‌డ్‌నెస్" అనేది చాలా అవసరం.

తనకింద పనిచేసే ఏ ఉద్యోగితో కూడా చనువుగా మాట్లాడకూడదు.

ఎవరికీ "లీనియెన్స్" ఇవ్వకూడదు. అందరినీ దూరంగా ఉంచాలి! వాళ్ళు అడిగేవన్నీ కూడా ఓ. కే. చేసే విషయాలు కూడా వెంటనే చేసేయకూడదు. డిసిప్లిన్ విషయంలో అతి కఠినంగా వుండాలి! పనిష్మెంట్స్ తరచుగా ఇస్తూండాలి. ఇలా ప్రవర్తించకపోతే వాళ్ళు నెత్తికెక్కేస్తారు.

అయితే అన్నిచోట్లా అన్ని సందర్భాల్లోనూ ఈ ప్రవర్తన పనికిరాదు. ఎడ్మినిస్ట్రేషన్‌వల్ల ఉద్యోగికి అన్యాయం జరిగినప్పుడూ, రూల్స్‌కి వ్యతిరేకంగా ఉద్యోగులను ఉపయోగించుకోవాల్సి వచ్చినప్పుడూ, ఆఫీసర్ల పొరపాట్లవల్ల ఉద్యోగులకు నష్టం జరిగినప్పుడూ-మాత్రం ప్రవర్తన మారిపోవాలి! వాళ్ళతో ఆప్యాయంగా మాట్లాడాలి!

"ఏమయినా సమస్యలుంటే నాతో చెప్పు!" అనాలి! భుజం తట్టాలి! వాళ్ళకి ఎవార్డ్‌లివ్వాలి! కాష్ ఇన్‌సెంటివ్స్‌కి రికమెండ్ చేయాలి!

ఇప్పుడు విశ్వనాథంతో రైల్వే ఎడ్మినిస్ట్రేషన్‌కి చాలా అవసరం వుంది. అతనికి రిలీవర్ వచ్చేవరకూ అతనితోనే పని చేయించాలి!

"నాకు వెంటనే రిలీఫ్ ఎరేంజ్ చేయాలిసార్! నేను ఇంకొక్క నిమిషం కూడా డ్యూటీ చేయబోవటం లేదు" ఖచ్చితంగా చెప్పేశాడు విశ్వనాథం.

"విశ్వనాథం! కంటిన్యువస్‌గా డ్యూటీ చేయటం ఎంత కష్టమో నాకు తెలుసు! కానీ—ఇప్పుడు రిలీవర్‌ని తేవటం ఎలా సాధ్యం?"

"సారీసార్! నేనుమాత్రం వర్క్ చేయలేను."

మహీధర్ తన దగ్గరున్న అస్త్రాల్లో మొదటిది ప్రయోగించాడు.

"ఎడ్మినిస్ట్రేషన్ నీ సహాయాన్ని గుర్తించడంలేదనుకోకు విశ్వనాధ్! ఇన్ ఫాక్ట్–ఇంతకుముందే నీకు "ఆన్ ది స్పాట్ ఎవార్డ్" ఇవ్వటం గురించి డి.ఆర్.ఎం.కి రికమండ్ చేశాను..."

విశ్వనాథంలో అతనాశించిన మార్పు కనిపించింది.

'ఇటీజ్ నాట్ ది కొశ్చన్ ఆఫ్ ఎవార్డ్ సార్..." అన్నాడు ఇంకేంమాట్లాడాలో తెలీక.

"అంతేకాదు! నీకు అదివరకెప్పుడో అన్యాయంగా "పనిష్మెంట్" ఇచ్చారని కూడా మీ ఎస్సెన్ ఇప్పుడే చెప్తున్నారు. ఆ ఫైల్ అంతా నేను మళ్ళీ చూసి, నిజంగా మీకు అన్యాయం జరిగినట్లయితే-తప్పకుండా పనిష్మెంట్ కాన్సిల్ చేసేస్తాను-"

విశ్వనాథం పూర్తిగా కరిగిపోయాడు.

నిజానికి విశ్వనాథంకి అన్యాయంగా పనిష్మెంట్ ఇచ్చారనిగానీ, ఆ కేసుకి సంబంధించిన వివరాలుగానీ మహీధర్ కేమాత్రం తెలీదు.

అయినా రైల్వేలో–ముఖ్యంగా స్టేషన్‌మాస్టర్స్ కేటగిరీ-ఎప్పుడూ ఏదొక 'పనిష్మెంటు' ఏదొక సందర్భంలో అనుభవిస్తూనే ఉంటారని మాత్రం తెలుసు! అది చాలు మరి అలా మాట్లాడ్డానికి!

డ్యూటీలోనిద్రపోయి–రైలుని సిగ్నల్‌దగ్గర ఆపటం, క్రాసింగ్స్‌కి ఎక్కువ టైము తీసుకోవటం, రాంగ్‌ఫార్మేషన్, బళ్ళు లేటుగా స్టార్ట్ చేయటం, షంటింగ్ ఆపరేషన్లో డిలే అవటం, డ్యూటీలో యూనిఫారం వేసుకోకపోవటం, రోజూ మారిపోయే రూల్స్ గుర్తుంచుకోకపోవటం ఒకటేమిటి? ఏదో విషయంలో ఏ ఒక్క పనిష్మెంట్ అయినా లేకుండా ఉండటం అసంభవం!

"ఆల్‌రైట్ సార్..." అన్నాడు విశ్వనాథ్ తెల్లారేవరకూ డ్యూటీ చేయటానికి ఒప్పుకుంటూ!

o o o o

హఠాత్తుగా రావ్‌కి సుష్మిత గుర్తుకొచ్చింది. సుష్మితతోపాటు చంద్రకళ కూడా గుర్తుకొచ్చింది.

"మైగాడ్! చంద్రకళ సంగతి మర్చేపోయాను! ఆమె తన భవిష్యత్తు! ఎలా నిర్లక్ష్యం చేశానింతసేపూ" అనుకుంటూ వెంటనే డయల్ చేశాడు.

"హలో" చంద్రకళ గొంతు వినిపించింది.

"చంద్రా!"

"అబ్బ! ఇంకా ఇంటికి రాకుండా ఈ ఫోన్లేమిటి?" ఆందోళనగా అడిగిందామె.

"ఇంకో గంటసేపు ఇక్కడ ఉండాల్సి వస్తోంది చంద్రకళా! చాలా అవసరం నా ప్రెజెన్స్"

"త్వరగా రావాలి! ఈ గాలీ వాన చూస్తుంటే నాకు భయంగా ఉంది

బాబూ! నిద్ర కూడా పట్టటం లేదు!"

రావ్ నవ్వాడు.

"గాలీ వానకు భయపడుతున్నావా? నువ్వింకా చాలా సాహసవంతురాలివను కున్నాను-"

"ఇంకో ఇల్లయితే ఇంత భయం ఉండేది కాదు! మీ రైల్వే క్వార్టర్స్ అంటేనే మరీ భయం!"

"అదేమిటి? ఎందుకలా?" ఆశ్చర్యంగా అడిగాడు రావ్.

"మీ రైళ్ళలాగానే ఇవీ ఉండుండి పడిపోతూంటాయని! రైల్వేకంట్రాక్టర్ల సంగతి చెప్పేదేముందీ?"

"నో! నో! రాంగ్ ఇంప్రెషన్ చంద్రా! నిన్నెవరో "మిస్‌గైడ్" చేశారు. రైల్వే కన్‌స్ట్రక్షన్స్ ఆర్ ది "బెస్ట్" అయ్ కెన్ సే!"

"లెటజ్ హోప్ సో" అందామె నవ్వాపుకుంటూ.

సరిగ్గా అప్పుడే పెద్ద శబ్దం వినిపించింది రావ్‌కి ఫోన్లో.

"చంద్రా! ఏమిటది! ఏమిటా శబ్దం?" ఆత్రుతగా అడిగాడు రావ్. ఫోన్ కింద పెట్టేసినట్లుంది, జవాబు లేదు. సైక్లోన్ గాలి చేస్తున్న శబ్దం ఫోన్‌లో భయంకరంగా వినబడుతోంది.

"హలో! హలో...."

కొద్దిక్షణాల తర్వాత చంద్రకళ మాట్లాడింది మళ్ళీ!

"రైల్వే బిల్డింగ్స్ చాలా స్ట్రాంగ్ అన్నావుకదూ నువ్వు?"

"అవును! ఇప్పుడేమయింది?"

"కిటికీ రెక్కలు రెండూ విరిగి క్రిందపడిపోయినయ్-" ఎగతాళి చేస్తూ అందామె.

"అరె! ఎలా?"

"మరీ స్ట్రాంగ్ కదా! అందుకని!"

"ఐసీ!" అన్నాడు రావ్ ఇంకేమనాలో తెలీక, "మరిప్పుడు గాలి లోపలకు రావటంలేదూ?"


"స్టీలు అల్మారా కిటికీకి అడ్డంగా జరిపారు మీ ప్యూన్, అతని భార్యా కలసి!"

"థాంక్‌గాడ్!" తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రావ్. "అవునూ, సుస్మిత ఎలావుంది?" టాపిక్ మార్చేస్తూ అడిగాడతను.

"జ్వరం ఉందిగానీ-అంత ఎక్కువేమీ లేదు. నన్ను కౌగలించుకుని పడు కుంది. రేపొద్దున్నకల్లా కులాసాగా ఉంటుంది లే!"

"నీ చేతుల్లో అంత గొప్ప మహాత్యం ఉందని నాకు తెలుసు!" సంతృప్తిగా అన్నాడు రావ్.

"డోంట్ బి సిల్లీ! మహాత్యాలేమిటి?"



"ఏం మహత్యం లేందే ఢిల్లీలో ఆపాప నువ్వెత్తుకోగానే ఎలా కోలుకుంది?"

"ఏపాప..." అంటూండగానే ఆమెకు ఠక్కున గుర్తుకొచ్చిందా సంఘటన!

ఢిల్లీలో ఉండగా రావ్‌తోపాటు తనుకూడా బిర్లామందిర్ కెళ్ళింది. అక్కడ ఓ ఆరేళ్ళ పాపతో ఫ్రెండ్‌షిప్ అయిపోయింది. తన తల్లి దండ్రులను వదిలేసి రావ్‌తోనూ తనతోనూ తిరిగింది కాసేపు. తరువాత తల్లిదండ్రుల దగ్గర కెళ్ళి గార్డెన్‌లో ఆడుతూనే హఠాత్తుగా కిందపడి కళ్ళు దేలేసింది. కాళ్ళూచేతులూ కర్రల్లా బిగిసిపోసాగినయ్. ఆమె తల్లి ఖంగారుపడి ఏడ్చేస్తోంది. చుట్టూమూగిన జనం ఎవరికి తోచింది వాళ్ళు చెప్తున్నారు. ఒకరు డాక్టరుని పిలిపించమన్నారు. కానీ అందరికీ అది కొత్త ప్రదేశం! డాక్టరెక్కడ ఉన్నాడో ఎలా తెలుసుకోవటం? ఆ పరిస్థితిలో తను ఛటుక్కున ఆ పిల్లను ఎత్తుకుని ఆ పాప చేతి గుప్పిటను బలవంతంగా విప్పి చేతిలో తాళంచేతులుంచింది. కొద్ది సేపటితర్వాత పాప కోలుకుంది. తల్లి దండ్రుల ఆనందం చెప్పనలవి కాదు. పాప తల్లి తనను కౌగలించుకుని కన్నీళ్ళతో కృతజ్ఞత తెలియజేసింది.

"నీ చేతిలో ఏదో మహత్యం వుంది! లేకపోతే ఆ పిల్ల ఎలా బ్రతికింది?" అన్నాడు రావ్ ఇంటికి తిరిగి వెళ్తోంటే.

"ఇంకా నయం! ఈ మాట గట్టిగా అన్నావంటే రేపట్నుంచీ జబ్బుతోఉన్న పిల్లల్ని తీసుకొచ్చి మనింటిముందు "క్యూ" కడతారు జనం! అసలే మనది భారతదేశం!" అంది తను. ఇద్దరూ నవ్వుకున్నారు.

ఆ విషయమే మాట్లాడుతున్నాడు రావ్.

"ఆ! గుర్తుకొచ్చింది!" అంది చంద్రకళ నవ్వుతూ.

"మరి నీ చేతుల్లో మహాత్యం వుందని ఇప్పటికయినా ఒప్పుకుంటావా?"

"నో!"

"అయినాగాని అయ్ బిలీవ్ ఇట్! అందుకే నీ చేతుల్లోపడితే నా క్కూడా కొత్త జీవితం ప్రసాదిస్తావేమోనని..."

చంద్రకళకు ఆ మాటలు వింత అనుభూతిని కలిగిస్తున్నయ్. దాంతోపాటు ఏదో భయంగా కూడా వుంది.

రావ్ ఓసారి అటూ ఇటూ చూశాడు. తన మాటలు ఎవరయినా వింటున్నారేమోనని.కానీ మరో ఫోన్‌లో మహీధర్ ఎవరితోనో గట్టిగా మాట్లాడుతూండడంతో తన మాటలు అక్కడున్నవారు వినే అవకాశమే కనిపించలేదు.

"చంద్రకళా!"

"ఊ!"

"ఒప్పుకున్నట్లేనా?"

చంద్రకళ తృళ్ళిపడింది.

"ఏమిటి ఒప్పుకోవడం?"

"అదే-మన పెళ్ళికి!" మెల్లిగా, రహస్యంగా అన్నాడు రావ్.

"రావ్! ప్లీజ్! ఆ విషయం వదిలేసెయ్!"

"ఎలా చంద్రా! నా భవిష్యత్తంతా ఆ విషయంమీదే ఆధారపడి ఉంది. నువ్వు "ఊ" అంటే చాలు-రెండు జీవితాలు నిలబడతాయ్! "నో" అంటే... అంటే...అయ్‌డోంట్‌నో! ఏం జరుగుతుందో నాకే తెలీదు!"


చంద్రకళకేం మాట్లాడాలో తెలీటంలేదు. ఓ పక్క రెండు రోజుల్లో డాక్టర్ జస్వంత్‌తో వివాహం జరుగబోతోంది. అన్నివిధాలా అందుకు తనను తాను సిద్ధపరచుకుంది! అలాంటది ఇప్పుడిలా-అది అంతతేలికా? ఓసారి ఓ వ్యక్తిని కాబోయే భర్తగా ఊహించుకున్నాక- మళ్ళీ ఇప్పుడు......

"రావ్! ఐ లైక్ యూ వెరీ మచ్! నీతోఉన్నంత చనువూ, స్నేహం ఇంకెవరితోనూ లేదు నాకు! దయచేసి ఈ అనుబంధాన్నిలాగే ఉండనీ!"

"అవన్నీ ఉండబట్టే నీమీద ఇంత గాఢమయిన ప్రేమ ఏర్పడిందేమో! చంద్రకళా! అయామ్ డెస్పరేట్లీ ఇన్ లవ్ విత్ యూ!" ఆమె నవ్వింది.

"ఇంత హఠాత్తుగా అంత ప్రేమ ఎలా ఏర్పడుతుంది?"...

"అదే నాకూ అర్థం కావటంలేదు. ఢిల్లీలో నా గదిలో నాకెదురుగ్గా కూర్చుని బుద్ధిమంతురాలిలా పెదాలు బిగపట్టి, నేను చెప్పే సైన్స్ పాఠాలు వింటూ మధ్య మధ్యలో చిలిపిప్రశ్నలేసేదానివి చూడు! బహుశా అప్పుడే అంతర్గతంగా నన్ను



"డాడీ డాడీ! ఈ ఏడు క్రిస్ట్‌మస్ పండగకి నాకు చిన్ని తమ్ముడు బహుమతిగా వస్తాడా?"

"ఈ పండగకు లాభం లేదురా! షాపింగ్ చేయడానికి టైమ్ చాల్లేదు_"



ఆక్రమించుకుని ఉంటావ్! ఇంతకాలానికి ఇప్పుడు నిన్ను చూశాక ఉప్పెనలా పొంగిందది!"

చంద్రకళ మనసు కొద్దిక్షణాలు గతంలో కెళ్ళిపోయింది.

అతను కొత్తగా వుద్యోగంలో చేరటానికి ఢిల్లీ రావటం, తనే అతనికి ఢిల్లీ అంతా చూపటం-ఆ తరువాత తనకు కాలేజీ పాఠాల్లో కోచింగ్ ఇచ్చేప్పుడు ఎక్కువ చనువేర్పడటం-తన క్లాస్‌మేట్స్ అతనిని చూసి "మీ ప్రొఫెసర్ హీరో సంజీవ్ కుమార్‌లా వున్నాడే! పాఠాల వరకేనా, ఇంకా వేరే వ్యవహారం జరుపుతున్నావా?" అనడిగేవాళ్ళు నవ్వుతూ. మధుబాల అయితే సరేసరి.

"అగర్ యే ఛాన్స్ ముజే మిల్‌తీ, మై దో బచ్చోంకీ మా బన్‌తీ థీ!" అనేది రావ్‌ని చూసినప్పుడల్లా!

తనకు తగని సిగ్గు కలిగేది ఆ మాటలు వింటూంటే. ఒక్కోసారి ఆ మాటలు గుర్తుకొచ్చి-రావ్‌తో కూడా మాట్లాడడం అదోలా అనిపించేది! ఆమె మాట్లాడక పోవటం చూసి రావ్ మృదువుగా పిలిచాడు మళ్ళీ "చంద్రా"

ఒక్కసారిగా గతంలోనుంచి బయట పడింది చంద్రకళ.

"ఊఁ!"

"మాట్లాడవేం?"

"ఒకవేళ నాకిపాటికి పెళ్ళయిపోయి వుంటే ఏం చేసేవాడివి?" నవ్వుతూ అడిగిందామె.

"అప్పుడు మరీ క్లిష్టమయి పోయేది వ్యవహారం! నిన్ను బలవంతంగా ఎత్తుకుపోయేవాడినేమో!" తనూ నవ్వుతూ అన్నాడు రావ్.

"యూ ఆర్ క్రేజీ?" వుక్రోషంగా అందామె.

"అఫ్‌కోర్స్—"

చంద్రకళకేం మాట్లాడాలో తెలీటం లేదు.

"రావ్! ఓ విషయం చెప్పనా?"

"ఓన్లీ పాజిటివ్ సైడ్—"

"దయచేసి నీ మనసులోనుంచి ఆ ఆలోచనలను చంపేసెయ్! ఇప్పుడు అలాంటి ఊహ రావటంకూడా చాలా తప్పు అవుతుంది.... ఇటీజ్ టూ లేట్!"

"బెటర్ లేట్ దేన్ నెవర్" అనే మాటమీద నాకు ఎంతో గౌరవం!"

"నేను ఫోన్ డిస్కనెక్ట్ చేస్తున్నాను—"

"అప్పుడే కాదు! అన్నట్లు చంద్రా, నువ్వెప్పుడయినా డార్జిలింగ్ వెళ్ళావా?"

"లేదు!"

"అద్భుతమయిన హిల్ స్టేషన్ అది! ఎంత థ్రిల్లింగ్‌గా ఉంటుందో తెలుసా?"

"అలా అనే విన్నాను. రెండుమూడు సార్లు వెళ్ళాలనికూడా ప్రయత్నించాను గానీ సమ్ హౌ కుదరలేదు—"

"మనం పెళ్ళయాక హనీమూన్‌కి అక్కడికే వెళ్ళి నెలరోజులు గడుపుదాం! నిజానికి అసలు ఎన్నిరోజులున్నా తనివి తీరదనుకో! డార్జిలింగ్ కెళ్ళేదారి మధ్యలో "ఘూం" అనే ఇంకో హిల్ స్టేషనుంది. అది డార్జిలింగ్ కంటె ఎక్కువ ఎత్తుగా ఉంటుందన్నమాట! ఎప్పుడూ మంచు ఆవరించే ఉంటుందనుకో! అన్నీ చెక్కతో కట్టిన ఇళ్ళు! అన్నట్లు నీకు చిన్నపాపలంటే ఎంతో ఇష్టంకదూ? అక్కడి వాళ్ళ పాపలు ఎంత బావుంటారో తెలుసా? నిజంగా బొమ్మలే! తెల్లగా, చిన్నచిన్న కళ్ళతో—ఎర్రరంగు పులిమినట్లున్న చెక్కిళ్ళతో—"

చంద్రకళకు అతను వర్ణిస్తున్నదంతా కళ్ళముందు కనబడుతున్నట్లే ఉంది.

"రావ్ నిజంగానా?" అంది ఆనందాశ్చర్యాలతో.

"నువ్వే చూస్తావుగా? అబ్బ! మీరు చెప్పిందంతా నిజమేనండీ అని నువ్వే అంటావ్?"


"అయ్ రియల్లీ లవ్ టు సీ దట్ ప్లేస్" ఊహల్లో విహరిస్తూనే అందామె.

"అంతేకాదు! అక్కడ ఇంకో అద్భుతమైన ప్లేస్ వుంది. దానిపేరు "టైగర్ హిల్స్" అన్నమాట! మనం డార్జిలింగ్ నుంచి రాత్రి పన్నెండుగంటలకు జీప్‌లో వెళ్ళాలి! చాలామంది ఒంటిగంటా, రెండుగంటలకల్లా అక్కడకు చేరుకుంటారు.



"నీలాంటి అందమయిన అమ్మాయిలు నీరసంగా, అనుమానపు రోగంతో, కుమిలి చచ్చే మగాళ్ళనే చేసుకుంటారెందుకని?" జలజ వనజనడిగింది.

"అలాంటి వాళ్ళను కావాలని పెళ్ళి చేసుకోముగానీ, ఎంచేతో పెళ్ళయాకే వాళ్ళలా తయారవుతారు!"



ఎందుకో తెలుసా? రెండూ, మూడు గంటల మధ్యలో అక్కడ సూర్యోదయం చూడవచ్చు మనం! సూర్యోదయం అయ్యే ముందు ఆకాశం ఎన్ని రంగులతో, ఎన్నిరంగుల కాంబినేషన్లతో ఎంత అందంగా మారిపోతూంటుందో చూడాల్సిందే కానీ–చెప్పటం సాధ్యం కాదు. అలా రంగుల వైభవాలు చూడాక అప్పుడు సూర్యోదయం అవుతుంది. రాత్రి మూడుగంటలకే సూర్యుడిని చూడటం గొప్ప ఎక్స్‌పీరియెన్స్ కదూ!"

"మూడుగంటలకే సూర్యోదయమా?" నమ్మలేనట్లు అడిగింది చంద్రకళ. ఆమె కళ్ళ ముందు నిజంగానే చీకటి, చీకటి వెనుక హిమాలయా పర్వతాలు వాటి వెనుకనుంచీ సూర్యోదయం అవటం–అన్నీ కనబడుతున్నట్లే వుంది.

"అదే మరి అక్కడి గొప్పతనం! మనం చలికి వణికిపోతూ ఫ్లాస్కులో వేడి "టీ" తాగుతూ వెచ్చగా ఒకరి భుజంమీద ఒకరు చేతు లేసుకుని ఆ దృశ్యం చూస్తూంటే ఎంత తన్మయత్వం అనుభవించ వచ్చు!"

"అవును!"

"అన్నట్లు అక్కడ చలిమాత్రం విపరీతం చంద్రకళా! మనం ఎంత కొత్త దంపతులమయినా వులెన్ డ్రస్‌లు హెవీగా తీసుకెళ్ళాలి! అది మాత్రం నువ్వు మర్చిపోకూడదు! లేకపోతే అవస్థపడాలి!"

"సరే!"

"అక్కడ ఎన్నాళ్ళు వుందామంటావ్ చంద్రా?"

చంద్రకళ నవ్వింది.

"నాకేం తెలుసు? నీ యిష్టం!"

నాకయితే నెల రోజులు అక్కడే గడపాలని ఉంది. అలా ఒకచోటే కాకుండా ఇంకెక్కడయినా కూడా ఉందామంటే - రెడీ! పోనీ నీకిష్టమయిన ప్లేస్ ఇంకోటేదయినా ఉందా?"

చంద్రకళ ఓ క్షణం ఆలోచించింది.

బెంగుళూరు, మైసూరు తనకు చాలా ఇష్టమయిన ప్రదేశాలు! ఢిల్లీ నుంచి తమ కాలేజ్ గాళ్స్ అందరూ అక్కడికి ఓసారి ఎక్స్‌కర్షన్ వెళ్ళారు.

"బెంగుళూరు, మైసూర్ సిటీస్ నాకెంతో నచ్చాయి" చెప్పిందామె.

"ఓ.కే! నాకూ ఇష్టమే. అయితే అక్కడ కూడా ఓ వారం రోజులు గడుపుదాం సరేనా?"

"ఊ!"

హటాత్తుగా బయటగాలి చాలా ఉధృతంగా వీయటం, దాంతోపాటు వర్షపు జల్లు రెక్కలు విరిగిన కిటికిలో నుంచి లోపలకు చొచ్చుకొచ్చి స్టీలు అల్మారాకు తగిలి, తుంపరలా తనమీద పడడంతో చంద్రకళ స్పృహలో కొచ్చింది.

ఏమిటిది? ఏం జరుగుతోంది?

తను రావ్‌తో పాటు హనీమూన్ కెళ్ళే విషయం గురించి మాట్లాడుతోందా? డార్జిలింగ్‌తోపాటు బెంగుళూరు, మైసూరు కూడా వెళ్తే బావుంటుందని చెప్తోందా? ఇది నిజంగా మతిపోవటం కాదూ? ఓ పక్క మరో రెండు రోజుల్లో ఢిల్లీలో డాక్టర్ జస్వంత్‌తో తనకు వివాహం జరగబోతుంది. ఇరువైపులవారూ అన్ని ఏర్పాట్లూ చేసేసుకున్నారు. ఆ విషయం మర్చిపోయి, ఏమిటేమిటో అర్థంలేని ఊహల్లో విహరిస్తోంది.

"అన్నట్లు - మన పెళ్ళి ఎలా జరుపుతే బావుంటుంది? పాత పద్ధతుల ప్రకారమా, మోడర్న్ పద్ధతిలోనా? నీ కెలా ఇష్టమయితే అలా-"

ఇదే రావ్ మాటల్లో గారడీ!



పరాత్పరరావ్ మరణశయ్య మీదున్నాడు.

ఓరోజు భార్యను పిలిచి "నా ఆఖరి కోరికొక్కటి తీర్చగలవా?" అనడిగాడు దీనంగా.

"అదేంటండీ అలా అంటారు-తప్పక తీరుస్తాను!" అందామె.


"అయితే నేను చనిపోయిన ఆరు నెలల తర్వాత నువ్వు కామేశ్వరావ్‌ని పెళ్ళి చేసుకోవాలి!"

ఆమె అదిరిపడింది. "కామేశ్వరావ్‌నా?"

"అవును"

"కానీ అతను మీకు బద్ధ విరోధి కదా?"

"అవును!" అన్నాడతను ప్రశాంతంగా కన్నుమూస్తూ.



ఆగారడీలో మునిగిపోయి ఎక్కడెక్కడికో రెక్కలతో ప్రయాణం చేస్తోంది

"రావ్" తనను అదుపులో పెట్టుకుంటూ అంది చంద్రకళ.

"యస్, డియర్?"

"దయచేసి నన్నిలా పిచ్చిదాన్ని చేయకు! మనం పెళ్ళి చేసుకోవడం ఇంపాజిబుల్! ప్లీజ్ ఫర్‌గెట్ ఎబౌట్ ఇట్!" అనేసి ఠక్కున ఫోన్ పెట్టేసింది. అయితే అలా రావ్‌తో కటువుగా వ్యవహరించినందుకు మనసంతా అదోలా అయిపోయింది. ఏమిటి విచిత్రం? తను మాట్లాడిన దాంట్లో తప్పేముంది? రావ్ ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

తను ఎంతో జాగ్రత్తగా, ఎన్నో తెలివి తేటలతో ఆమెను తన ఆలోచనా పరిధిలోకిలాక్కొచ్చాడు. కానీ ఆఖరి కొచ్చేసరికి—అంతా వృధా—మళ్ళీ మొదటి కొచ్చింది వ్యవహారం.

ఎదురుగ్గా కూచుని తనవంకే చూస్తున్న రంగనాయకులి వంక చూశాడు.

"బ్లడి హెల్!" అంటూ రిసీవర్ విసురుగాఫోన్ మీద పెట్టాడు. రంగనాయకులు అదిరిపడి ఖంగారుగా లేచి నిలబడ్డాడు.

• • • •

రైలు గోదావరి బ్రిడ్జి దాటుతున్నప్పుడు స్వప్నకు మెలకువ వచ్చింది లేచి బెర్తు మీద నుంచి కిందకు దిగి ఓసారి కోచ్ అంతా చూసింది. పిల్లలందరూ గాఢ నిద్రలో ఉన్నారు. బెర్త్ నెంబర్ ఫార్టీవన్ దగ్గరకొచ్చి లైట్ స్విచ్ వేసింది. సుహాసిని ముడుచుకుని ప్రశాంతంగా నిద్రపోతోంది. ముద్దొచ్చే ఆ పాప చెక్కిళ్ళమీద అంటీ అంటనట్లుగా ముద్దు పెట్టుకుందామె. కొద్దిక్షణాలు అక్కడే

కూర్చుని కిటికీ అద్దంలోనుంచి దూరంగా కనబడుతోన్న రాజమండ్రి టౌన్ లైట్ల వంక చూసింది. మధ్యలో గాఢాంధకారం.

రైలు బ్రిడ్జి దాటేసింది.

"వై ఆర్ యూ సిటింగ్ దేర్?" స్వప్నను అడిగింది సిస్టర్ రేనీ, హఠాత్తుగా నిద్రలేచి.

"గోదావరి చూడాలని..." నవ్వుతూ అంది స్వప్న.

"స్లీప్ సూన్! దేర్ విల్ బి టైట్ ప్రోగ్రాం టుమారో" చెప్పి తను మళ్లీ నిద్రలో మునిగిపోయిందామె.

స్వప్న మరోసారి సుహాసిని వంక చూసి, సంతృప్తిగా తన బెర్త్‌మీద పడుకుంది.

సుహాసినిని కేవలం తన బలవంతంమీద పంపారామె తల్లిదండ్రులు. ఆమెకు ఏ క్షణంలో ఆ గుండె జబ్బు ముంచుకొస్తుందో తెలీదు. అదే వారి భయం. కానీ తనకూ, సుహాసినికీ రెండు, మూడేళ్ళనుంచీ ఉన్న అనుబంధం కారణంగా తన మాటను కాదనలేకపోయారు. తను సుహాసినికి గుండె జబ్బు అని తెలిసిన దగ్గర్నుంచీ ఎంత బాధ పడుతోందో వారికి తెలుసు! ఆమెను తను కంటికి రెప్పలా కాపాడగలదని నమ్మకం వుంది. అందుకే ఈ ఎక్స్‌కర్షన్‌కి పంపించడానికి వప్పుకున్నారు. అయినా పిల్లలందరూ కలసి విహారయాత్ర కెళుతుంటే పాపం-ఆ సుహాసిని ఒక్కర్తే ఇంటిదగ్గర ఉండటం ఏం న్యాయం? రైలుప్రయాణాలు చేయడం, కొత్త ప్రదేశాలు చూడటం-ఇవన్నీ చిన్నపిల్లల కెంత ఆనందం కలిగిస్తాయో తనకు తెలుసు! అవును! తనూ ఒకప్పుడు చిన్నపిల్లేగా?


ఆలోచిస్తూండగానే ఎప్పుడో నిద్ర పట్టేసిందామెకి. తిరిగి మెలకువ వచ్చేసరికి రైలు వాల్తేరు దరిదాపుల కొచ్చేసింది. అప్పటికే సిస్టర్ "రేనీ" మిగతా పిల్లలందరినీ నిద్ర లేపుతోంది.



స్టెనో ఇంటర్‌వ్యూ కొచ్చిన అమ్మాయి ఆఫీసర్ని చూసి ఇకిలిస్తూ నవ్వి, పైట సర్దుకుని "నేను చాలా స్మార్ట్‌గా వు నంటారండీ అందరూనూ! నాకు చాలా క్రాస్‌వర్డ్ పజిల్స్‌లో బహుమతు లొచ్చాయి. జ్యోతివారు నిర్వహించిన రచయితవరో కనుక్కోండి, ఈ సీరియల్లో ఓ తప్పు దొర్లింది-అదేమిటో చెప్పుకోండి లాంటి వాటిల్లోకూడా పాల్గొని ప్రైజులు సంపాదించాను" అంది గొప్పగా.

"చూడమ్మా! నాక్కావలసింది ఆఫీస్ సమయంలో స్మార్ట్‌గా ఉండేవాళ్ళు!"

"అవున్సార్! అవన్నీ నేను ఆఫీస్ అవర్స్‌లోనే చేసేది!" సగర్వంగా అందామె.



తను సుహాసిని దగ్గర కెళ్ళేసరికి సుహాసినే కళ్ళు తెరచి "గుడ్‌మాణింగ్ టీచర్" అంది నవ్వుతూ.

మిగతా పిల్లలందరూ నిద్రలేస్తూనే కిటికీల దగ్గర గుమికూడుతున్నారు.

"ఏ–సుమలతా, ఎలిజబెత్, శాంతా! గెటప్ ఫ్రమ్ దట్ ప్లేస్! బ్రష్ యువర్ టీత్ అండ్ వాష్ యువర్ ఫేసెస్!"

అందరూ ఆకేకకు బెదిరి పేస్టూ, టూత్ బ్రష్‌లూ తీసుకుని వాష్‌బేసిన్‌దగ్గరకు పరుగెత్తారు.

"సుహాసినీ! నువ్ నాతో రా" అంటూ తనే సుహాసినీని తీసుకెళ్ళి, దగ్గరుండి మొఖం కడిగించింది స్వప్న,

తనూ రెడీ అయేసరికి రైలు ప్లాట్‌ఫారం చేరుకుంది.

"నేను చెప్పేవరకూ ఎవరూ ట్రైన్ దిగటానికి వీలులేదు!" అరుస్తోంది రేనీసిస్టర్.

స్వప్న బోల్ట్‌తీసి డోర్ తెరచి ప్లాట్‌ఫారంవేపు చూసింది. ప్లాట్‌ఫారమంతా రైలు దిగుతున్న జనం అల్లుకుపోతున్నారు.

"హలో స్వప్నాజీ! గుడ్‌మాణింగ్! ఇన్ అదర్ వోర్డ్స్ శుభోదయం!" స్వప్న ఉలిక్కిపడి పక్కకారేజ్ వేపు చూసింది.

భుజానికి పొడుగాటి పట్టీ ఉన్న బాగ్ తగిలించుకుని పక్క కోచ్‌లోను దిగి స్వప్నకు చిరునవ్వుతో సెల్యూట్ చేశాడు భవానీశంకర్.

స్వప్న ఆశ్చర్యపోయింది.

అతనిక్కడి కెందుకొచ్చాడు? ఇదేరైల్లో ప్రయాణం చేశాడా? అంతకు ముందు రోజు సాయంత్రం తమ ఊళ్ళో రైల్వేస్టేషన్లో కనబడి తనతో మాట్లాడ్డానికి ప్రయత్నిస్తోంటే–తను తనకోసమే స్టేషన్ కొచ్చాడనుకుంది.

"ఏమిటి విచిత్రం? నిన్న మనూళ్ళో ప్లాట్‌ఫారంమీద కనబడి ఇదే అద్భుత మయిన చిరునవ్వుతో ఎంతో అనురాగంతో 'హాయ్ స్వప్నా' అంటూ పలుకరించి టాటా చెప్పి, ఆ రైలు వైజాగ్ చేరుకునేసరికి మళ్ళీ అదే అద్భుతమయిన చిరునవ్వుతో ఎదురొచ్చి "గుడ్ మార్నింగ్" అంటూ స్వాగతం పలుతున్నాడేమిటా అని హోరున ఆశ్చర్యపోతున్నారు కదూ?" అడిగాడతను ఏక ధాటిన.

"నేనేం ఆశ్చర్య పోవటంలేదు" అంది చిరుకోపంతో.

"అందుకే మిమ్మల్ని అప్పుడప్పుడు "దేవత" అంటూంటాను. దేవతలకు ఆశ్చర్యం, జాలీ, ప్రేమ, ఇవేవీ ఉండవట. అందుకే పురాణాల్లో అలా తెగ శాపాలు పెట్టేవారు! స్టిల్-అయి లవ్ దేవతాస్! "ఆలయాన వెలసిన ఆదేవుని రీతీ- ఈ స్వప్నే నా జగతికి జీవనజ్యోతి" పాటపాడబోయాడతను.

"ఎందుకొచ్చారిక్కడకి?"

"నిజం చెప్పమంటారా? కేవలం మీఅనురాగ కటాక్ష వీక్షణాపరంపరకోసం ఇంత సాహసం చేశాను. వేర్ దేరీజ్ లవ్ దేరీజ్ రిస్క్! ఎచ్చట ప్రేమ ఉండునో అచ్చట కష్టములుండును! ఇప్పటికయినా మీమనసు కరిగిందా?" చేతులు జోడించి అడిగాడు భవానీ శంకర్.

"ఇక్కడి నుంచి వెళ్తారా, రేసీ సిస్టర్‌ని పిలవమంటారా?" అతనిని బెదిరించటానికని అడిగింది స్వప్న.

ఆ బెదిరింపు అతనిలో ఆమెక్కావలసిన మార్పుని తీసుకొచ్చింది.

"హు! షాజహాన్ బాబులాంటి ఈ గ్రేట్ ప్రేమికుడు తన పవిత్రమయిన ప్రేమను తెలియజేస్తున్న శుభసమయంలో సన్యాసినిపిలుస్తారా? ఎంత అవివేకము?"

సరిగ్గా అప్పుడే రేసి సిస్టర్ ప్లాట్‌ఫారం మీదకు దిగేసరికి అతను అర్జంటుగా వెనుకకు తిరిగి జనంలో కలిసిపోయాడు.

స్వప్నకు నవ్వాగలేదు.

"హమ్మయ్య" అంటూ తేలికగా గాలి పీల్చుకుందామె.

ఒక రోజా, రెండు రోజులూకాదు! నెల రోజుల్నుంచీ తన ప్రాణం తీసేస్తున్నాడు.


ప్రతిరోజూ ఎక్కడోచోట కనబడి "ఇంకా మీ హృదయం కరగలేదా మేడమ్?" అంటూ ఒకటే గొడవ!

అతను కనిపించినప్పుడల్లా తనకు నవ్వూ, కోపం రెండూ వస్తూంటయ్!

పోలీస్ రిపోర్టిమ్మని తన ఫ్రెండ్ సుశీల సలహా ఇచ్చిందిగానీ తనకెందుకో మనసొప్పటంలేదు.

తను ఉద్యోగం కోసం ఓ ఇంటర్వ్యూ కెళ్ళినప్పుడు పరిచయమయాడతను.

ఇంటర్వ్యూకొచ్చిన ముగ్గురు అమ్మాయిలను, ముగ్గురు అబ్బాయిలను గ్రూప్ డిస్కషన్స్ కని లోపలకు పిలిచారు.



భవానీశంకర్ తనపక్కనే కూర్చోవటంచేత తను అతనితోనే ఎక్కువగా మాట్లాడాల్సి వచ్చింది.

ఒకరినొకరు పరిచయం చేసుకునేప్పుడే భవానీశంకర్ మాటలు విచిత్రంగా అనిపించాయ్ తనకి.

"నాపేరు భవానీశంకర్ మేడమ్! మీపేరు దేవతకదూ?"

"నో! దేవతని ఎవరు చెప్పారు?" ఆశ్చర్యంగా అడిగింది తను.

''ఇంత అందంగా ఉన్నారు కాబట్టి అలా అనుకున్నాను! ఓ.కే! పేరు 'దేవత' అవకపోయినా ఫర్లేదులెండి! ఇంతకూ మీ పేరేమిటి?"

"స్వప్న!"

"మీ అందానికి తగినంత పేరు కాకపోయినా, గుడ్‌నేమ్."

తనకు చిరాకేసుకొచ్చింది.

"మనం డిస్కస్ చేయాల్సిన సబ్జెక్ట్ నా అందం గురించికాదు" అంది కోపంగా.

"అఫ్‌కోర్స్! అఫ్‌కోర్స్! అవుటాఫ్ ది సబ్జెక్ట్ పప్పుకుంటాను కాని మనం ఎక్కడున్నా, ఏంచేస్తున్నా, ఎవరితోమాట్లాడుతున్నా, అందాన్ని నిర్లక్ష్యం చేయగూడదనేది నా పాలసీ! మీరు అద్భుతమయిన తెలుగుపాట వినే ఉంటారు. "అందమె ఆనందం, ఆనందమె జీవితమకరందం...''

తనకింక కోపం ఆగలేదు.

"ప్లీజ్! మైండ్ యువర్ బిజినెస్"

"అఫ్‌కోర్స్! నేను చేస్తున్నదదే..."

తనక్కడినుంచి లేచి దూరంగా కూర్చోవాలనుకునే సమయంలో తాము

డిస్కషన్ చేయాల్సిన సబ్జెక్ట్ గురించి ఎనౌన్స్ చేశాడు ఇంటర్వ్యూ ఆఫీసర్.

"ఫామిలీ ప్లానింగ్" సబ్జెక్ట్!

తన గుండెలు జల్లుమన్నాయ్.

దొరక్క దొరక్క అదే సబ్జెక్ట్ దొరకాలా! అదీ ఇతగాడితో....

"కమింగ్ టు ది సబ్జెక్టు మేడమ్..." అంటూ వుత్సాహంగా మాట్లాడటం మొదలుపెట్టాడు భవానీ శంకర్!

"మన భారతదేశానికి ఫామిలీ ప్లానింగ్‌కి అవినాభావ సంబంధం వుంది. ఎలా చెప్పగలరు? అని నన్ను మీరడగవచ్చు! మన పురాణకాలంలో కెళ్ళాం రండి ఓసారి అప్పుడే ఫామిలీ ప్లానింగ్ పకడ్బందీగా అమలు చేసినట్లు ఎన్నో ఉదాహరణలున్నాయ్! శ్రీరామచంద్రుడిని తీసుకోండి! ఆయన కెంతమంది పిల్లలు? లవ, కుశ-ఇద్దరే ఇద్దరు! ఎందుకని? "మే మిద్దరం మా కిద్దరు" అనే స్లోగన్ వాళ్ళు మనస్ఫూర్తిగా నమ్మారు కాబట్టి-పరమశివుడి కెంతమంది పిల్లలు? ఓన్లీ-టూ! వినాయక్ అండ్ కుమరస్వామీ! ఇంకా ఎక్కువమంది పిల్లల్ని వాళ్ళెందుకు కనలేదు? వాళ్ళు ఫామిలీ ప్లానింగ్‌ని లైక్ చేశారు, ప్రేమించారు, ప్రోత్సహించారు, ఆచరించారు కాబట్టి. లార్డ్ శ్రీకృష్ణ సంగతేమిటి? అసలు పిల్లల్లేరు! ఎందుకని? ఆయన ప్రస్తుతం చైనావాళ్ళు ఉపయోగిస్తున్న స్లోగన్ అనాడే ఎడ్వాన్స్‌గా ఆచరించారు కాబట్టి-ఏమిటా స్లోగన్?

వన్ ఆర్ నన్! ఒకరే ముద్దు-లేకపోతే అసలేవద్దు. పాండవులూ, కౌరవులూ కథ ఏమిటి? ఫామిలీ ప్లానింగ్ అమలు చేయటంవల్ల కలిగినఅయిదుగురు పాండవులు ఫామిలీ ప్లానింగ్‌ని నిర్లక్ష్యం చేసిన కౌరవ సంతానాన్ని-ఇట్టే చంపి అవతల పారేయ గలిగారనే మహాభారతం కథ..."

తనకు నవ్వాగటంలేదు. అతి కష్టం మీద నవ్వాపు కుంటోంది.

"మీరిక ఆపుతే మిగతా మిగతావాళ్ళు మాట్లాడానికి అవకాశముంటుంది-" అన్నాడు ఆఫీసర్ చాలాసేపు అతనిని ఆపటానికి విశ్వ ప్రయత్నం చేసి!

డిస్కషన్ అంతా చాలా సరదాగా జరిగింది భవానీశంకర్ ఉండంవల్ల! అందరూ బయటి కొచ్చాక అతను తన వెనుకే హడావిడిగా వచ్చి కలుసుకున్నాడు.

"స్వప్నాజీ! అదేమిటలా ఫార్మాలిటీస్ పూర్తిచేయకుండా వెళ్ళిపోతున్నారు" అన్నాడు చిరునవ్వుతో.

"ఏం ఫార్మాలిటీస్?" ఆశ్చర్యంగా అడిగిందితను.

"అదే మేడం! మీ అడ్రసేమిటి? నా అడ్రసేమిటి? మీరెక్కడుంటున్నారు? నేనెక్కడుంటున్నాను? మీరేం చేస్తున్నారు? నేనేం చేస్తున్నాను-ఇవి కనీస సివిలిటీస్ మేడం!"

అతనికి తన వివరాలు చెప్పాలని లేకపోయినా - తనకు ప్రమేయంలేనట్లు చెప్పేసింది,

"ప్రస్తుతం నేను లిటిల్ జయంట్స్ కిండర్ గార్డెన్ స్కూల్లో టీచర్‌గా



ఓ పిసినారి రామారావ్‌గారు కొత్తగా రిలీజయిన హిచ్‌కాక్ సినిమా చూడ్డానికొచ్చారు. బయట చాలా రష్‌గా ఉండటంవల్ల ఓ కుర్రాడిని పిలిచి క్యూ'లో నిలబడి టికెట్ తెచ్చి ఇమ్మని కోరారు. ఆ కుర్రాడు ఓ రూపాయి సంపాదించవచ్చుకదా అనే ఆశపడి గంటసేపు క్యూలో నిలబడి టికెట్ తెచ్చి ఇచ్చాడు. పిసినారి రామారావుగారు ఆకుర్రాడి చేతిలో పది పైసలు పెట్టి హాల్లోకి వెళ్ళబోయారు.

ఆ కుర్రాడికి వళ్లు మండిపోయింది. వెంటనే ఆయన వెంబడి పరుగెత్తి "సార్! ఈ సినిమాలో హంతకుడు ఇంట్లో పనిచేసే నౌకరే!" అని చెప్పాడు కసిగా.

వర్క్ చేస్తున్నాను!"

"ఓహో! భావి భారత పౌరులను తీర్చి దిద్దుతున్నారన్న మాట! నేనింకా ఉద్యోగంకోసం వెతుకుతూనే ఉన్నాను. అన్నట్లు" మీరు ఎంతోఅందంగాఉన్నారు" అన్న ముక్క మీకెవరయినా చెప్పారా?"

తనకు మళ్ళీ చిరాకేసుకొచ్చింది.

"జవాబు చెప్పండి మేడం బహుశా ఎవరూ చెప్పి ఉండరు. ఎందుకంటే వాళ్ళందరికీ కంటిచూపు లోపం ఉందికాబట్టి. కాని నేను మాత్రం ఖచ్చితంగాచెప్పేస్తాను "మీరు ప్రపంచంలోకెల్లా అందమయిన దేవత. మీకింకొక్క విషయం చెప్పనా?"


"మా ఇంటికెళ్ళే బస్‌వస్తోంది." అంది తను తప్పించుకోడానికి.

"రానీండి. ఈ లోపలే చెప్పేస్తాను మొదటి చూపులోనే ప్రేమ అనే విషయంమీద నాకేమాత్రం గురిలేదు కానీ ఇవాళ మాత్రం దానిని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఎందుకో తెలుసా? మిమ్మల్ని చూచీ చూడగానే నాకు తెలీకుండానే గాఢమయిన ప్రేమ ఏర్పడిపోయింది గనుక. మీరు నన్ను అదే మొదటి చూపులో ప్రేమించారుగనుక "

"పిచ్చిమాటలు మాట్లాడకండి. నేనేం ప్రేమించలేదు."

"లేదా? ఎందుకని? సరేపోనీండి. తొందరేముంది? ఒక జీవితకాలం మన ముందుంది. తీరిగ్గా, హాయిగా, ప్రశాంతంగా—ఎప్పుడోసారి ప్రేమించవచ్చు...అరె! మేడం. ఆగండి ఇంకోబస్‌లో వెళ్ళరుగాని..."

అతను మాట్లాడుతూండగానే తను బస్ ఎక్కేసింది. ఆ రాత్రంతా ఎంత వద్దనుకున్నా అతని గురించే ఆలోచనలు. అతికష్టంమీద ఆ ఆలోచనల్ని అదుపులోకి తీసుకోవాల్సివచ్చింది. మర్నాడు స్కూల్‌కెళ్ళేసరికి గేటుబయటే కనిపించాడతను. (సశేషం)


శుభం
చంద్ర

ఆ రోజు రాత్రి..

శంకరమంచి పార్థసారథి



[కొన్ని కథలు చదువుతే మనసంతా వికలమయిపోయి మరి ముందుకు సాగ బుద్ధి వేయదు. కొన్ని కథలు, చదువుతూ ఉండగానే ఆహ్లాదకరమైన భావన పొంది పూర్తవగానే, "ఆహా ఎంత చక్కటి ముగింపు" అనిపించేలా వుంటుంది. అలాంటి కథలు చాలా అరుదుగా లభిస్తాయి. అలా వ్రాయగలిగే వాళ్ళు కూడా అరుదే. వారిలో ఒకరు శంకరమంచి పార్థసారథి.]

ఆ రోజు రాత్రి...అతడు అసహనంగా వున్నాడు. అసౌకర్యంగా వున్నట్టు ఏంచెయ్యాలో తోచనివాడిలా దిక్కులు చూస్తున్నాడు. వుండి వుండి పచార్లు చేస్తున్నాడు. చటుక్కున సోఫాలో కూర్చోబోతున్నాడు. వెంటనే మళ్లీ లేచి పచార్లు...

అతడు సోఫాలో కూర్చుని భార్య రాసిన ఉత్తరాన్ని చేతిలోకి తీసుకుని మరోసారి దీక్షగా చదవాడు.

"మా నాన్నగారి ఆరోగ్యం కుదుటపడకపోవటం వల్ల ఇంకా ఆస్పత్రిలోనే వున్నారు. అమ్మ కూడా దిగులు వల్ల నలతగా వుంది. అందువల్ల మరొక వారం రోజులు వుండమని ప్రతిమాలారు. కాదనలేకపోయాను. అందువల్ల ముప్పై తారీఖున బయల్దేరి వస్తాను. కోప్పడకండి. బాబిగాడి అల్లరి...

అతడా ఉత్తరాన్ని పూర్తిగా చదవకుండానే కోపంగా విసురుగా టీపాయి మైకి విసిరాడు. మళ్లీ లేచి కోపంగా పచార్లు చెయ్యటం మొదలెట్టాడు. "ఛ! ఛ! ఎప్పుడూ ఇంతే. చెప్పిన సమయానికి వచ్చే అలవాటే లేదు" అని తనలో తాను గొణుక్కుంటున్నాడు.

భార్య పుట్టింటికి వెళ్ళిన గత ఇరవై రోజులుగా ప్రతిరోజు, ప్రతిగంట, నిమిషం, ఆమె రాకకోసం ఎదురు చూసి తీరా వస్తానన్న రోజుకి భార్య రాకపోగా, మరో పది

రోజులవరకు రాదన్న కఠిన సత్యంతో రాజీపడలేక, మధనపడి బాధపడుతున్నాడు. అతడలా బాధపడటానికెన్నో కారణాలున్నా ముఖ్యమైనవి రెండు. ఒకటి అతడికి భార్యంటే అవ్యాజమైన ప్రేమ. ఆమెకి దూరంగా గడిపేకాలం జన్మజన్మలపాపాల్ని అనుభవిస్తున్నట్టుగా కఠిన శిక్షలా వుంటుంది. ఉదయం తనని నవ్వుతూ సాగనంపి తిరిగి సాయంత్రం తనని అదే చిరునవ్వు ఆప్యాయతలతో ఆహ్వానించే ఆమె తనకి ఏ సమయానికి ఏం కావాలో అన్నీ అమర్చి సపర్యలు చేసే ఆమె లేకపోవటం పెద్ద లోటుగా ఆమెలేని ఇల్లు ఇంకా విగ్రహ ప్రతిష్ట జరుగని దేవాలయంలా వెల్తిగా, బోసిగా అన్పిస్తుంది.

ఇక రెండవది-భార్య చెప్పిన సమయానికి రాలేదని, తద్వారా తన మాటకి విలువనివ్వలేదన్న సహజమైన పురుషాహంకారం. తనెంతో ప్రేమగా, ఆత్రుతగా ఆమెకోసం ఎదురు చూస్తుండగా ఆమెక్కడ తనకేంపట్టనట్టుగా హాయిగా ఉండిపోయినందుకు దుగ్ధ. ఆమె పట్ల తను ప్రదర్శించిన ప్రేమ, అనుభవించిన విరహం ఆమె గుర్తించనందుకు వ్యధ. అతడు లేచి కిటికీవద్ద నిలబడి సిగరెట్టు వెలిగించాడు.

అతడు ఆరడుగుల మనిషి. వేసుకున్న గ్లాస్కో లాల్చీ లోంచి బలమైన మెలిదిరిగిన కండలు ఇనుప గుళ్ళలా కన్పిస్తున్నాయ్. చెదిరిన కొద్దీ జుట్టు మొహం మీద పడి అందంగా కన్పిస్తోంది. పొడ



పైన బలమైన చేతులు మాటిమాటికి జుట్టును వెనక్కి తోస్తున్నాయ్. బాదం చెట్టు పైనుంచి వస్తున్న గాలి వెచ్చగా అతడి కోపాన్ని రెచ్చగొడుతున్నట్లుగా వుంది.

అతడు బయటకు చూస్తూ సిగిరెట్టు పీలుస్తున్నాడు.

ఎదురింటి వాకిట్లో నిల్చున్న బేంక్ ఆఫీసరుగారి పెళ్ళాం, పక్కింటి గుమాస్తా పెళ్ళాంతో ఏదో విషయం గూర్చి చాలా దీర్ఘంగా కోపంగా చేతులు తిప్పుతూ చెబుతోంది. ఆ గుమాస్తా భార్య కడుభక్తి ప్రపత్తులతో ఆమెనోటి వంక, వుండి వుండి మెరుస్తున్న రెండు జతల బంగారు గాజులవంక భక్తిగా, భయంగా చూస్తోంది. ఆఫీసరుగారిభార్య చేతులు తిప్పుతున్నపుడు పైటలోంచి బంగారు పళ్ళెంలా పచ్చటి కడుపు, బలమైన బిగువైన జాకెట్టు అతడి దృష్టినాకర్షించినాయ్. ఒక్కక్షణం అటువైపు తదేకంగా చూసి, సభ్యతకాదని తల తిప్పుకుని గది మధ్యకొచ్చాడు.


అసలు తనలో పుట్టిన ఈ అశాంతికీ, కోపానికీ కారణం ఏమిటి? కేవలం భార్య రాలేదనేనా? ఆమె పైనిగల తన ప్రేమ గుండెని మండిస్తోందా? తన శరీరానికి సంబంధించిన కారణమా? ఈ ప్రేమకీ శరీరపు వాంఛకీ సంబంధం వుందా? ఈ రెండు పదాలు పరస్పరాశ్రయాలా? ఒకటి పవిత్రమైనది, వేరొకటి తుచ్ఛమైనదిగదా-ఈ రెండింటికి ఎలా సంబంధం ఉంటుంది? ఒకవేళ శరీరాన్ని తృప్తిపరిస్తే...

కొద్దిసేపటిక్రితం పుచ్చుకున్న రెండు పెగ్గుల మిలటరీ విస్కీ నరాల్లోకెక్కి రక్తాన్ని వెచ్చపెడుతోంది. వళ్ళంతా బరువుగా, భారంగావుంది. కళ్ళుమంటలు గానూ, తల దిమ్ముగాను అన్పించింది. అతడు మళ్లీ సోఫాలో కూర్చున్నాడు. అతడిలో ఏదో సంఘర్షణ. మనస్సుకీ, శరీరానికి మంచికీ చెడుకీ, పాపానికి పవిత్రతకీ సంఘర్షణ అంతర్గతంగా జరుగుతోంది, అలా కొద్దిక్షణాల మధన తర్వాత అతడికో విషయం విశదమైంది. తనలోని అశాంతికి, కోపానికి, అసహనానికి కారణం, శరీరపరమైంది. తనింత సేపు దానికి ప్రేమనే పేరు పెట్టుకుని ఆత్మవంచన చేసుకో చూసేడు. అంత మాత్రంచేత భార్యంటే ప్రేమ లేదని కాదు. ఇప్పటికిప్పుడు ఈ క్షణాన తనకి కావలసింది ప్రేమకాదు-అవునాని తనని తానే ప్రశ్నించుకున్నాడు.

అవునన్నది నరాల్లో వున్న మిలటరీ విస్కీ.

అంతే! ఇంకెంత మాత్రం ఆలస్యం చెయ్యటం ఇష్టంలేక, అతడు చటుక్కున లేచి పక్క గదిలోకెళ్ళి చకచకా బట్టలు మార్చుకున్నాడు. కొన్నిక్షణాలక్రితం కన్నా ఇపుడతనికి హాయిగా,ఆహ్లాదంగా వుంది. సన్నగా ఈల వేస్తుకుం టూ, బయటికొచ్చి ఇంటికి తాళం వేసి స్కూటర్ని బయటకు నడిపించేడు.

స్కూటరు మెయిన్‌రోడ్డుమీద మెల్లిగా పోతోంది. గాలి వెచ్చగా రివ్వున వీస్తోంది. అతడి కళ్ళు ఎవరికోసమో వెదుకుతున్నట్టు రోడ్లనీ, జనాల్నీ కలియ చూస్తున్నాయ్. అలా చూస్తూ వెదు



తున్న అతడి శ్రమ దాదాపు ఇరవై నిముషాలకిగాని ఫలించలేదు.

ఆమె సినిమాహాలు కెదురుగా వున్న బస్సు స్టాపులో నిల్చునుంది. ఒక్క పక్కగా వొదిగి చీకట్లో నిల్చోనుంది. జుట్టుని చుట్టగాచుట్టి పూలని అర్ధచంద్రాకారంలో ఆకర్షణీయంగా అమర్చింది. పచ్చటి చీరపై ఎర్ర పూలు, ఎర్రటి బ్లౌజు, రెచ్చగొట్టే అవయవ సౌష్టవం. ఆకర్షణీయంగా ఉన్నాయ్. అతడు ఆమెను చూడగానే తన సమస్యకి పరిష్కారం దొరికినందుకు ఆనందపడి, స్కూటర్ని కాస్త దూరంతో ఆపి, వచ్చి ఆమెకి కాస్త దూరంగా నిల్చున్నాడు.


అతడికిట్లాంటి విషయాల్లో అనుభవం లేకపోయినప్పటికి, ఆమె మగవాళ్ళ వంక చూస్తున్న తీరు, నిలబడ్డ వైనం, కట్టు బొట్టూ ఆమె బ్రతుకు రీతిని చాటి చెప్పుతున్నందువల్ల విషయం ఇట్టే అర్థమైంది.

ఆమె ఓరకంట అతడు రావటం, పక్కనే నిలబడి తనవంక కొనుగోలుదారుడిలా చూడటం గమనించి చిన్నగా నవ్వింది.

అతడు మరికొద్ది క్షణాలు పరీక్షగాచూసి సంతృప్తిగా తలాడించి కాస్త దగ్గిరగా వచ్చి ఆమెని చొరవగా పలకరించాడు. ఆమె పలికింది.

o o o

ఆమె ఆ ఇంట్లోకి అతడితోపాటు అడుగుపెట్టి, పరీక్షగా చూస్తోంది. అది మూడు గదుల ఇల్లు. ముందు గదిలో గంధం రంగు సోఫాలు, వాటి ముందు నల్ల చెక్కతో చెయ్యబడ్డ టీపాయ్, దానిపైన అందంగా అమర్చిన ఫ్లవర్ వేజ్-గోడలకి అందమైన ఆయిల్ పెయింట్స్, ఆకర్షణీయంగాను, కళాత్మకంగాను ఉన్నాయ్.



12	17	10
11	13	15
16	9	14

(మాదిరి మొత్తం 39)

మొదటచేరిన 10ఎంట్రీలకి మిక్సర్స్ ఉచితం. బహుమతులు : టి. వి. లేక టేప్‌రికార్డర్. కన్సొలేషన్ బహుమతులు : నేషనల్ టూ ఇన్ వన్ మోడల్ ట్రాంసిష్టర్ 310/- లకే వ్యాపార అభివృద్ధి పథకంపై.

13		
	14	
		15

కార్డుమీద 9 ఖాళీగళ్ళను గీసి 10 నుంచీ 18 వరకు అంకెలని ఒకసారే ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 42 రావాలి. 15 రోజుల్లో ఎంట్రీలు చేరాలి. మొదటి 10 ఎంట్రీలకి పులన్ సూట్‌పీస్ ఉచితం.

GENEVA ELECTRONICS (C29)
P. B. No. 9432 Delhi-110051

100000 రు॥ విలువగల బహుమతులు గెలవండి. ఎంట్రీ ఫీలేదు..

12	17	10
11	13	15
16	9	14


(మాదిరిమొత్తం :39)

మొదట చేరిన 10 ఎంట్రీలకి మిక్సర్ ఉచితం. బహుమతి : టి. వి, లేక-టేప్‌రికార్డర్–
కన్సొలేషన్ బహుమతి: టు ఇన్ వన్‌మోడల్ ట్రాంసిష్టర్ .310 రూ.లకే
కార్డుమీద 9 ఖాళీ గళ్ళను గీసి

13		
	14	
		15

10 నుంచీ 18 వరకు అంకెలని ఒకేసారి ఉపయోగిస్తూ ఎటు కూడినా మొత్తం 42 రావాలి. 15 రోజులలో ఎంట్రీలుచేరాలి. మొదటి 10 ఎంట్రీలకి రిష్టువాచీ ఉచితం.

B. S. ENTERPRISES (JH)
P.B. NO. 9455 - DELHI-110051



దుమ్ము ధూళి లేని మొజాయిక్ నేల అద్దంలా తళతళ లాడుతోంది. సోఫాలకి పక్కగా బుక్ షెల్ఫ్ రకరకాల పుస్తకాలతో నిండు కుటుంబంలా కన్నుల పండువులా వుంది.

ఆమె అలాగే నిలబడి రెప్పవాల్చకుండా అలంకరణ గమనిస్తోంది. అతడు సిగిరెట్టు ముట్టించుకుని గట్టిగా దమ్ము పట్టి, ఆమెవంక పరీక్షగా చూసేడు-చిన్న నోరు, కొనదేరిన ముక్కు, బలమైన చేతులు, నునుపైన భుజాలు, రెచ్చగొట్టే సొగసులు, అందాలు అతడి అవసరపు కళ్ళకి అద్భుతంగా కన్పించాయ్.

కాని గదిలోనికి ఎలా ప్రవేశించిందో, అక్కడే నిలబడుండటం, ఆమె వదనంలోని ఆశ్చర్యాన్ని గమనించి, "ఏమిటి అంత ఆశ్చర్యంగా చూస్తున్నావ్?" అన్నాడతను. ఆమె చలించక కిటికీ పక్కనించి వెడుతున్న మనీప్లాంటును గమనించసాగింది.

ఆమెలోని ఆశ్చర్యాన్ని అర్థం చేసుకున్నవాడిలా అతడే అన్నాడు "మా రమకి అంటే నా భార్యకి శుభ్రత ఎక్కువ. ఏం పనిచేసినా పద్ధతి ప్రకారం చేస్తుంది ఇల్లు, వొళ్ళూ మల్లెపువ్వులాగాను మంచి గంధంలాగాను ఉంచాలనుకుంటుంది. అఫ్‌కోర్స్-ఉంచుతుంది కూడాను. ఉదాహరణకి ఈ పుస్తకం ఇక్కడినించి తీసేననుకో, పని పూర్తయ్యాక మళ్ళీ అక్కడే ఉండాలని శాసిస్తుంది, అలా చెయ్యకపోతే నన్నయినాసరే వాయించేస్తుంది." ఆమె శ్రద్ధగా వినటం గమనించి అతడు మళ్ళీ సిగరెట్టుదమ్ము లాగి "నేలపైనగాని, వస్తువులపైనగాని దుమ్ము ధూళీ ఉండటానికి వీల్లేదు. ప్రతి రోజు నీట్‌గా తుడుస్తుంది. ఈ సోఫాలు కొని అయిదేళ్ళయినా కొత్తవిగా లేవూ" అనడిగాడు.

అతడి మాటల్లో భార్యపట్ల అతడి ప్రేమ. ఏదో గర్వం ధ్వనించేయ్.

ఆమె అతని మాటలు విని, అవునన్నట్టు తలాడించి, కదిలి పుస్తకాల షెల్ఫ్ వైపుగా వచ్చింది. దానిపైనున్న రాధా కృష్ణుల విగ్రహం ఆమె దృష్టి నాకర్షించింది. అది లోహంతో చెయ్యబడి వెండి పూత పూయటంచేత ధగధగా మెరుస్తోంది. ఆమె ఆ విగ్రహాన్ని చేతుల్లోకి తీసుకుని పరీక్షగా చూడసాగింది.

వెనకనుంచి అతడు "దాన్ని మా పెళ్ళి రోజునాడు కొనిపించింది మా రమ. ఎలా వుంది?" అనడిగాడు.

ఆమె ఏం మాట్లాడక ఆ విగ్రహంవంక తదేకంగా చూసి, తిరిగి దాన్ని యథా స్థానంలో వుంచి, కదిలి మరో గదిలో కెళ్ళింది.

అతడూ ఆమెతోపాటుగా ఆ గదిలోనికి ప్రవేశించి వేసుకున్న ప్యాంటూ, షర్టు విడిచి లుంగీ ధరించేడు. ఆ పైన వంటిపైనున్న బనీను తీసి, టవలు భుజాన వేసుకున్నాడు.

ఆమె ఇవ్వేమీ గుర్తించనట్టుగా గది మధ్యగా నిల్చుని చుట్టూ చూస్తోంది. డబుల్ కాట్స్, వాటిపైన రబ్బరు పరుపులు ఆకర్షణీయమైన దుప్పట్లతో కప్పబడి వున్నాయ్. తెల్లని తలగడల గలీబులపైన చిలుక, గోరెంకల బొమ్మలు, "గుడ్‌నైట్" లాంటి పదాలు రంగు రంగుల దారాలతో ప్రతిభావంతంగా అల్లబడి వున్నాయ్. వాటికాస్త దూరంగా డ్రెస్సింగ్ టేబిలు, దానికి నిలువుటెత్తు అద్దం—దానిలో మంచంపైని మనుష్యులుస్పష్టంగాకన్పించేలా అమర్చబడి వుంది.

ఆమె డ్రెస్సింగ్ టేబుల్‌పైనున్న ఫొటో ఫ్రేముని చేతులోకి తీసుకుని పరీక్షగా చూడసాగింది.

"నేనూ-మా రమ కలిసి ఈ మధ్యనే తీయించుకున్నాం" అన్నాడతను.

ఆమె ఆ స్త్రీమూర్తి వంక పరీక్షగా చూసింది. పెద్ద అందగత్తె కాకపోయినా మొగుడి ప్రక్కనుండటంవల్ల కాబోలు నిండుగా, హుందాగా వుంది. ఇంటిని గురించి, భర్త గురించి తీసుకున్నంత శ్రద్ధ తనపైన చూపించుకోపోవటంవల్ల నిరాడంబరంగాను. సింపుల్‌గాను ఉంది. కాని ఆమె కళ్ళలో ఏదో కాంతి, గర్వం కన్పిస్తున్నాయ్.

అతడు కదిలి లోనికెళ్ళబోతూ "కాఫీ టీ లాంటివి తాగాలనుకుంటే అన్నీ అక్కడున్నాయ్. కలుపుకొని తాగొచ్చు. అయిదునిముషాల్లో స్నానం చేసొస్తాను" అంటూ దొడ్లోకి నడిచేడు.

ఆమె మధ్య గదిలోంచి, వంటగదిలోకి తొంగి చూసింది. అతడు చెపుతున్నట్టుగా అన్నీ ఒక పద్ధతి ప్రకారం అమర్చబడి వున్నాయ్.

ఆమె తృప్తిగా తలాడించి గది మలుపుకొచ్చి నిల్చుంది. ఆ ఇంటి అలంకరణని చూస్తున్నకొద్దీ ఆమెలో ఏదో పోగొట్టుకున్నట్టు లోటు - తన ఊహల్లో తనాశించి, బ్రతకలేకపోతున్న జీవితాన్ని అద్దంలో దర్శించుకున్నట్టు ఎదుటతని ఆ ఇల్లాలు నిర్మించుకున్న ఆ మమతల సామ్రాజ్యంలో ప్రవేశించిన మరమనిషినన్న భావన, పవిత్రమైన దేవాలయంలో ప్రవేశించిన పాపిలాగా.

... ...

పది నిముషాలతర్వాత అతను స్నానం పూర్తిచేసి లోనికొచ్చాడు. తలని శుభ్రంగా తుడుచుకుని, నీటుగా దువ్వు



కనీసం మల్లెపూవంత మంచితనం; అణువంత ఆత్మగౌరవం,
ఆత్మసౌందర్యం; ఇసుమంత వ్యక్తిత్వం తనలో వున్నాయని విశ్వసించే
ప్రతి వ్యక్తి తప్పక చదవ వలసిన రచనలు...
నిస్సందేహంగా తెలుగులో ఇంత నిశితంగా, నిష్కర్షగా, నిర్భయంగా

రావి శ్రీమన్నారాయణ M.A.

మాత్రమే వ్రాయగల
4 వినూత్నపంథా, సరికొత్త సాంఘిక నవలలు...

1. బకాసురుడి బ్రదర్స్! ...25 రూ.
2. బోగస్ బతుకులు .....15 రూ.
3. ఇన్‌స్పెక్టర్ ఇందిర .....15 రూ.
4. తెలుగు మోసం జిందాబాద్! 15 రూ.

నెం.1 ప్రపంచస్థాయి గెటప్ ఇవ్వబడిన పై 4 నవలలకు
రిజిస్టర్డ్ పోస్టేజి ఉచితం. 55 రూ॥ M.O. చేస్తే మొత్తం 4 నవలలు
రిజిస్టర్డ్ పోస్టుతో మీకందుతాయి. లేదా 20 రూ॥ M.O. చేస్తే,
40 రూ॥కు V.P.గా పంపబడతాయి.

Varalakshmi Publications PHONES: 443500 446000
11-2nd st., B.N.ROAD, T.NAGAR, MADRAS-600017.

కున్నాడు. లేచి ఆత్రంగా ముందు గదిలో కొచ్చాడు.

ఆమెక్కడ లేదు.

ఏమైంది, ఎక్కడి కెళ్ళిందని అనుకుంటూ తలుపు తీసి వాకిట్లోకి చూసేడు కాని అక్కడా లేదు. అతడికేమీ అర్థం కాక మళ్ళీ మధ్య గదిలో కెళ్ళాడు. ఏమైంది-చెప్పకుండా అంత అకస్మాత్తుగా ఎందుకలా వెళ్ళిపోయింది?

అలా ఆలోచిస్తున్న అతడి బుర్రలోకి ఏదో అనుమానం ప్రవేశించటంతో, అతడి మొహంలో భయం, తాలుకు ఛాయలు గోచరించాయ్. వెంటనే తను విడిచిన ప్యాంటులోంచి మనీపర్సు తీసి చూసుకున్నాడు. దానిలో ఉంచిన డబ్బు యథావిధిగా వుంది.

స్నానానికి వెడుతూ డ్రెస్సింగ్ టేబులు పైన ఉంచిన ఖరీదయిన తన రిస్టువాచీ కోసం చూసేడు. అది తానెక్కడ ఉంచాడో అక్కడే ఉంది. వెంటనే బీరువా తీసి భార్య తాలూకు పట్టుచీరెలు లెక్క చూసేడు. అవీ సరిగానే ఉన్నాయ్.

మరెందుకలా చెప్పకుండా మాయమైనట్లు?

ఆమె అడిగినంతా ఇస్తానన్నాడు అయినా ఎందుకెళ్ళిపోయింది? అతడికేం అర్థం కాక ముందు గదిలోకొచ్చి సోఫాలో కూర్చున్నాడు.

అపుడు చూసేడు.


తనూ, తనభార్య కలిసి తీయించుకున్న ఫొటో ఫ్రేమ్ అక్కడ టీపాయ్ పై వుంది.

అది చూసేక అతడికాశ్చర్యం వేసింది. అక్కడీ డ్రెస్సింగ్ టేబుల్పై ఉండవలసినది, ఇక్కడెందుకుందనుకుంటూ దాన్ని చేతిలోకి తీసుకు చూసేడు.

అతడికి దానిపై రెండు నీటిచుక్కలు కన్పించినాయ్.

అతకా సంగతే గమనించనట్లు తన లుంగితో ఆ ఫ్రేముని శుభ్రంగా తుడిచి మళ్ళీ టీపాయిపై వుంచి అక్కడున్న భార్య వ్రాసిన ఉత్తరాన్ని చేతిలోకి తీసుకుని తిరిగి చదవటం ప్రారంభించేడు.

... ...



లక్ష్మీనరసమ్మగారు "జూ" కెళ్ళారు సరదాగా. జూలో ఇద్దరు పనివాళ్ళు ఓచోట దిగాలుగా కూర్చుని కనిపించారు.

"ఏమిటలా ఉన్నారు?" అడిగింది లక్ష్మీనరసమ్మగారు ఆప్యాయంగా.


"ఏనుగు చచ్చిపోయిందండీ" అన్నారు వాళ్ళు కన్నీళ్ళు తుడుచుకుంటూ.

"అయ్యో పాపం! మీకు ఆ ఏనుగంటే ఎంతో ప్రేమ కాబోలు కదూ?"

"ప్రేమాకాదు-గుడ్డూకాదు 'జూ' వార్డెన్గారు ఇప్పుడు మమ్మల్నిద్దరినీ దానిని పాతిపెట్టడానికి గొయ్యి తవ్వమంటున్నారు." అన్నాడొకడు చిరాగ్గా.



జుట్టెల్ల విరియ బూసింది
గట్టు గుండెలు కరగ, మెట్టు కన్నులు చెదర
నాతోట మందార మాటలాడింది...
——— చావలి బంగారమ్మ



న(మస్కా)రం

పోట్లూరు సుబ్రహ్మణ్యం

"నమస్కారం సార్" తన ముప్పైఒకటో నమస్కారం చేసాడు సుబ్బారావు.

"ఏమిటోయ్ సుబ్బారావ్. ఏదో పనుండి వచ్చినట్టున్నావ్"

"ఏంలేదు సార్. విజయబాబుగారు ఎలా ఉన్నారో కనుక్కుందామని వచ్చాను. రెండు ఉత్తరాలు వ్రాసినా జవాబులేదు సార్" అందమైన అబద్ధం ఆడాడు.

"వాడికేమోయ్. వాడు మహర్జాతకుడు. మనమే ఇలా గుండేది" కొడుకు విషయం చెబుతూంటే ఎంతో గర్వంగా ఫీలవుతున్నాడు ఎమ్మెల్యే.

"సార్! ఈసారి మీ ఉత్తరంలో నా నమస్కారాలు తెలియజేయండి"

"ఒట్టి నమస్కారాలు తప్ప ఇంకేమివ్వగలవులే నువ్వు" సుబ్బారావువైపు పరాన్నజీవి (పారసైట్)ని చూసినట్లు చూశాడు.

ఎమ్మెల్యేగారి భార్య భర్తకు కాఫీతెస్తూ సుబ్బారావుని చూసి "అరె సుబ్బారావ్ ఎప్పుడు వచ్చావోయ్. నీకూ్కడా కాఫీ తెమ్మంటూనుండు" అంటూ లోపలికి కేకేసింది. పనిమనిషి కాఫీతెచ్చి సుబ్బారావు కిచ్చింది.

సుబ్బారావు ఈ అకస్మిక అభిమానాన్ని భరించలేక ఏదో అనుమానమొచ్చి "అమ్మా! మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు తెమ్మంటారా" అని విన్నవించుకొన్నాడు.

"నాయనా సుబ్బారావూ. నువ్వు మావాడి స్నేహితుడవు నీచేత కూరగాయాలు తెప్పిస్తామా. మాకూ పనిమనుషులున్నారు గదా" తృప్తిగా అందామె

"నన్ను ఎలా భావించినా ఫరవాలేదు నాకుమాత్రం ఏదయినా పని చెప్పండి" తిరుగులేనట్లు అడిగాడు.

"సరే నాయనా....ఏదో సరదాపడుతున్నావ్ నీ కోరిక నెందుకు కాదనాలి. కాస్త ఆ గదిలో బూజు దులిపిపెట్టు నాయనా, పనిమనిషికి అందడంలేదు" అంటూ ఓ మూల గది చూపించింది.

''అలాగేనండీ అమ్మగారూ" అంటూ కాఫీ త్రాగడం పూర్తిచేసి గదిలోకి వెళ్ళి చీపురు, గది తుడిచే వెదురుగడ అందుకొన్నాడు.

సుబ్బారావు గదంతా పూర్తిగా తుడిచి బయటకొచ్చేసరికి గంటయింది.

ఇప్పుడు అతనికి క్రొత్తరూపం వచ్చేసింది గుడ్డలంతానల్లగాఅయిపోయాయి. తలంతా బూజుతో వేళ్ళాడుతూ అప్పుడే దీర్ఘ తపస్సులోంచి లేచి వచ్చినమునిలా ఉన్నాడు.

"చాల సహాయం చేసావు నాయనా. ఏదో పనిమీద వచ్చినట్టున్నావు. ఏమిటో చెప్పు" అంది ఎమ్మెల్యేగారి భార్య సుబ్బారావు శ్రమని గుర్తించి.

సుబ్బారావు నీళ్ళు నమిలాడు.

"సందేహించక చెప్పు నాయనా"

సుబ్బారావు నెత్తిమీద వేలాడే బూజును ఒక చేత్తో తీసివేసికొంటూ "తమరు దయతలిస్తే ఒక విషయం చెబుతానండీ" అంటూ వినయం నటించి, అయ్యగారు దయతలవక ముందే, లేక అయ్యగారు దయతలచినట్లు చెప్పకముందే అసలు విషయం తన హావభావ ప్రకటనలను జోడించి చెప్పాడు.

''సార్ ఈ ఉద్యోగం తప్పక వస్తుందని మా బావమరిదికి ప్రామిస్ చేసాను. ఈ సహాయం చేయలేకపోతే మా మామగారి ముందు తల ఎత్తుకొని తిరగలేను సార్. నా పెళ్లాం పుట్టింటికి పోతుంది. పిల్లలు మాట వినరు. నా ప్రెస్టేజి ఈ ఇష్యూ మీద ఆధారపడి ఉందిసార్" మొరపెట్టుకున్నాడు సుబ్బారావు.

ఎమ్మెల్యేగారు ఇబ్బందిగా ముఖంపెట్టి "అరెరె....సుబ్బారావ్ ఇంకొంచెం ముందు రావలసింది. దాన్ని మా దూరపు బంధువుల అబ్బాయి నారాయణకు ఇప్పిస్తానని మాటిచ్చాను. ఏమనుకోకు" బాధపడుతూ అన్నాడు.

'సార్ .... సార్ .... అమ్మగారూ...అమ్మగారూ" ఆవు తంతూంటే దూడ పాలకోసం ఎగబాకినట్టుంది సుబ్బారావు బతిమలాడడం. అతనికి, తన కళ్ళముందే తన అరచేతిలోని పదివేలరూపాయలనోట్లు రెక్కలొచ్చి ఎగిరిపోతున్న అనుభూతి కలిగింది.

"సుబ్బారావ్ వర్రీకాకు. ఈసారి అదెంతపనయినా నీకే చేస్తాను" అంటూ ఎమ్మెల్యేగారు టేబుల్ సొరుగులోంచి ఒక కవరు తీసాడు. "ఇది నారాయణకు ఉద్యోగమివ్వవలసినది అని వ్రాసిన ఉత్తరం. నమ్మకస్తుడవని నీకిస్తున్నాను జాగ్రత్తగా తీసుకువెళ్లి మేనేజరుకివ్వు" అంటూ కవరు సుబ్బారావు చేతితో పెట్టాడు.

సుబ్బారావు కారబోయే కన్నీటిని రెప్పలతో ఆనకట్ట కట్టి, వచ్చే ఏడుపును గొంతు దగ్గర బిగపట్టాడు. దీనికి అమ్మగారు కూడా తన ఓదార్పు మాటలతో కొంత సాయపడ్డారు. తినవలసిన ఆహారాన్ని తన చేతులమీదుగానే ఇంకొకరికి ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడినట్టు ఉత్తరం తీసుకుని బయలుదేరాడు.

సుబ్బారావుకు ఇతరుల ఉత్తరాలు చదవడమంటే ఐస్‌క్రీమ్ తిన్నట్లుంటుంది. దారిలో దాన్ని విప్పి పూర్తిగా చదివాడు. 'ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఉద్యోగం నారాయణకివ్వాలి' అని స్ట్రాంగుగా రాసి ఉంది అందులో. ఇంటికి వెళ్ళేసరికి ఆత్రుతగా ఎదురు చూస్తున్న తన బావమరిది నారాయణ, ఆశగా చూస్తున్న భార్య అలివేలు తనచుట్టూ చేరి చేతులు పట్టుకున్న పిల్లల్ని చూసేసరికి అతనికి ఒక పరిష్కారం మెదిలింది. అందరికీ ధైర్యం చెప్పాడు.

కుటుంబ సభ్యులంతా నిద్రాదేవి ఒడిలో వాలిన తరువాత సదరు ఉత్తరాన్ని బయటకు తీసాడు సుబ్బారావు అతి చాకచక్యంగా 'కె' అనే ఇంగ్లీషు అక్షరాన్ని 'ఆర్' గా రుద్దేశాడు. ఫలితం ఇప్పుడు తన బావమరిది ఆర్. నారాయణకు ఈ ఉద్యోగం వస్తుంది – అంటే తన బావమరిది ఇవ్వబోయే పదివేల రూపాయలు తనకు చెందుతాయన్న మాట.


మరునాడు ఉదయం ఉత్తరం మేనేజరుకు అందించడం, ఆయన ఆ ఉత్తరం చూసి తన ప్రమోషనుకు ప్లాను వేసుకొంటూ ఆనందంగా సుబ్బారావు బావమరిదికి ఉద్యోగం ఇవ్వడం జరిగిపోయింది. సుబ్బారావు బావమరిది ఎగిరి గంతేసి ఊహాల్లో రెక్కలు చేసుకుని ఇంట్లోవాలి రెండోరోజే ఎకరం పొలం అమ్మి పదివేలు తీసుకొచ్చి బావగారి దోసిట్లో పోసేసాడు. ఎమ్మెల్యేగారు ఏం చేస్తారోనని ఒకవైపు భయపడుతూనే, చేతిలో పడ్డ డబ్బు చూసుకుని పరమానందం చెందాడు. "సుబ్బారావుది తలకాయంత గుండె" అన్న



కృష్ణమూర్తి : సత్యభామా, నువ్వు ఒక్కమాట మాట్లాడితే చాలు ప్రపంచంలో అందరి కంటే నేనే అదృష్టవంతుడిననుకుంటాను! చెప్పు! నన్ను పెళ్లి చేసుకుంటావా?

సత్యభామ : చేసుకోను!

కృష్ణమూర్తి : థాంక్స్! అదే నేను కోరుకుంది.



స్నేహితుల ఉవాచ ఇప్పుడు నిజమయింది.

సుబ్బారావు ఇలా తన బంధువర్గానికి, స్నేహితులకు, ముఖం ఎరిగినవాళ్ళకు తగు ఆర్థిక లాభం పొందే ప్రజాహిత కార్యాలు చేస్తూండగా పదిహేనురోజుల తర్వాత ఒక ఆదివారం ఉదయం ఎమ్మెల్యేగారి దగ్గరనుండి ఆహ్వానం వచ్చింది. సుబ్బారావు ఏంచేయాలో తోచక అలాగే ఉండిపోయాడు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు మరలా పిలుపు రావడంతో బయలుదేరక తప్పలేదు.

సుబ్బారావు ఎమ్మెల్యేగారి ఇంటిముందు కొచ్చేసరికి మెయిన్‌గేటులోంచి బయటకు వస్తూ ఆయనగారి కారు కనిపించింది. డ్రైవరుకు చెయ్యి ఊపి కారు ఆపాడు. కారులో డ్రైవరు మాత్రమే ఉన్నాడు.

"సాబ్! అమ్మగారు హైదరాబాదునుంచి వస్తున్నారు స్టేషనుకు వెళుతున్నాను"

"అలాగా! అయితే నేనూ వస్తానుండు" అంటూ డోర్ తీసుకొని ఫ్రంట్ సీటులో కూర్చున్నాడు.

సుబ్బారావుకు ఆ కుటుంబంతో వున్న సన్నిహిత్వం డ్రైవరుకు తెలిసి ఉండడంతో మరేం అనలేదు. కారు రైల్వే స్టేషను చేరుకుంది.

సుబ్బారావు ఆలోచనల వేడితో కాలిపోతున్నాడు. ఎన్నెన్నో ప్లాన్లు వేస్తున్నాడు. ఏ ప్లానూ సమంజసంగా ఉండడం లేదు. తను చేసింది చిన్న పనేమీగాదు. మోసంచేసి తన బావమరిదికి ఉద్యోగం ఇప్పించుకున్నాడు. అంత వరకూ బాగానే వుంది. కాని ప్రస్తుతం ఈ ప్రమాదంనుంచి తప్పించుకోవడమెలా? ఆలోచిస్తున్న అతనికి ఎంతో సేపటికిగాని ఒక అయిడియా రాలేదు. ఆ అయిడియా ప్రకారం అసలువిషయం

చెప్పకుండా అమ్మగారిదగ్గర అభయహస్తం తీసుకోవడం, తర్వాత ఎమ్మెల్యే గారిమీద శర పరంపరగా నమస్కార బాణవర్షం కురిపించి దాన్ని మాఫీ చేసుకోవడం!

ఇంతలో ట్రెయిను వచ్చి ప్లాట్‌ఫారం మీద ఆగింది. అమ్మగారు మహా కాయాన్ని మోసుకుంటూ ట్రెయిన్‌లోంచి దిగింది, సుబ్బారావు చిరునవ్వు నవ్వి ఒక విలువయిన నమస్కారబాణం వదిలాడు.

పోర్టరు, డ్రైవరుతో పోట్లాడి, మెడకొకటి, నెత్తినొకటి, చేతుల్లో రెండు శాస్త్రీలు పుచ్చుకొన్నాడు. పోర్టరు రూలు పొజిషన్ వివరిస్తే, సుబ్బారావు అమ్మగారి హోదాను నాలుగెత్తులు పెంచి తెల్లవారి ఇంటికొస్తే నాలుగురూపాయలు ఇస్తుందని చెప్పాడు.

సుబ్బారావు డ్రైవరు సహాయంలేకుండానే సామానంతా డిక్కీలో సర్దాడు. అమ్మగారు సుబ్బారావు వినయవిధేయతలకు ఎంతో ఆనందించింది. సుబ్బారావు జరిగిన విషయం చెప్పకుండా అయ్యగారు తన మీద కోపంగా ఉన్నారని, తనను రక్షించాలని కోరాడు. అమ్మగారు శ్రీకృష్ణుడు పోజు పెట్టిఅలాగేనని అభయమిచ్చింది.

ఇంట్లోకి వచ్చిన భార్యను ఎంతో ఆప్యాయంగా పలకరించిన యమ్మెల్యేగారు, సామానులతో వెనకనేవచ్చిన సుబ్బారావును ఉరిమి చూసాడు-అతని కళ్ళు తీక్షణంగా మారాయి.

"నేను చెప్పిందేమిటి?నువ్వు చేసిందేమిటి" గద్దించాడు.

"మీరు సుబ్బారావును ఏమనకండి. అతను చాల మంచివాడు'' అంటూ లోపలికి వెళ్ళింది.

అమ్మగారి వెనుకనే తలవంచుకొని వెళ్ళబోయిన సుబ్బారావును "ఆగు" అంటూ హుంకరించాడు.

'సార్ తప్పయిపోయింది, క్షమించండి" తన అంబులపొదిలోంచి ఒక బాణంతీసి



అయిదు నిమిషాలయినా నోరు విప్పలేక, దిగులుగా దీనంగా, కూర్చున్న పేషంట్‌నిచూచి డాక్టరుగారు ఎలాగయినా అతనికేం జబ్బో కనుక్కోవాలనుకున్నారు.

"చూడు నాయినా! నువ్వు బ్రాందీ, విస్కీల్లాంటివి తాగుతావా!"

"ఉహూ!"

"సిగరెట్లు తాగుతావా?"


"ఉహూ!"

"ఆడ పిల్లల వెంట పడడం లాంటిదేమయినా వుందా?"

"లేదండీ!"

"అయితే మరి నన్నేంచెయ్యమంటావో చెప్పు!" విసుక్కుంటూ అన్నాడు డాక్టరు.

"నాకు శుభ్రంగా బతకాలనుంది బాబోయ్-నాకు సహాయం చేయండి!" డాక్టరు మీదపడిపోయి భోరునఏడ్చేశాడు పేషంట్.



వదిలాడు రెండు చేతులు మోడ్చి నమస్కరిస్తూ.

ఆయన ఉగ్రుడయిపోయాడు. "నీవు చేసింది చిన్న తప్పనుకొన్నావా క్షమించడానికి. నన్ను చీట్ చేసావు. ఈ ఊర్లో నన్ను మోసం చేయగల ధైర్యం ఇప్పటి వరకూ ఎవడికీలేదు" తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాడు.

సుబ్బారావు తన అంబులపొదిలోంచి వరుసగా ఆగ్నేయాస్త్రము, వాయవ్యాస్త్రము, వరుణాస్త్రము వదలడం మొదలు పెట్టాడు. మొదట నిటారుగా నిలబడి రెండు చేతులతో నమస్కరించాడు. తరువాత వంగి నమస్కరించాడు. చివరగా మోకాళ్ళమీద కూర్చొని నమస్కరించాడు. అయినా యమ్మెల్యేగారు తన తిట్ల ప్రవాహం ఆపలేదు. "ఇక లాభం లేదు బ్రహ్మాస్త్రం ఉపయోగించక తప్పదు" అనుకొన్నాడు. అనుకొని చుట్టూ చూసాడు ఎవరయినా ఉన్నారేమోనని– సుబ్బారావుకు బ్రహ్మాస్త్రం వదిలేముందు అలా చూడడం అలవాటు, బ్రహ్మాస్త్రం యొక్క విలువ అటువంటిది.

ఎవరూ లేరని తీర్మానించుకొన్న తరువాత తన అంబులపొదిలోంచి బ్రహ్మాస్త్రం తీసి వదిలాడు. సుబ్బారావు ఒక్కసారిగా బోర్లాపడి ఆయన రెండు కాళ్ళూ పట్టుకొన్నాడు. ఆయన పడబోయి ప్రక్కనే ఉన్న స్థంభం ఆధారం చేసుకొని నిలబడ్డాడు. అయినా సుబ్బారావు కాళ్ళు వదల్లేదు. చివరకు సుబ్బారావు వదలిన బ్రహ్మాస్త్రం ధాటికి ఆయనగారు చల్లబడక తప్పలేదు.

ఈ లోపల అమ్మగారు స్నానంగట్రాచేసి హాల్లోకి వచ్చారు. ప్రస్తుత సన్నివేశం చూసి "ఇంకా మీరు సుబ్బారావును వదిలి పెట్టలేదా" అంది కోపంగా.

"నేనెప్పుడో వదిలి పెట్టాను, అతనే నన్ను వదలడంలేదు" అన్నాడు కంగారుగా.

అమ్మగారి మాటంటే సుగ్రీవాజ్ఞ మరి.

o o o o

"మీ కోసం ఎవరో వచ్చారండి" అంది సుబ్బారావును తట్టి లేపుతూ ఆతనిభార్య.
"ఎవరు" అన్నాడు నిద్రలోంచి లేవకుండానే.
"ఎవరోనండి చాలమంది ఉన్నారు."
సుబ్బారావుకు మత్తు క్షణంలో దిగిపోయింది. ఆశ్చర్యంగా బయటకువచ్చాడు. గుమ్మం ముందు అష్టదిగ్గజాల్లా నిలబడి ఉన్న ఎనిమిది మంది మనుషులూ ఏక కంఠంతో "దయగల మహాప్రభువులు" అంటూ అరచి సుబ్బారావు కాళ్ళమీద పడి సాష్టాంగ నమస్కారం చేసారు.
"అయ్యన్నండీ నా పేరు" పరిచయం చేసుకొన్నాడు నాయకుడు.
'అ' నుంచి 'ఏ' వరకు కూర్చినట్లు ఒక్కొక్కరు తమ పేరు చెప్పకొని తమకు తాము పరిచయం చేసుకొన్నారు.
"నాకు చందాలిచ్చే అలవాటు లేదు. ఇక దయచేయండి" గంభీరంగా అన్నాడు సుబ్బారావు.
పేరు చెబితే ఎటువంటి పనయినా అవుతుందని ఈ ఊళ్ళంతా తెలుసు. కనుక మా అందరికి రిక్షాలు లోనులో ఇప్పించి పుణ్యం కట్టుకోండి. నెలనెలా వాయిదాలు కడతాం" వచ్చిన పని చెప్పాడు నాయకుడు.
"ఇదేమన్నా ధర్మసత్రమా! నేనేమయినా ధర్మరాజునా రిక్షాలు లోనులో ఇప్పించడానికి" పైకి విసుక్కొన్నాడు సుబ్బారావు. లోలోపల తనకు ఇంత ప్రాధాన్యత ఇచ్చినందుకు ఉబ్బిపోతూ.
"సార్! నేను రిక్షావాళ్ళకు ప్రెసిడెంటుని. నమ్మకాని పెట్టింది పేరు. తమరా ధర్మప్రభువులు. మీరు మాకురిక్షాలిప్పించారంటే మా ఎనిమిది రిక్షాల్లో మీరు గాని, మీ ఇంట్లో మనుషులు ఎవరైనా గాని ఎప్పుడయినా, ఎక్కడయినా ఫ్రీగా పోవచ్చు. మేము మీ దగ్గర రిక్షాకు కూలి తీసుకోమని మనవి చేసుకొంటున్నాను" అన్నాడు నాయకుడు.
మిగతావాళ్ళంతా అవునన్నట్లు తల వూపారు.
ఇంట్లో అందరికీ రిక్షాలు ఫ్రీ అనేసరికి సుబ్బారావు గుండె ఆనందంతో ఉక్కిరిబిక్కిరయిపోయింది, ఒక్కక్షణం ఆలోచించి, అందర్నీ మరుసటి రోజు ఉదయం రమ్మని, లోను ఇప్పిస్తానని అభయహస్తం పారేసాడు.
మరునాడు ఉదయాన్నే వినయవిధేయతలతో నమస్కారం చేసి తన ఇంటి ముందు నిలబడ్డ అష్టదిగ్గజాలను తనతో బాంకుకు తీసుకువెళ్ళాడు సుబ్బారావు. ఆరోజు ఆఫీసుకు క్యాజువల్ లీవు పడేసాడు. సుబ్బారావుకు యమ్మెల్యేగారి ద్వారా బాంకు మేనేజరు తెలుసు. అందుకే బాంకు మేనేజరు సుబ్బారావును సాదరంగా ఆహ్వానించాడు
బాంకు మేనేజరు వాళ్ళిచ్చిన అప్లికేషన్లు పరిశీలించి "ష్యూరిటీ ఏమిస్తారు" అంటూ సుబ్బారావువైపు చూసాడు. సుబ్బారావు వాళ్లవైపు చూసాడు. అష్టదిగ్గజాలు రెండు చేతులెత్తి నమస్కరిస్తూ తమ దగ్గర సెకండు హాండులో కొన్న బట్టలు, దేవుడిచ్చిన శరీరంతప్ప మరేమీ లేవన్నట్లు సంజ్ఞ చేసారు.
సుబ్బారావుకు 'రిక్షాలు-ఫ్రీ సర్వీసు' పదేపదే మెదలుతుండడంతో తన ఇల్లును ష్యూరిటీగా పెట్టాడు. దాంతో మేనేజరు సంతోషించి లోను శాంక్షనుకు సంబంధించిన పనుల్లో మునిగిపోయాడు.



LAKSHMI PUBS

అష్టదిగ్గజాల ముఖాలు నక్షత్రాల్లా వెలుగుతూ ఉంటే, సుబ్బారావు నక్షత్రమండలంలోని చంద్రుడిలా ప్రకాశించసాగాడు. చక్రవర్తికి అభివాదం చేసినట్లు అతనికి అడుగు అడుగుకు నమస్కారం చేస్తూ సుబ్బారావును పొగడ్తలతో ముంచేసారు అష్టదిగ్గజాలు.

ఇప్పుడు కొత్త రిక్షాలతో అష్టదిగ్గజాలు కళకళలాడిపోతున్నారు. సుబ్బారావు, అతని కుటుంబ సభ్యులు కింద కాలు పెట్టడంలేదు, సుబ్బారావు ఆఫీసుకు రిక్షాలో వెడుతున్నాడు. పూర్వం భార్యగాని, పిల్లలుగాని ఎంతపోరు చేసినా మైళ్లకు మైళ్ళు నడిపించేవాడేగాని రిక్షాకు పైసా పెట్టేవాడుకాదు. ఇప్పుడు పిల్లలు స్కూలుకు పోవాలన్నా, భార్య షాపింగుకు వెళ్ళాలన్నా, బంధువులు వస్తున్నా రిక్షాలు సిద్ధంగా ఉండాల్సిందే. రోడ్డు మీద రొద పెడుతూ తిరిగే టౌను బస్సుల్లా, ఆ ఎనిమిది రిక్షాల్లో ఏదో ఒకటి దారిలో తటస్థపడుతూ ఉండేవి. గుప్తులకాలం నాటి స్వర్ణయుగంలాఉంది సుబ్బారావు పని.


o o o o

ఆరోజు సుబ్బారావు ఇంటిముందు కాలు గాలిన పిలిన పిల్లిలా తిరుగుతున్నాడు. రోజూ ఉదయం పదిగంటలకే వచ్చేరిక్షా పదకొండు గంటలయినా రాలేదు. వంతు ప్రకారం ఈరోజు ఎలమంద రిక్షా రావాలి. వాడు రాకపోతే పోయింది. వాడి ముఠాలో వాళ్ళు ఒక్కరూ కనిపించరే అనుకొన్నాడు. చివరకు ఒక నిశ్చయానికి వచ్చి వీధి చివరివరకూ నడచివెళ్ళాడు. అక్కడొక ముసలిరిక్షా వాడు కనిపిస్తే వీళ్ళంతా ఎక్కడికి పోయారని అడిగాడు.


"ఆళ్ళు ఇంకెక్కడున్నారు బాబూ. అర్ధరేత్తిరి పెళ్ళాం పిల్లలతో గుడిసెలు కాలీజేసి లారీలో ఎల్లిపోయిన్రు. మద్రాసుకు పోయిన్రో, మహారాట్రికో తెలవదు. ఆళ్ళని నమ్మడానికి లేదు సార్. దొంగలంజా కొడుకులు" ముసలివాడు పళ్ళు కొరుకుతూ కోపంగా అన్నాడు.

అంతే! సుబ్బారావు గుండె కొట్టుకోవడం మానేసింది. ఒక్కొక్కరు నెలకు వంద చొప్పున ఇరవై అయిదు వాయిదాలు కట్టాలి. అయితే వాళ్ళు కట్టింది అయిదు వాయిదాలు మాత్రమే. అంటే నాలుగు వేలు తీరిపోయిందన్నమాట. ష్యూరిటీ ఇచ్చినందుకు తను మిగిలిన పదహారు వేలు కట్టాలి. ఎంత ఘోరం? సువబ్బారావు దుఃఖంతో కుంగిపోయాడు.

ఆలోచనల్లోంచి తేరుకొని, కర్తవ్యం స్ఫురించగా పోలీసుస్టేషను వైపు పరుగెత్తాడు పూర్ సుబ్బారావు. ●



WIN PRICES WORTH RS.40000



9		12
	6	

మొదట చేరిన 5 ఎంట్రీలకి మిక్సర్ ఉచితం. బహుమతులు : టి. వి. లేక టేప్ రికార్డర్. కన్సొలేషన్ బహుమతులు : నేషనల్ టు ఇన్ వన్ మోడల్ ట్రాన్సిస్టర్ 310 రూ॥లకే. అమ్మకం ధరపై వ్యాపార అభివృద్ధి పథకంపై. పైవిధంగా 9 గళ్ళు గీసి 6 నుంచీ 14 వరకు అంకెలని ఒకసారే ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 30 రావాలి. 15 రోజుల్లో ఎంట్రీలు చేరాలి. మొదట 10 ఎంట్రీలకి రిస్ట్ వాచీ ఉచితం.

(మాదిరి మొత్తం 33)

10	15	8
9	11	13
14	7	12

OLYMPIC TRADERS (C 29)
P. B. NO. 9425 Delhi-110051

85000 రూ॥ విలువైన బహుమతులు గెలవండి.

22	27	20
21	28	25
23	19	29

(మాదిరి మొత్తం: 69)

ఎంట్రీ ఉచితం: మొదటి 10 ఎంట్రీలకి వాచీ ఉచితం. బహుమతులు : టీ.వి. టేప్‌రికార్డర్, మోటర్ సైకిల్. కన్సొలేషన్ బహుమతులు : జెనెవా టు ఇన్ వన్ మోడల్ అమ్మకం ధరపై 310/– లకే వ్యాపార అభివృద్ధి పథకంపై

9 ఖాళీగళ్ళలో పైవిధంగా 18 నుంచి 26 వరకు అంకెలని ఒకసారే పుపయోగిస్తూ ఎటు కూడినా మొత్తం 66 రావాలి. 20 రోజుల్లో ఎంట్రీలు చేరాలి.

TELESTAR AGENCIES (C 29)
358 **Ramnagar Extn Delhi-51.**

తా...తీ

సి. ఆనందారామం

'తా...తీ'

ఇది నీకు న్యాయం కాదు.

నువ్వు సంఘ శ్రేయస్సు కోరి, లోక కల్యాణం ఆకాంక్షిస్తూ నాతో రాజీపడి పోవటం మంచిది. నీకోసం ఫిలాసఫీ డిపార్ట్‌మెంట్ పక్కన ఉన్న మినీ రీడింగ్ రూమ్‌లో వెయిట్ చేస్తూ ఉంటాను...

నీ........."

ఉత్తరం చదివిన నలుగురమ్మాయిలూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

"ఎవరీ తాతీ?"

"ఈ ఉత్తరం రాసిందెవరూ?"

"తెల్లారిలేస్తే మన లాన్స్‌లో ఎక్కడ చూసినా జంటలే."

"కేంటీన్‌లో జంటలూ తక్కువలేరు. ఆ జంటలలో ఈ జంటని ఎవరనీ, నిర్ణయించేదెలా..."

రాగం తీసింది ఒకమ్మాయి.

"ఈ గోలంతా మనకెందుకూ? పోదాం, పదండి!" విసుక్కుంది మీనాక్షి.

ఆ ఉత్తరం డిస్పాచ్ సెక్షన్ బయట ఉత్తరాలు పడేసే టేబిల్ మీద వారం రోజులుగా పడివుంది.

"మిస్.తా....తి...భజగోవిందా యూనివర్సిటీ, హైదరాబాద్" అని వ్రాసివుంది.

ఈ ఉత్తరం ఎవరూ తీసుకోలేదు. "తా...తి" పేరు చాలా మందిని ఆకర్షించి, ఆపేరు గలవాళ్ళు ఎవరో వెతికి ఎవరూ లేరని నిర్ధారించుకున్నారు.

విజయ, అనంత, మాధురి, నళిని, మీనాక్షి ఒక జట్టు—అయిదుగురూ ఒక డిపార్టుమెంట్‌కాదు. అయినా, "ఔత్సాహిక కార్యక్రమల్లో" పాల్గొనే అలవాటు నలుగురికీ ఉండటంవల్ల స్నేహితులయ్యారు. మీనాక్షి తప్ప మిగిలిన నలుగురూ ఉత్తరం విప్పి చదవటానికి నిర్ణయించుకున్నారు.



"మరొకరి ఉత్తరం చదవ కూడదు" అడ్డుపడింది మీనాక్షి–

"ఆ మరొకరు" ఎవరో ఈ ఉత్తరం తీసుకోకపోబట్టి కదా చదువుతున్నాం. ఫరవాలేదు- "అజ్ఞానంలో ఉన్నవాళ్ళకి మనం సహకరించి వెలుగు చూపించ వచ్చు" ఫిలాసఫీ డిపార్టుమెంట్ అనంత ప్రోత్సహించింది.

వుత్తరం నలుగురూ చదువుతున్నప్పుడు మీనాక్షి కూడా కుతూహలంగా చదవటం వాళ్ళు గమనించారు-

"అడ్రస్ మన యూనివర్సిటీదే. దీనిమీద రీసెర్చికింక స్కోప్‌లేదు-ఎవరు, ఎవరికి ఎందుకు వ్రాసారో మాత్రమే మనం తెలుసుకోవాలి"

"నా తలకాయ ఆ వుత్తరం అక్కడ పడేసి పోదాం రండి" మరోసారి విసుక్కుంది మీనాక్షి-

"అలా విసుక్కుంటావేం? పేరు తెచ్చుకుంటోన్న వర్ధమాన రచయిత్రివి- ముందు ముందు నీకిది వస్తువుగా వుపయోగపడవచ్చు" మందలించింది మాధురి-

అయిదుగురూ, మినీ రీడింగ్‌రూం చేరుకున్నారు. రీడింగ్ రూంలో మాట్లాడ కూడదని రూలు. అంచేత ఆ గదిగోడలు గుసగుసలుతో ప్రతిధ్వనిస్తుంటాయి. ఆ రూంలో విడిపోయిన జంటల లిస్టులో వున్న ఆడవాళ్ళు ఇద్దరూ, మొగవాళ్ళు ముగ్గురూ వున్నారు.

అయిదుగురూ కూడబలుక్కుని "తా... తి!" అని పిలిచారు నెమ్మదిగా. ఎవరు తిరిగి చూస్తారోనని "యస్" అంటు రెస్పాన్స్ ఇచ్చింది, ఆడపిల్ల కాదు జయనారాయణ్-స్టూడెంట్ యూనియన్ లీడర్!" తెలతెల పోయాయి ఆడపిల్లల ముఖాలు. జయనారాయణ్ అంతటితో ఆగలేదు. లేచి విజయ దగ్గిరగా వచ్చి "బయటికిరండి!మాట్లాడుకుందాం"!అని తను బయటికి నడిచాడు వాళ్ళకి తప్ప లేదు.వచ్చినట్టు ఆ యిదుగురూ చెట్టు కిందికి చేరవలసి వచ్చింది. సిమెంటు గచ్చుమీద కూచున్నారు.

"చెప్పండి? ఏం కావాలి?" అడిగాడు నారాయణ్.

"మిమ్మల్ని కాదు, పిలిచింది" గొణిగింది విజయ.

"తా.. తి! అంటే మీరా?" అడిగింది మాధురి!

"కాదు! కానీ, అది నా స్నేహితురాలి పేరు. అంచేత ఆ పేరుతో పిలవగానే నేను పలికాను."

"మీ స్నేహితురాలి......?"

నలుగురి ఎనిమిది కళ్ళు మీనాక్షివైపు తిరిగాయి.

అప్పటికే మీనాక్షి ముఖం ఎర్రగా కంది పోయి వుంది. కళ్ళలో రోషమూ, కన్నీరూ, కలగలసి మెరుస్తున్నాయి.



"అవును!" అన్నట్లుగా నవ్వాడు.

"చదివిందా?" అడిగాడు జయనారాయణ్

"చదివింది!" చెప్పారు నలుగురూ ఉత్సాహంగా.

"డెవిల్స్! బ్రూట్స్! ఇడియట్స్!" నోటికొచ్చినట్లు తిట్టేసి విసవిస వెళ్ళిపోయింది మీనాక్షి.

"ఎవర్నీ?" అన్నారు నలుగురూ

"మిమ్మల్నే లెండి, నిజం చెప్పినందుకు! నన్నయితే అలా తిట్టదు. మీకు చాలా థేంక్స్ మా పెళ్ళిలో మీకు స్పెషల్ పార్టీ ఇస్తాను!"

"పెళ్ళి అవుతుందా?" అడిగింది అనంత.

"పోట్లాడుకుని వారం రోజులయినా ఇద్దర్లో ఎవరమూ కొత్త స్నేహాలు చేసుకో లేదంటే, పెళ్ళి అవుతుందన్నమాటేగా" చెప్పాడు జయనారాయణ్.

"తా...తి అంటే? తాతకి స్త్రీ లింగమా? మీనాక్షి తాతి ఎలా అయింది?" అడిగింది మాధురి.

"క్షమించండి! ఆ కథ నేను చెప్పలేను ఏ రచయిత్రికి జీవితంలో అనుభవంలోకి రాకూడని దారుణ విషాద గాధ అది! కావాలంటే మీనాక్షిని అడిగి తెలుసుకోండి!" బరువుగా అడుగులు వేసుకుంటూ తూర్పు దిక్కుగా నడుచుకుంటూ వెళ్ళాడు. కేంటీన్ అటే!

"బోడి గొప్ప! సస్పెన్స్ అదరగొట్టేస్తున్నాననుకుంటున్నాడు."

అతడు పూర్తిగా కనుమరుగయ్యాక ధైర్యంగా అంది విజయ.

"మీనూ..." అంటూ మీనాక్షిని సమీపించబోయిన నలుగురూ ప్రణయకాల మహోగ్ర నిర్ఘాత సంఘాతిలా వున్న ఆమెని చూసి పారిపోయారు.

మాధురి అతిత్వరలో చాలా మెటీరియల్ సేకరించింది.

"మీనాక్షి - జయనారాయణ్‌ల ప్రణయ కలహ కథ ప్రకారం బెట్టిదన......."

మీనాక్షి ఒక మంచి నవల, పది పది హేను కథలూ వ్రాసి, రచయిత్రిగా చెప్పుకోదగ్గ పేరు తెచ్చుకుంది. ఎంత అంటే అప్పటికే కొంతమందికి మనసు మండి, వంకలు ప్రయత్నించేటంత!

ఒక అభ్యుదయ మహిళామండలి తల పెట్టిన సాహితీ కార్యక్రమాల్లో తనూ పార్టిసిపేట్ చెయ్యాలని ఉబలాటపడింది. జయనారాయణ్ ప్రేయసికి చిలక్కి చెప్పినట్లు చెప్పాడు.

"పిచ్చిదానా? సృజనాత్మక ప్రతిభకీ ఈ రకమైన సాహితీగోష్ఠులకీ, నక్కకీ, నాగలోకానికీ, ఉన్నంత దూరం! అలాంటిచోట్ల కనపడేదీ, వినపడేదీ, రాజకీయాలు కానీ, సాహిత్యం కాదు-నువ్వు ఇలాంటి వాటికి దూరంగా ఉండు-ఆరోగ్యంగా ఉంటావు"

మీనాక్షి వినటం చిలకలాగేవిన్నా సమాధానం మాత్రం రచయిత్రిలాగ ఇచ్చింది.

"నా ప్రతిభ అందరూ గుర్తించాలనీ, నా కృషికి తగిన పేరు నాకు రావాలనీ, ఆరాటపడటంలో తప్పు లేదు నేను వెళ్తాను" అంది. అని ఊరుకోలేదు.

"నువ్వు అనవసరంగా ఈర్ష్యపడకు;" అని అంటించింది.

జయనారాయణ్ మాట్లాడలేదు...

అంతవరకూ చెప్పి ఆగింది మాధురి.

"తర్వాత?" అడిగారు.

"తర్వాతేంలేదు. మీనాక్షి మహిళా

మండలికి వెళ్ళింది. ఆసాహితీ కార్యక్రమాలు ఏ కారణంవల్లనో ఆగిపోయాయి. అప్పటినుంచీ మీనాక్షి జయనారాయణ్‌లు మాట్లాడుకోవటం మానేసారు. అంతే."

"ఇంత చిన్న కారణానికి మాటలు మానెయ్యారు."

"అక్కడేం జరిగిందో?"

"ఇంతకీ అసలు ఈ ''తా...తి" ఏమిటి?"

అన్నివైపులనుంచీ ప్రశ్నలు.

"అది మనకి తెలిసే అవకాశం లేదు. ఆ మహిళామండలి రద్దయిపోయింది." నిరాశగా అంది మాధురి.

విజయకో బ్రహ్మాండమయిన ఐడియా వచ్చింది.

''ఆ మహిళామండలి సభ్యురాలు వెంకటమ్మగారు నాక్కొంచెం తెలుసు. మన లేడీ స్టూడెంట్స్ తరపున ఓ చిన్న సన్మానం కొట్టిస్తామని అడగటానికి వెళ్ళి ఆవిడ దగ్గిర విషయం లాగుతాను."

వెంకటమ్మ దగ్గిరకి వెళ్ళొచ్చిన విజయ, అసలు విషయం చెప్పటం మానేసి పడి పడి నవ్వటం ప్రారంభించింది.

"ఏమిటో చెప్పి ఏడువు. ఆ తర్వాత నవ్వుకో" అని మిగిలిన వాళ్ళు తిట్టాక సమ్మాళించుకుని, అక్కడికీ మధ్యలో నవ్వుతూ చెప్పింది.

వాళ్ళు "భువన విజయాని"కి పోటీగా ఒక ప్రాచీన కవయిత్రీ సమ్మేళనం ఏర్పాటుచేయాలనుకున్నారట. కవయిత్రులంతా ఒక కాలం వాళ్ళు కాదు గనుక, అందరూ స్వర్గంలో సమావేశమయినట్లు కల్పించుకున్నారట."

"వెంకటమ్మగారు ప్రాచీన కవయిత్రుల పాత్రలన్నీ ఆయా వర్తమాన కవయిత్రులకి పంచి, తాను సాక్షాత్తు సరస్వతిగా నిలబడిందట. అలా పంచటంలో మన మీనాక్షిని తాళ్ళపాక తిమక్కని చేసిందట. అక్కడ అందరూ వెటకారంగా నవ్వుకున్నారట

"నేను మధురవాణి ఏమిటి?"అని ఒకరూ "నేను మధురవాణి ఎందుకు కాకూడదు" అని ఒకరూ "ఇంతకు మధురవాణి అంధేకన్యాశుల్కంలో సావిత్రేనా?" అని ఒకరూ ఘర్షణపడి, చివరికి ప్రోగ్రాం మానేశారట. పాపం, మన మీనాక్షి మాత్రం తాళ్ళపాక తిమ్మక్కగా అదే అదే, "తా...తి"గానిలిచిపోయింది...."

"ఇంత చిన్న విషయానికి మీనాక్షి-జయనారాయణ్‌లు విడిపోకూడదు - మనం సంధి చేసేద్దాం" అని బయలుదేరారు-


వాళ్ళకి ఎదురొచ్చారు, మీనాక్షి జయనారాయణ్‌లు కబుర్లు చెప్పుకుంటూ


తెల్లబోయిన స్నేహితులతో అంది మీనాక్షి -

"నిన్ననే తాళ్ళపాక తిమ్మక్కరాసిన సుభద్రాపరిణయం, మంజరీ ద్విపద చదివాను. ఎంతో బాగుంది.

చేమకూర వెంకటకవి తన విజయవిలాసంలో దీన్లో చాలాభాగం కొట్టేసాడట. పేరు అతనికి దక్కింది. మహిళా మండలికి ఏమి తెలీదుగనుక తిమ్మక్క పేరు విని నవ్వికోవాలని నన్ను చిన్న పుచ్చటానికి నాకాపోర్షన్ఇచ్చారు. నన్ను "మీనూ" (చేపా) అని పిలవటంకంటే, విదుషీమణి అని అర్థంవచ్చే "తా...తి" అని పిలవటమే బాగుంది. వచ్చేనెల్లో మా పెళ్ళి! అప్పుడొద్దురుగాని. ఇప్పుడు డిస్టర్బ్ చెయ్యకండి."

అందర్నీ తప్పించుకుపోయారు ఆజంట.●


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril
అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు.
నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో.
చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని
నవనారిగా రూపొందిస్తుంది.
లిరిల్
తాజాదనపు సబ్బు
నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



డెత్ ఆఫ్ మాన్

శివాజీ

ఆశానిరాశల మధ్య వీధిలో అనుమానపు మొదటి మలుపులో ఆ ప్రమాదం జరిగిందట...అజ్ఞానపు ముసుగు చీకట్లో, ఆలోచనా దీపం మిణుకు మిణుకు మంటున్న సమయంలో జరిగిందట ఆక్సిడెంట్...

నలభయేళ్ళు అడ్డంగా బతికేసిన ఆరడుగుల శరీరం అతగాడిది...పోస్ట్‌మార్టమ్ గదిలో (గదిలో ప్రేమవనిలో పువ్వులు గుచ్చెత్తే చేతులుంటాయా మరి!)యంత్ర భాగాల్లాంటి చేతులతో మొదలంటా నరుకుతున్నాడు - డాక్టరు....అతగాడు ఓ పొయెట్ అనీ ఆనక క్రిటిక్‌గా మారేడనీ వినికిడి...

ఆరంభమయింది...అసలు ఆ శవం తాలూకు తల శరీరానికి ఆమడ దూరంలో దొరికిందట...."బొత్తిగా తలకాయలేమ-ఎలానో" అనుకున్న ఆసామికి దొరికిందట తల...సరే...ఆ తలనే మొదట ఓపెన్ చేసేరు కవి వైద్యుడు...కపాల మోక్షం చేయించిన వైద్యుడికి మొదట

కొన్ని ఆ ఠీన్లు దొరికాయట తలలో... (శవంగా మారకముందు ఎన్ని సార్లో ప్రేమించాడు కాబోలు) లోపలిభాగం కొంత సూన్యవనే చెప్పాలి...పోతే కళ్ళకి "మసక తెరలు" కప్పి ఉన్నాయట...నింపాదిగా తొలిగించి చూస్తే "ఒకే దృష్టి"కి అలవాటయిన కనుగుడ్లని గమనించాడు డాక్టర్...ఇంక శవం అరచేతిమీద కాంప్లెక్స్ నిర్ణయాల రాతకోతలు బోలెడు విజయవాడ రైల్వే స్టేషనుకు మల్లే ఖంగాళీగా వున్నాయట! చేతులు కాలాకా ఆకులు పట్టుకున్నట్టు... వేళ్ళచివరలు కాలిన మచ్చలున్నాయట! చేతికి ఎముక లేదట...

అర్థమైనవారి కాళ్ళు గడ్డాలు పట్టుకున్న గుర్తులున్నాయట శవం ఎడమ చేతిమీద...ఇహ గుండె.... గొంతుక భాగంగా దొరికిందట...'గుండె గొంతుకలోన కొట్టాడిన' దాఖలా కనిపించింది. "బొత్తిగా నోరులేదట" అతనికి. వాయిస్ లేదతనికి-జీవుడు వుండగానే ...ట...హృదయం పోసీగుండె....లో ?క్కగా తోడుకున్న ఓకటి...ఆలోపల కాంతిగీత ఫోర్ సెప్స్‌కి ఆనలేదట...

మరి...కడుపు లేక పొట్ట....బోలెడు "కుళ్లు" పేరుకుపోయిందట. తొలిగించాకా—అరగని అజ్ఞానం, సాహిత్యం, కొరుకుపడని, మింగుడుపడని సమస్యల చెత్త కనిపించిందట...కడుపులో ఏదీ దాచుకోకుండానికి వీల్లేకుండా.

వెన్నెముకలేని మనిషట.... ఆభాగాన ఆపార్థపు ఎముకలతాడు... కదిలించ పోతే షట్ (ఇనప) చక్రాలు కిర్రు మన్నాయట ట్రంకు పెట్టెలా...

ఊపిరితిత్తుల్లో ప్రేమని కామంగానూ, నిజాయితీని హిపోక్రసీగానూ, అనుమానాన్ని శాస్త్రంగానూ, భ్రమించి దాచుకున్న శ్లేష్మం వుందట...

భుజాలమీద మూడోఇంటెలెక్ట్‌నీ, ఆధునికతని పేషన్‌గానూ ధరించిన గుర్తులున్నాయట...చారలుగా, మచ్చలుగా. కాళ్ళు అరిగిపోయి నానా "ఇజా"ల మీదా నడిచినట్టు (కాలికి బంపోలు కట్టి వున్నాయట) దారితెన్నులేని గమ్యం వేపు నడవప్రయత్నించినట్టున్నాయట.

చెవుల్లో-ఒకటే హోరు...ఆలోచనాపరంగానూ, భౌతికంగానూ జరిగిన అనుభవం జ్ఞాపకంలా, విజ్ఞానంలా ధ్వనించేసరికి ఇయర్ డ్రమ్స్ చిరిగి వాలికలయిపోయాయట...జీవననైరాస్యపు ధూళికి ఆశయాలగాయాలు సెప్టిక్ అయ్యాయట ?టి మీద... రక్తం కన్‌ప్యూజన్‌లా గడ్డకట్టిందట.... మూర్ఖత్వాన్ని "విల్ పవర్"లా అనిపించే తెల్లకణాలు ఎక్కువయిన సంగతి విదితమేట డాక్టర్‌కి ...అస్తిత్వపు విలువల కాటన్ చొక్కా వంటికి (శవానికి) అంటుకుపోయి తియ్యడానికి కష్టమైందిట అసలు...

కొన్ని ఇంప్రెషన్‌ల సముదాయాన్ని 'సత్యం'గా భ్రమించిన 'సంఘటన'ల మీద సంకుస్తోంచే జీవితపు ప్రశ్నార్థకం లాఠీలా డొక్కచ్చివెళ్ళినట్టుంది...మొత్తం శవాన్ని గమనిస్తే... దర్యాప్తు సాగదలచలేదు. మానసికావరణంతో పిచ్చిమొక్కలని వెదకదల్చలేదు పోలీసువారు...ఆ ప్రమాదం ప్రమోదంగా భావించారు పత్రికలవారు... అంచేత అచ్చువెయ్యలేదు...కానీ డాక్టరు ఓజీవనసమీక్షకుడని చెప్పుకున్నారు గనుకే ఈ సూత్రం. ❋



ఎ. శ్యామలా రాణి

దీపశిఖ

కరిగిన కథ:

మాషిమా దీపకి ముకుల్ గది చూపింది-గదిలో కవితాసుకుమారుడి భావ తరంగాల మధురనాదం మాషిమాకైతే తెలిసిందికాదుగానీ దీపని కవితా లోకంలో తిప్పింది...ఐతే ముకుల్‌లో చిత్రకారుడిద్వారా తన చిత్రాన్ని చూడాలనుకుంది దీప. ప్రేమని, సౌందర్యాన్నీ రంగులమయం చేసేదు అత గాడు-అనూశా కొంటెతనం, చందన్‌నగర్ విహారం, మాషిమా ప్రేమనీ, ముకుల్ మధుర భావాల్నీ-దేన్నీ వదలాలని లేదు దీపకయితే

మాషిమా ప్రేమ లోంచీ, ముకుల్ కవితా చిత్ర రూపం నుంచీ ఒక్కసారిగా దీప కదిలిపోవలసి వచ్చింది - తండ్రి ఆరోగ్యం గురించిన వైర్‌తో - తీరా వస్తే తండ్రి కోలుకుంటున్నారు - కానీ చెల్లెలు ఇందు మాత్రం డా॥ కేదార్‌ని పొగడడంలో నిండిపోయి వుంది...పైగా తలిదండ్రుల మద్దతు-ఇక తన ప్రస్తావన వస్తుందేమోనని -గుండెల్లో చిరుదడ... ఇక చదవండి-

మనసూ, శరీరమూ, అలసిఅలసిఉన్నాయేమో కళ్ళు మూసుకు పోయేలా నిద్ర వచ్చేసింది నాకు. సాయంకాలం వరకూ నేను నిద్రపోతూనే ఉన్నాను. రాత్రి అమ్మ, ఇందు హాస్పిటల్ నుండి తిరిగి వచ్చారు. అమ్మ కప్పు పాలు మాత్రం తాగి తన గదిలో పడుకుంది.



ఇందు లైట్ తీసేసి నా బెడ్‌మీదకొచ్చింది. దానికి చిన్నప్పటి నుండి అలవాటు నా నడుం మీదో చెయ్యేసి పడుకోవటం.

"ఊఁ-ఇప్పుడు చెప్పు?" అంది దేనికో నాందీ ప్రస్తావనగా.

"ఏమిటి?"

"అదే. డాక్టర్ కేదార్ గురించి నీ అభిప్రాయం."

"మళ్ళీ కొత్తగా అడుగుతావేమిటే?! పొద్దుటి నుండి చూస్తున్నాంగా!"

"చూస్తున్నాం! నేనెప్పటి నుండో చూస్తున్నాను. నువ్వే ఈరోజు కొత్తగా చూసేవు అంతే నీ అభిప్రాయం చెప్పలేదుగా?"

"ఇంకేం చెప్పాలే? నాకు హిందుస్థానీ సంగీతంలో కేదార్ రాగమంటే చాలా ఇష్టం. అసలా పేరే బాగుంటుంది. దానికి తోడు రూపంలో కూడా–చుక్కల్లో చంద్రుడిలా ఉన్నాడు."

ప్రేమగా దాని తల నిమిరాను.


"ఏమిటేవ్ అక్కా! అప్పుడే 'డు...డు' అంటున్నావ్, కొంపతీసి ఆయన్ని 'నువ్వు' అనే పిలుస్తావేమిటి?" అంది చట్టున లేచి కూచుని.

నాకు దాని బాధ చూస్తే ఫక్కున నవ్వొచ్చింది. "లేదేతల్లీ! డాక్టరు కేదార్‌గారూ! అనే పిలుస్తాను. అలా కాదంటే నా ఫ్రెండ్ అనూభా అనే అమ్మాయిలాగ 'బాబూ మొషాయ్!' అనో, లేదా 'కేదార్ మొషాయ్!' అనో పిలుస్తాలే!" అన్నాను. ముకుల్‌బాబు మీద కోపం వస్తే అనూ 'బాబూ మొషాయ్' అనేది. అనూ జ్ఞాపకం వచ్చింది. ముకుల్‌బాబు జ్ఞాపకాని కొచ్చాడు. అందంగా నా హృదయం ఎగిరి పోతూంటే ఇందు గట్టిగా కుదిపింది.

"ఇంతకీ నీ కాయన నచ్చారో లేదో చెప్పవే నిజంగా!"

నాకు విసుగొచ్చింది "అబ్బ! ఏమి తింటున్నావే! 'నచ్చేడా, నచ్చేడా?' అంటూ. ఒకవేళ, నాకు నచ్చలేదనుకో! అప్పుడు ఈ పెళ్ళి ఆగిపోతుందా?" అన్నాను.

"ఆగిపోదనుకో!" సీరియస్‌గా అంది. కొంచెం చిన్నబుచ్చుకుందేమోననిపించింది. నా తొందరపాటుకి తిట్టుకున్నాను.



"అబ్బ! అంత కోపం తెచ్చుకోకే తల్లీ! ఊరికే సరదాకి అలా అనేసాను. ఇంతకీ నీ పిచ్చిగానీ, నీకు నచ్చాక ఇంత ఆలోచన ఎందుకే?" అన్నాను బెదిరింపుగా.

"నయమేలే! నీకు నచ్చాడు కదా నువ్వే కట్టుకో అని కూడా అన్నావు కాదు!" అంటూ పరుపు మీద వెనక్కి వాలిందది.

"ఏమన్నావ్?" త్రుళ్ళిపడి లేచాను నేను.

"అవును మరి, లేకపోతే ఏమిటి నీమాటల అర్థం? నీకు నచ్చేడు కదా, అమ్మకు నచ్చేడు కదా, నాన్నగారికి నచ్చేడు కదా అంటావు! నచ్చవలసింది ముఖ్యంగా నీకా? మా అందరికినా"

నా తల వెయ్యి చెక్కలయినట్లయింది. ఏమిటి నేను వింటూన్నది? నాన్నగారు నాకు చెప్పినదేమిటి? నేనర్థం చేసుకున్నదేమిటి? నేను పొరపాటు పడ్డానా? వాళ్ళే కావాలని నన్ను పెడమార్గం పట్టించేరా? అబ్సర్డ్! వాళ్ళేం అలా చెయ్యలేదు. నాదే తప్పు! ఎంత మట్టి బుర్ర నాది! అంటే...అంటే– నాన్నగారు నాకు చెప్పకుండానే ఈ పెళ్ళి నిశ్చయించేసారన్న మాట! అందుకే అంత బేలగా మాట్లాడేడు? అందుకే 'నువ్వు కోపగించుకోకుంటేనే సుమా! ఇది 'శుభవార్త' అయ్యేది' అని అన్నారు. నేనేమన్నాను? 'మీ నిశ్చయానికి తిరుగులేదు' అనలేదూ? ఛీ! ఛీ! ఏమిటింత వంటిమీద స్పృహలేకుండా అయిపోయాను? రెండు చేతులా తలపట్టుకున్నాను.

క్రమంగా ఉదయం నుండి జరిగినదంతా నెమరువేసుకుంటే ఇంకా స్పష్టంగా బోధపడింది నాకు. కేదార్, ఇందుల మధ్య చనువు నేననుకున్నది కాదన్నమాట! అతని ప్రవర్తన హావభావాలు, నేను భోజనానికి ఉండమంటే ఉండటం–ఒక్కొక్కటీ ఆలోచిస్తున్న కొద్దీ నా తల తిరిగిపోతూంది. అతనేమనుకుని ఉంటాడు? నాకు సంగతంతా తెలిసి, అతన్ని ఇష్టపడే నేనలా ప్రవర్తించాననుకోడూ? ఛీ! ఎంత పొరపాటు జరిగింది! నేను పొరపడ్డానని ఇప్పుడు చెప్తే ఇంట్లో అసలెవరైనా నమ్ముతారా?

చెమటతో తడిసి ముద్దయిన నన్ను ఆశ్చర్యంగా చూస్తూ ఫాన్ ఆన్‌చేసి వచ్చింది ఇందు.

"అసలెవరీ కేదార్? మనింటి కెలా వచ్చేడు?" సూటిగా అడిగాను. 'మనకెలా దాపురించాడు?' అనాలనిపించింది.

ఇందూ చెప్తూంది–

"నాన్నగారి చిన్ననాటి స్నేహితుడి కొడుకని చెప్పానుగా? అతని తల్లీ, తండ్రీ చిన్నప్పుడే పోయారట. పినతండ్రిగారింట్లో

ఉండి చదువుకుని, అమెరికా వెళ్ళివచ్చి, ఈ ఊరి హాస్పిటల్లో అపాయింట్ అయ్యారు. ఒకసారి క్లబ్‌లో నాన్నగారు, ఆయనా కలిసారట. నాన్నగారు ఆయన్ని ఇంటికి తీసుకొచ్చారు. ఆయన్ని చూడగానే అమ్మా నాన్నగారికీ నీ పెళ్ళి ఆయనతో జరిపించాలని ఉద్దేశం కలిగింది. అలాంటి బావగారు వస్తారంటే నేను సరదా పడ్డాను. ఒకరోజు నాన్నగారు తన మనసులో మాట ఆయనకి చెప్పి, నీ ఫోటోకూడా చూపించారు. ఇష్టపడ్డారాయన. నీ ఇష్టాయిష్టాలు గుర్తించి తెలుసుకోమంటే నువ్వు కాదనవన్న ధైర్యంతో మాటిచ్చారు. నిన్ను వెంటనే రప్పించాలనుకుంటున్నంతలో నాన్నగారికిలా అవటం - నిన్నిలా పిలిపించటం జరిగింది."

అంతా చెప్పి నా ముఖంలోకి తొంగిచూస్తూ "నాన్నగారితో. ఉదయం అంతసేపూ మాట్లాడి, కొత్తగా మళ్ళీ నన్నడుగుతున్నావేమిటి?" అంది-దానికి నేనో పిచ్చిదానిలా కనిపించానేమో

"కాసేపు నన్ను మరి మాట్లాడించకే" అంటూ దిండులో తల దూర్చానే కాని రాత్రి ఒక్క క్షణం కూడా నా కంటికి నిద్ర లేదు.

ఎంత పని జరిగింది. ఇప్పుడేమవుతుంది? అయినా వాళ్ళకేం తెలుసు, ముకుల్ బాబు సంగతి? నా నిర్ణయానికి వాళ్ళేమంటారు? కేదార్ మీదున్న సదభిప్రాయం ముకుల్ బాబు మీద రిమ్మంటే మాత్రం వస్తుందా! చివరికేం జరుగుతుంది?

తెల్లవారు ఝామున ఎప్పటికో నాకు తెలియకుండానే నిద్ర పట్టింది.

○ ○ ○ ○


ఉదయం నేను లేచే సరికి ఇందు కాలేజీకి వెళ్ళడానికి పుస్తకాలు సర్దుకుంటూంది.

పదికి పది నిముషాలు మాత్రమే తక్కువ!

నేను హడావిడిగా ముఖం కడుక్కుని రాబోయేసరిక రత్తమ్మ బదులు కాఫీ తీసుకుని అమ్మ వచ్చింది. "అలసటగా ఉన్నావు- రాత్రి నిద్ర పట్టలేదు కదూ!" అంటూ.

అమ్మ నిన్నటిలా లేదు. ఏదో మార్పు కన్పిస్తూంది. ఇందు ఏదో చెప్పే ఉంటుంది. నాగుండెల్లో సన్నని వణుకు ప్రారంభమైంది. అమ్మ చాలా మెత్తని మనిషి. కటువు మాట అననూ లేదు, పడనూలేదు. నేనేమి వినవలసి వస్తుందో, నేనేమి అనవలసి వస్తుందోనని బెంగ పట్టుకుంది నాకు.





"దీపూ!" ఎంత మామూలుగా పిల్చినా నాకు భయం వేసింది. "ఇందు చెప్పింది నిజమేనా" నేనేం అనలేకపోయాను వెంటనే. "ఏదో పొరపాటు జరిగింది. ఎవరివల్లనో అంతగా చెప్పలేను కాని, నాన్నగారు చెప్పిన మాటని నువ్వు పొరపాటుగా అర్థం చేసుకున్నావనిపిస్తుంది. నిజమేనా?" అంది మళ్ళీ.

అవునన్నట్లు నేను తలాడించాను.

"అసలలా ఎందుకనుకున్నావే దీపూ! నిన్ను మరిచిపోయి దానికి పెళ్ళి చేస్తామా? అలా జరుగుతుందా చెప్పు!"

"ఏం తప్పేం? ఎందుకు జరగకూ[illegible] రిగితేనే బాగుండేది!"

"నీ కంటే మూడేళ్ళ చిన్నదది. దానికేం తొందరిప్పుడు?"

"ఆ మాట కొస్తే నాకు మాత్రం ఏం తొందర ముంచు కొచ్చిందమ్మా? ఎందుకిలా చేసారు?" అన్నాను లోపల్నుంచి దుఃఖం తన్నుకొస్తుంటే

"మనకి తొందరయినప్పుడు అవకాశాలు వస్తాయిటే దీపూ?"

"ఏమిటా కొంపలు మునిగే అవకాశాలు?" నా మనస్థితి వద్దన్నా నన్ను కటువుగా మాట్లాడించింది.

"అంటే? నీకు...నీకు కేదార్ నచ్చలేదా?"

"ఊఁ హుఁ" దొరికిందే అవకాశమని గబగబా అనేసాను.

"అతనికేంతక్కువ? రూపమా? విద్యా? ధనమా? గుణమా?"

"అతకేం తక్కువో, ఎక్కువో, అవన్నీ నా కనవసరం. నా కతన్ని పెళ్ళి చేసుకొనే ఉద్దేశ్యంలేదు. అంతే"

కాసేపు మౌనంగా ఊరుకుని అమ్మ అంది-



"నువ్విలా అనటానికి రెండే కారణాలుండాలి. ఒకటి నీకు పెళ్ళంటే అయిష్టం అయి వుండాలి. రెండోది-నీకింకెవరినైనా చేసుకునే ఉద్దేశ్యమైనా ఉండాలి! ఈ రెండు కాకపోతే కేదార్‌ని కాదనే అవకాశమేలేదు. ఏ ఆడపిల్ల అంత మూర్ఖంగా ప్రవర్తించదు."

నిజమే. ముకుల్‌బాబు ఎవరో నాకు తెలియకపోయి ఉంటే అమ్మ నాన్నల నిర్ణయానికి తప్పక సంతోషించి ఉండేదాన్ని. కాని, ఇప్పటి పరిస్థితి వేరు. అమ్మ నాకేసి సూటిగా చూసింది

"మొదటి కారణం కాదని నాకు తెలుసు. రెండో కారణాన్ని సంభవమని నే ననుకోలేకపోతున్నాను."

"కాని సంభవమేనమ్మా" ఎలా అనేసానో నాకే తెలియదు.

అమ్మ అవాక్కయి పోయింది.

నేను నెమ్మదిగా ముకుల్‌బాబు గురించి చెప్పడం మొదలు పెట్టేను. అమ్మ ఎటువంటి ఆవేశమూ లేకుండా వినటం నాకు ధైర్యాన్నిచ్చింది. నేను చెప్పదలుచుకున్నదంతా పూర్తిగా చెప్పేసాను. నాకు చాలా తేలికగా అనిపించిందప్పుడు. ఎందుకో అమ్మ ఒప్పుకుంటుందని ఆశ కలిగింది నాలో.

"అమ్మా! నాన్నగారిని ఒప్పించే బాధ్యత కూడా నీదే సుమా!" అన్నాను చివరగా. నా కెప్పుడూ అదే అలవాటు. ఆయన దగ్గర జంకుతోస్తే నాకావలసింది అమ్మచేతే జరిపించుకునేదాన్ని. 'పిచ్చి పిల్లా! దీనికింత దిగులెందుకే? నేలేనూ?' అనేది అమ్మ.

కాని, ఈసారి మాత్రం అలా అనలేదు. "దీపూ! నువ్వు పెద్ద దానివయ్యావు. ఇక అమ్మ వెనక ఉండి పనులు జరిపించుకునే అగత్యం లేదు. నాన్నగారితో నువ్వే చెప్పు. కాని, ఇప్పుడే ఒక ఎటాక్ నుండి కోలుకుంటున్నారు. ఆలోచించి... మరీ...నీ..." అంతవరకూ ఏదో దిట్టంగానే మాట్లాడుతుంది అనుకుంటూన్న అమ్మ పైట చెంగు నోట కుక్కుకుని లేచి వెళ్లిపోయింది.

నాకు బుర్ర పని చెయ్యటం మానేసింది.

మరునాడే నాన్నగారిని డిస్చార్జి చేశారు. కేదార్ వస్తున్నాడు-వెళ్తున్నాడు. అసలు సంగతి తెలిసాక అతని రాక నాకు ప్రీతిగా ఉండటం మానేసింది. అతని కాసంగతి తెలియదు.

పదిరోజులయింది. నాన్నగారు బాగానే ఉన్నారు. ఆ రోజు రాత్రి "నాన్నగారు పిలుస్తున్నారు-రమ్మంది" అమ్మ.

బిక్కు బిక్కుమంటూ వెళ్లాను. "దీపూ! ఇలా రారా!" నోరారాపిలుస్తారాయన. ఏం చెప్పాలో ఇక! భయంగా కూచున్నాను.

"అమ్మ చెప్పినదంతా నిజమేనా?" చాలా మామూలుగా అడిగారు. బహుశః నేను ఎలాంటి ఆవేశంతో చెప్తానోనని అమ్మ అంతా చెప్పిందన్న మాట! కళ్ళతోనే అమ్మకు కృతజ్ఞతలు తెలిపాను.

"ఈ వయసులో ఉన్నవాళ్ళు, ప్రేమించాం అనుకునే వాళ్లు అందరూ నీలాగే అనుకుంటారు. నువ్వు బెనారస్ వెళ్ళిందెప్పుడు? ముకుల్ చక్రవర్తిని కలిసిందెప్పుడు? మీ స్నేహమేపాటిది? నీది తొందరపాటు నిర్ణయం. ఈ ఆకర్షణ కలకాలం ఉండదు."

నాన్నగారి మాటకు నేనడ్డు వచ్చాను. "మీకు తెలియదు నాన్నగారూ! ముకుల్‌బాబు నా కోసం........"

"ప్రాణాలయినా ఇచ్చేస్తాడు- అంటా వంతేనా? ఇది ప్రేమించామన్న వాళ్ళంతా చెప్పే మాటే. దీపూ! నీకు ఆలోచన నశిస్తూంది నీ తరపున మంచి చెడు ఆలోచించటానికి మేమింకా బతికే ఉన్నాం. నా మాట విని అన్నీ మరచిపోయి లక్షణంగా కేదార్‌ని పెళ్ళి చేసుకో. అతడు బుద్ధిమంతుడు, నీకన్నివిధాలా తగిన వరుడు" గంభీరంగా చెప్పుకుపోతున్నారాయన.

అసహనంతో చట్టున లేచాను నేను. అమ్మ భయంగా చూసింది. నన్ను నేనదుపులో పెట్టుకున్నాను మళ్లీ.


"నాన్నగారూ! మీకు ముకుల్‌బాబు గురించి ఏమీ తెలియదు. అతన్ని ఒక్కసారి చూస్తే మీరిలా అనరు. నాది తాత్కాలికమైన ఆకర్షణ కాదు. అతన్ని తరచి తరచి చూసి నేను మనసారా తీసుకున్న నిర్ణయం. మీ రభిమానించే కేదార్ కేమాత్రం తీసిపోడతను. సిరి సంపదలంతగా లేకపోవచ్చు. కాని నాకన్నివిధాలా చక్రవర్తేననిపిస్తాడతను. దయచేసి నా తరపునుంచి కూడా ఆలోచించండి" ప్రాధేయ పూర్వకంగా అడిగాను.



టూరిస్ట్‌గైడ్: ఆ! చూడండి; ఈ గుహల్లోని పెయింటింగ్స్ మూడువేల నాలుగు సంవత్సరాలు కిందటచేసినవి!

టూరిస్టు : అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలిగావు?

గైడ్ : ఎలాగేముందీ? మాటీచర్ అవి మూడువేల సంవత్సరాల క్రిందటివని చెప్పాడు. ఆయనీ విషయం చెప్పి నాలుగేళ్ళయింది.




ఐదు, పదినిముషాల తర్వాత ఆ అర్ధరాత్రి నిశ్శబ్ద వాతావరణంలో నాన్నగారి కంఠం చాలా పదునుగా వినిపించింది.

"సరే. నీ తరఫున ఆలోచించడానికి సిన్సియర్‌గా నేను ప్రయత్నిస్తాను. నా తరఫునుండి ఆలోచించడానికి నువ్వు ప్రయత్నించు. ఒక్క విషయం మనం గుర్తుంచుకోవాలి సుమా? మనిద్దరిలో సిన్సియారిటీ ప్లస్ సీరియస్‌నెస్ ఉండాలి. మూడురోజులు గడువు. నాలుగోనాటి ఉదయానికో నిశ్చయానికి రావాలి. ఈ కేదార్ ఎవరో నాకు తెలియదనుకుని నేను, ముకుల్ చక్రవర్తి ఎవరో తెలియదనుకుని నువ్వు ఆలోచించాలి. దీనికి మన మనస్సే సాక్షి. అర్థమైందా?"


ఏదో ప్రళయం ముందుకొస్తుందని భయపడిన నాకు నాన్నగారి మాటలు రిలీఫ్ నిచ్చాయి. "సరే" అన్నాను స్థిరంగా.

తీరావచ్చి పక్కమీద పడుకున్నాక మా ఒప్పందమేమిటో చాలా హాస్యాస్పదంగా తోచింది. మా ఇద్దరి మాటా ఒకటే కావాలన్న మాట! ఇది జరిగే పనేనా? అయ్యేది నా మాటా? ఆయన మాటా? ఆయన్నే నెగ్గించాలని ఉంది నాకు. మరో విషయంలో అయితే అనాలోచితంగా ఓటమి నంగీకరించే దాన్ని. కాని, ఇది నా జీవిత సమస్య. నా మాటే అయి తీరాలి. ముకుల్ బాబంటే గులకరాయి కాదు. వజ్రపు తునక, నా ప్రేమ చౌకబారుది కాదు-మేరు పర్వతమంత ఘనమైనది అని నాన్నగారు అంగీకరించాలి. అంతే. అలాగే. "జరుగుతుంది" అనుకుంటూ నిద్ర కుపక్రమించాను.

(సశేషం)



ఆరుద్ర గళ్ళనుడికట్టు-4



చిరునామా:

ఆ ధా రా లు

అడ్డము

1. చతురత్వంగల అవయవము ఒక ఆట ఆడిస్తుంది. 2. అతనే తన వాళ్ళమధ్య నడిపించేవాడు. 6. అతడు మెత్తనైతే గుర్రం మూడుకాళ్ళతో నడుస్తుంది. 7. పుకారు అంతాకాదు చివరనున్న ఏనుగు. 9. అసంస్కృత పదార్థాల ముందుండేది. 11. వికారరహితమైన విలాసము యావత్తు కలసి లలిత నృత్యం. 12. మొదట ప్రార్థించు ముచ్చట. 14. ఉత్తరం ముక్కలలో తిరగేసిన అక్షరాలతో సీళ్ళు వేసేది. 15. కావున నళినాక్షి నడుమ పువ్వు. 18. ముని గిన్నెతో నీళ్ళలో దిగి... 20. కోలకి మార్పువస్తే పాడుపిట్ట! 21. నా హృదయం ఎందులో వుంటుంది? 23. సిద్ధాంత కౌముదిలో తలనెరసిపోవడముంది. 25. మదన సుందరి ముందర తిరగడంలోనే వుంది. 26. బెకబెకలాడే బీగం! 27. పూర్తిగా టార్గాలు.

నిలువు

1. తన లోతుగల చరుడు నేర్పరి. 2. కువిమర్శకులు అన్వేషించేది. 3. నరసింహావతారము దండకములో ప్రహ్లాదం. 5. అవును నిజం! మిథ్యకాదు. 8. సామెత ప్రకారము ఇది తలా పిడికెడు. 10. చొప్పడిన యూరనుండిన

తిరగబడిన దొన్నె 12. విస్సన్న చెప్పినదే... 13. స్వప్నలేఖిని గందర గోళం. 16. జనుల వాడుకలో వేమనగారి బిరుదు. 17. బోయీలు మోసేది శరీరమా అన్న ప్రశ్న. 19 జెనివా రణములో ఆపుట కద్దు. 20. రెండో స్వరం కోకమధ్య దాచుకుంటే వాంఛ. 23. పైనకాక భూమిలో పాతిన గడ కావచ్చు. 24. ఇది టక్కరి తనమందు కనబడు శక్తి.

1 స్రీ	చం	●	2 శ్రే	●	3 ప	4 ర	ప	5 త్రి
లా	●	6 ప	బ	7 క్కే	●	ధం	●	న్న
8 ప	దే	సి	●	9 శం	10 క	●	11 ఋ	ఘు
నిం	●	క్షౌ	●	●	ను	●	బ	●
12 ధ	13 వ	న	14 ము	●	15 ము	16 రు	వ	17 ము
●	స	●	క్క	●	●	బ్బు	●	స
18 భా	త్రె	●	19 బ	20 బా	●	21 రో	క	లి
ర	●	22 పే	●	23 త్ర	24 రు	బ	●	నా
25 తం	ద	నా	బు	●	క్కి	●	26 జో	రు

నిబంధనలు

1 ప్రతి నెలా పూరించిన గళ్ళ నుడి కట్టు మాకార్యాలయానికి [illegible] వ తేదీకి చేరాలి.

2 సంచికలో గడినే వాడాలి. విడి కాయితాల పై గళ్ళుగీసి నింపరాదు.

3 గళ్ళ నుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.

4 నుడి కట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడి కట్టు" అని విధిగా రాయాలి.

జులై నెల ఆరుద్ర గళ్ళ నుడి కట్టు విజేతల పేర్లు "నవలానుబంధం" చివరి పేజీల్లో చూడండి—






విజయవాడ అప్సరా థియేటర్ అధికారి శ్రీ కడియాల వెంకటేశ్వరావు ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా ఎన్నికయిన సందర్భంలో ఆయన్ని సత్కరిస్తున్న శ్రీ కె. లింగమూర్తి.

ఆంధ్రా బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్‌గా శ్రీమతి రాజ్యలక్ష్మి కృష్ణ, రీజినల్ మేనేజర్‌గా శ్రీ జి వి రావు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో ప్రసంగిస్తున్న (ఆంధ్రా బ్యాంక్ చిక్కడపల్లి బ్రాంచి మేనేజర్) శ్రీ వి వి రమణ




హేమాంబికా ఫిలింస్
కురుక్షేత్రంలో సీత
(A)
స్క్రీన్‌ప్లే-మాటలు దాసరినారాయణరావు
దర్శకత్వం బి.వి.ప్రసాద్
నిర్మాత: అట్లూరి నాగేశ్వరరావు B.Sc.
LAKSHMI PUBS
సంగీతం: రమేష్‌నాయుడు
కెమెరా: S.హరనాథ్

పుస్తక సమీక్ష: శ్రీ శ్రీ రం...

ఆకాశప్పుటెత్తునవకవితాఘన శిల్పం, నవ్యాంధ్ర కవితా సముద్రపు ఆవేశతరంగం, సామాన్యజనజీవన విప్లవ నాదం శ్రీ శ్రీ- అనంతంలోకి వెళ్ళిపోయాకా కొన్నివేల తెలుగు కళ్ల కన్నీడు వివిధరూపాల్లో విన్నాము, చూసేము, చదివేము - అనుభవించేము. ఆయన కవితా శతఘ్నిరణ న్నినాదాన్ని వ్యాఖ్యాన పూర్వకంగా ఎందరో రాసేరు. వాటిలో ఈ మధ్యనే విడుదలయిన రంజని ఒకటి.. ఆధునిక సత్కథా రచయితలెందరోవున్న "ఏజీస్" మహాగణకుల పత్రిక "రంజని"- ఈసారి శ్రీశ్రీపై ప్రత్యేక సంచిక వెలువరించింది. చాలా మంది చదవని, వినని శ్రీశ్రీ గారి చతురోక్తులు, కవితా విప్లవస్వరూపం, శ్రీశ్రీ 'మాత్రలు', శ్రీశ్రీ శిల్ప శైలి, శ్రీశ్రీ కేక, శ్రీశ్రీ (అను) వాదాలు, శ్రీ స్క్రీ-రూపం, ఇజముల్లో శ్రీశ్రీ, శ్రీశ్రీ అల్కెమీ, శ్రీశ్రీ అద్దంలో యుగపు విప్లవ కవనం, శ్రీశ్రీ-సాంప్రదాయ, హేతుబద్ధ, గుణసారం; శ్రీశ్రీ మార్క్సీకరించిన జీవనకవనం, కవితావేశ స్ఫూర్తిని ఎన్నో వ్యాసాల రూపంలో బహుచక్కగా, గొప్పగా రాసేరు పేరుపేరు అంద... కొన్ని కవితలు అల్లకం చేది... య్యాయి-మనవూ ఓ సెల్యూ... సరిపోతుందని (కబోలు). అ... చెప్పేరు శ్రీశ్రీ కవితారూపాని డిగ్రీల్లో సినీమా పాటల్లోని వివరించారు...

చాలా వ్యాసాలు చాలాచాలా ... వాటిలో సూరపరాజు రాధాకృష్ణ... చిలమకూరి రామబ్రహ్మంగారు, కేతు విశ్వనాథరెడ్డి, శంకరమంచి సారధి, జ్వాలాముఖి, వీర... రావ్ పమ్మి, రాచకొండవారివీ ఎప... గుర్తుండేలా వున్నాయి. శ్రీశ్రీ గు... తెలుసుకోవలచిన సరికొత్త సాహిత్యా... మానులు మరీ తప్పనిసరిగా (కొని) చదవవలసిన మంచి సంకలనం ఇది. జీవితాన్నీ, విప్లవాన్నీ, కవితాసృష్టినీ, మొత్తాన్ని కేవలం పంచపన్నెండుల కాల్పనిక రూపంగా చేసే ఫాషన్ కవులకీ; సమాజస్పృహనీ, ఆధునిక కవితా విశ్లేషణనీ అటకమీద ట్రంకు పెట్టెలో పెట్టి తాళంవేసి కేవలం పూజించే నూతన మార్క్సిస్ట్ బౌద్ధ కవిసుకుమారులకి ఈ వ్యాసాలు అత్యంత వుపయోగకరం!

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.


JYOTI AUGUST '84
With a new
Super Silk
LANGUAGE
DATE:
VIMAL
A RELIANCE PRODUCT